



మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162


GSTIN 37AMRPM5719R1ZX








ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 299 | ఆదివారం 26 -10 -2025 | పేజీలు : 12 | వెల-3

# ముంచుకొస్తున్న మొంథా

రేపటి నుంచి 29 వరకూ రెడ్ అలర్ట్

బంగాళాఖాతంలో వాయుగుండం

28 నాటికి తీవ్ర తుఫాన్‌గా బలపడుతుందని అంచనా

ఆ రాత్రికి కాకినాడ-తుని మధ్య తీరం దాటే అవకాశం

పలు జిల్లాల్లో అసాధారణ వర్షాలు

28 నుంచి 100 కి.మీ. వేగంతో గాలులు: ఐఎండీ

ఓడరేవుల్లో ఒకటో నంబరు ప్రమాద హెచ్చరిక

ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకూడదు

ప్రభావిత జిల్లాలకు ఇన్‌చార్జిలను నియమించాలి

జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు సీఎం చంద్రబాబు ఆదేశాలు

అధికారులతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమీక్ష

కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాల్లోని

కలెక్టరేట్‌లలో కంట్రోల్ రూంలు ఏర్పాటు

పలు జిల్లాల్లో పాఠశాలలకు సెలవులు

2లో

## ఫేక్ పోస్టులపై డిప్యూటీ స్పీకర్ ఫిర్యాదు



రాజకీయ అస్థిరత సృష్టించేందుకు సోషల్ మీడియా ద్వారా ఫేక్ ప్రచారం చేస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ రాజు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌పై తాను అనని మాటల్ని తన ఫొటోతో సోషల్ మీడియా ద్వారా వ్యాప్తి చేసేందుకు ప్రయత్నించిన వైసీపీ సోషల్ మీడియా కార్యకర్త

## మోదీ సంపూర్ణ సహకారంతో డబుల్ స్పీడ్

ఏడాదిలోనే సూపర్‌సిక్స్ అమలు చేశాం: సీఎం

డబుల్ ఇంజన్ సర్కారుతోనే సాధ్యమైంది


కేంద్రం చొరవతోనే ఆర్సెలార్ స్టీల్ ప్లాంట్

వచ్చే నెలలో శంకుస్థాపన చేస్తున్నాం

16 నెలల్లో 10 లక్షల కోట్ల పెట్టుబడులు

మరో రూ.5 లక్షల కోట్లు రానున్నాయ్

బిహార్ ఎన్నికల్లో ఎన్డీయేదే గెలుపు





2లో

# డీసీసీల భర్తీలో సామాజిక న్యాయం!

## అన్నివర్గాలకు తగిన అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ నిర్ణయం

## కాకినాడ దిశగా 'మొంథా' తుపాను...



బంగాళాఖాతంలో మొంథా తుపాను

కాకినాడ సమీపంలో తీరం చేరే అవకాశం

జిల్లా కలెక్టర్ తో పవన్ కల్యాణ్ టెలీకాన్ఫరెన్స్

తీరప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశం

2లో



# దావోస్ తరహాలోనే..

రాష్ట్రంలోని సానుకూలతలు చెప్పడానికే లోకేశ్ ప్రాధాన్యం

విశాఖ భాగస్వామ్య సదస్సుకు సన్నాహకంగా

ఆస్ట్రేలియాలో పారిశ్రామికవేత్తలతో భేటీలు

పెట్టుబడుల వాతావరణం, చంద్రబాబు పాలనాదక్షత,

విద్య, నైపుణ్యాభివృద్ధి, క్రీడలపై ఫోకస్

వారం పర్యటన సంతృప్తినిచ్చిందని ట్వీట్

2లో

దావోస్‌లో ఈ ఏడాది జనవరిలో జరిపిన పర్యటన తరహాలోనే రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేశ్ ఆస్ట్రేలియా పర్యటన సాగింది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఉన్న అనుకూల వాతావరణం.. సీఎం చంద్రబాబు పాలనానుభవంతో గత 16 నెలల్లో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు రావడం.. విశాఖకు గూగుల్ డేటా సెంటర్‌ను తీసుకురావడానికి తాను పడిన కష్టాన్ని పారిశ్రామికవేత్తలకు వివరించారు. పెట్టుబడుల కోసం అక్కడ ఒప్పందాలకు తొందరపడకుండా వారందరినీ వచ్చే నెల 14, 15 తేదీల్లో విశాఖ భాగస్వామ్య సదస్సుకు రప్పించడానికే ఆయన ప్రాధాన్యమిచ్చారు. వారి పెట్టుబడులకు పూర్తి భరోసా ఇచ్చారు. ఒకసారి ఏపీ ప్రభుత్వంతో చేతులు కలిపాక వారి ప్రాజెక్టుల బాధ్యత మొత్తం తమదేనని హామీ ఇచ్చారు. గడువు కంటే ముందే అనుమతులు వచ్చేలా చేస్తామని.. ఉత్పత్తి మొదలయ్యేదాకా సహకారం అందిస్తామని



# పెట్టుబడులే లక్ష్యంగా..

# 3 రోజులు..25కీలక భేటీలు

ముగిసిన సీఎం యూఏఈ పర్యటన..

'యంగెస్ట్ స్టేట్.. హయ్యెస్ట్ ఇన్వెస్ట్‌మెంట్స్'

నినాదంతో సాగిన టూర్

విశాఖ సదస్సుకు రావాలని అందరికీ

చంద్రబాబు ఆహ్వానం

2లో

రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టిన మూడు రోజుల యూఏఈ పర్యటన ముగిసింది. శనివారం ఆయన దుబాయ్ నుంచి హైదరాబాద్ చేరుకున్నారు. మూడ్రోజుల పర్యటనలో ప్రముఖ వ్యాపారవేత్తలు, యూఏఈ మంత్రులతో 25 కీలక సమావేశాల్లో చంద్రబాబు బృందం పాల్గొంది. ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వారికి వివరించి, నవంబరు 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న సీఐఐ ఇన్వెస్టర్స్ మీట్‌కు హాజరుకావాలని ఆహ్వానించారు. ఈ పర్యటనలో గ్రీన్ ఎనర్జీ, లాజిస్టిక్స్, షిప్ బిల్డింగ్ యూనిట్ నిర్మాణానికి కీలక అడుగులు

## రైతన్నకు నష్టపరిహారం ప్రకటించండి: షర్మిల



వర్షానికి పంట నష్టపోయిన రైతన్నకు నష్టపరిహారం ప్రకటించాలని ప్రభుత్వాన్ని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. రైతుకు జరిగిన నష్టంపై అంచనా వేసేందుకు వెంటనే ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించాలని శనివారం ఒక ప్రకటనలో కోరారు. పత్తి, వరి, మొక్కజొన్న, కూరగాయలతో పాటు ఇతర పంటలు పనికి రాకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలు మునిగిపోయినట్లుగా ప్రభుత్వ అధికారులే లెక్కల్లో చెప్పారన్నారు. ప్రకాశం జిల్లాలో 14,000 ఎకరాలు, శ్రీకాకుళం జిల్లాలో 8,000 ఎకరాలు, కోనసీమ జిల్లాలో 7,000 ఎకరాల్లో పంటలు మునిగినట్లుగా అధికారులు ప్రకటించారన్నారు. పంట నష్టం ఇంకా పెరుగుతోందన్నారు. 158 మండలాల్లో లక్షన్నర ఎకరాల్లో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని షర్మిల వివరించారు.

## జగన్‌లో ఏదో తేడా కనిపిస్తోంది

2లో



# ముంచుకొస్తున్న మొంథా

రాష్ట్రానికి 'మొంథా' తుఫాన్ ముప్పు ముంచుకొస్తోంది. బంగాళాఖాతంలో ఏర్పడనున్న తుఫాన్ కోస్తాతో పాటు రాయలసీమలోని పలు జిల్లాలపై విరుచుకుపడనుంది. ఈ మేరకు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరికలు జారీ చేసింది. ఆగ్నేయ బంగాళాఖాతంలో శుక్రవారం ఏర్పడిన అల్పపీడనం పడమర దిశగా పయనించి శనివారం ఉదయానికి వాయుగుండంగా బలపడింది. శనివారం సాయంత్రానికి చెన్నైకి 890 కి.మీ. తూర్పు ఆగ్నేయంగా, విశాఖపట్నానికి 920 కి.మీ., కాకినాడకు 920 కి.మీ. ఆగ్నేయంగా కేంద్రీకృతమై ఉంది. ఇది ఆదివారం ఉదయానికి నైరుతి, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ప్రవేశించి తీవ్ర వాయుగుండంగా, ఆ తరువాత మరింత బలపడి సోమవారం ఉదయానికి తుఫాన్‌గా బలపడుతుంది. దీనికి థాయ్‌లాండ్ దేశం సూచించిన 'మొంథా' అని పేరు పెట్టనున్నారు. ఇది 28 సాయంత్రం లేదా రాత్రికి మచిలీపట్నం-కళింగపట్నం మధ్య కాకినాడ వద్ద (ఒక అంచనా మేరకు కాకినాడ-తుని మధ్య) తీరం దాటుతుందని ఐఎండీ తెలిపింది. ఈ నేపథ్యంలో 28న ఉదయం కోస్తాలో తీరం వెంబడి గంటకు 60నుంచి 70 కి.మీ. వేగంతో గాలులు వీయనున్నాయి. తుఫాన్ తీరం దాటే సమయంలో గాలులు 90 నుంచి 110 కి.మీ. వేగంతో వీస్తాయి. తుఫాన్ ప్రభావంతో భారీ నుంచి అతిభారీ, అక్కడక్కడా కుంభవృష్టిగా వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో 27 నుంచి 29 వరకూ పలు జిల్లాలకు ఐఎండీ రెడ్ అలర్ట్ ప్రకటించింది. ఈ నెల 29 వరకు కోస్తాలో మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్లరాదని ఐఎండీ హెచ్చరించింది. శనివారం విశాఖ నుంచి కృష?పట్నం వరకు ఓడరేవుల్లో ఒకటో నంబరు ప్రమాద హెచ్చరిక జారీచేశారు.

**బీచ్‌లకు పర్యాటకుల ప్రవేశంపై నిషేధం** ఆదివారం కోస్తా, రాయలసీమల్లో అనేకచోట్ల వర్షాలు, దక్షిణ కోస్తాలో అక్కడక్కడా భారీవర్షాలు కురుస్తాయని, సోమవారం నుంచి వర్షాలు పెరుగుతాయని వాతావరణ శాఖ తెలిపింది. తుఫాన్ ప్రభావంతో సముద్రం అలజడిగా మారి, అలలు ఎగసిపడే అవకాశం ఉన్నందున సముద్ర తీరాలు, నదుల్లో చేపలు పట్టడం, అన్ని బోటింగ్ కార్యకలాపాలను నిలుపుదల చేసి, బీచ్‌లకు పర్యాటకుల ప్రవేశాన్ని నిషేధించాలని కోస్తా జిల్లాల కలెక్టర్లకు సూచించినట్లు డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు.

**కాకినాడ పోర్టు అప్రమత్తం** తుఫాన్ ముప్పు ఎదుర్కొనేందుకు అధికారులు సన్నద్ధమయ్యారు. కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాల్లోని కలెక్టరేట్‌లలో కంట్రోల్ రూంలు ఏర్పాటు చేశారు. అదనపు కరెంటు స్తంభాలు, సిబ్బంది, జనరేటర్లను సిద్ధం చేస్తున్నారు. కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్‌తో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ టెలికానారేన్స్‌లో సమీక్షించారు. సోమవారం నుంచి మూడు రోజుల పాటు కాకినాడ పోర్టుల్లో అన్ని కార్గో ఎగుమతి, దిగుమతులు నిలిపివేయనున్నారు. ఇక్కడ లంగరు వేసిన ఓడలను సోమవారం మధ్యాహ్నం నుంచి సముద్రంలోకి తరలించనున్నారు.

**అప్రమత్తంగా ఉండండి: సీఎం** 'మొంథా' ముప్పు నేపథ్యంలో ప్రతి జిల్లా కలెక్టర్ తుఫాన్ రక్షణ చర్యలకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకుని, తగిన వనరులతో సన్నద్ధంగా ఉండాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, అధికారులతో ఆయన టెలికానారేన్స్ నిర్వహించారు.

ఎటువంటి ఆస్తి, ప్రాణనష్టం వాటిల్లకుండా ఇప్పటి నుంచే సన్నాహక చర్యలు సమగ్రంగా చేపట్టాలని ఆదేశించారు. తుఫాన్ ప్రభావిత జిల్లాలకు ఇన్‌చార్జి అధికారులను నియమించి, నష్ట నివారణకు చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. తుఫాన్ ప్రభావం ఉండే అన్ని మండలాల్లో వెంటనే కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్లు సహా ఇతర అధికారులను సీఎస్ విజయానంద్ ఆదేశించారు. భారీవర్షాలు, వరదలను దృష్టిలో ఉంచుకుని, సహాయ కార్యక్రమాలకు 11 జిల్లాలకు ప్రభుత్వం రూ.14 కోట్లు మంజూరు చేసింది. విపత్తు సహాయ కార్యక్రమాలకు తక్షణ ఖర్చులు భరించడానికి ఈ నిధులు తీసుకోవటానికి జిల్లా కలెక్టర్లకు అనుమతిస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది.

**విపత్తు సహాయం పంపిణీ: మంత్రి నాదెండ్ల** శనివారం సాయంత్రం పౌరసరఫరాల శాఖ అధికారులతో మంత్రి నాదెండ్ల మనోహర్ టెలీ కానారేన్స్ నిర్వహించారు. అన్ని తీరప్రాంత జిల్లాల్లోని మండల స్థాయి స్టాక్ పాయింట్లలో నెలవారీ కేటాయింపుల కంటే ఎక్కువగా స్టాక్ ఉంచాలని ఆదేశించారు. తుఫాను షెల్టర్లు, సహాయక శిబిరాల్లో ఆహారాన్ని తయారు చేయడానికి ఎంఎల్‌ఎస్ పాయింట్లలో అందుబాటులో ఉన్న బియ్యం, ఇతర నిత్యావసర సరుకులను ఉపయోగించుకోవాలన్నారు. జిల్లాల్లో ఇప్పటికే కోసిన వరి ధాన్యాన్ని సమీపంలోని రైస్ మిల్లులకు తరలించేందుకు వ్యవసాయాధికారులతో సమన్వయం చేసుకుని తగిన ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు.

**పలు జిల్లాల్లో పాఠశాలలకు సెలవులు**

**తుఫాను హెచ్చరికలతో అధికారులు అప్రమత్తం**

తుఫాను హెచ్చరికల నేపథ్యంలో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో అధికారులు పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. అన్నమయ్య, కడప, తూర్పుగోదావరి జిల్లాల్లో సోమ, మంగళవారాలు, బాపట్ల, కృషా?, ఎన్టీఆర్ జిల్లాల్లో సోమవారం నుంచి బుధవారం వరకు మూడురోజుల పాటు పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. కోనసీమ జిల్లాలో తుఫాను హెచ్చరికలకు అనుగుణంగా పాఠశాలలకు సెలవులు ప్రకటించాలని కలెక్టర్ ఆదేశించారు.

# కాకినాడ దిశగా 'మొంథా' తుపాను...

బంగాళాఖాతంలో ఏర్పడిన 'మొంథా' తుపాను కాకినాడ సమీపంలో తీరాన్ని తాకే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం పూర్తి అప్రమత్తతతో ఉండాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశించారు. ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సర్వసన్నద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. ఈ మేరకు శనివారం ఆయన కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్‌తో టెలీ కానారేన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి, కీలక సూచనలు జారీ చేశారు. తుపాను ప్రభావం ముఖ్యంగా తుని, పిఠాపురం, కాకినాడ రూరల్, కాకినాడ అర్బన్, తాళ్ళరేవు మండలాలపై అధికంగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తున్నట్లు ఈ సందరరేగా చర్చించారు. ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని, తీరప్రాంత గ్రామాల ప్రజల భద్రతకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని పవన్ కల్యాణ్ సూచించారు. తుపాను షెల్టర్లలో ఆహారం, మంచినీరు, మందులు, పాలు వంటి నిత్యావసరాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ, నీటిపారుదల, అగ్నిమాపక శాఖలతో పాటు విపత్తు నిర్వహణ బృందాలను (%చీణ=ఖీ%) సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. ముఖ్యంగా ఉప్పాడ వద్ద సముద్ర కోతకు గురయ్యే ప్రాంతంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, మత్స్యకారులు వేటకు వెళ్లకుండా కట్టడి చేయాలని స్పష్టం చేశారు. ఏలేరు రిజర్వాయర్ నీటిమట్టంపై ఆరా తీయగా, రిజర్వాయర్ పూర్తిస్థాయి సామర్థ్యానికి చేరువలో ఉందని, గేట్లు ఎత్తే ముందు ఆయకట్టు రైతులను, ప్రజలను అప్రమత్తం చేస్తామని కలెక్టర్ షాన్ మోహన్ వివరించారు. దీనిపై స్పందించిన ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం, పెద్దాపురం నియోజకవర్గాల రైతులు, ప్రజలకు ముందస్తు సమాచారం అందించేలా నీటిపారుదల శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. కాగా, తుపాను హెచ్చరికల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో పరిస్థితిని సమీక్షించేందుకు పవన్ కల్యాణ్ కాకినాడ వెళ్లేందుకు సిద్ధమయ్యారు. అయితే, ప్రస్తుతం యంత్రాంగం మొత్తం సహాయక చర్యల సన్నద్ధతలో నిమగ్నమై ఉన్నందున పర్యటనను వాయిదా వేసుకోవాలని జిల్లా కలెక్టర్ సున్నితంగా కోరడంతో ఆయన తన పర్యటనను వాయిదా వేసుకున్నారు.

# పెట్టుబడులే లక్ష్యంగా..3 రోజులు..25కీలక భేటీలు

పద్దాయి. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడంలో చంద్రబాబు పర్యటన విజయవంతం అయింది. అమరావతిలో ప్రపంచస్థాయి గ్రంథాలయాన్ని ఉచితంగా నిర్మించేందుకు ప్రముఖ రియాల్టీ సంస్థ శోభా గ్రూప్ ముందుకొచ్చింది. రూ.100 కోట్లతో ఈ గ్రంథాలయాన్ని నిర్మించనున్నట్లు శోభా గ్రూప్ ఛైర్మన్ రవి మీనన్ వెల్లడించారు. రాష్ట్రంలో లాజిస్టిక్స్ పార్కుల ఏర్పాటులో ఏపీ ప్రభుత్వానికి సహకరిస్తామని దిగ్గజ సంస్థ షరాఫ్ గ్రూప్ వైస్ ఛైర్మన్, షరాఫ్ డీజీ సంస్థ వ్యవస్థాపకుడు షరాఫుద్దీన్ షరాఫ్ హామీఇచ్చారు. షరాఫ్ గ్రూప్ తమ అనుబంధ సంస్థ అయిన హింద్ టెర్మినల్స్ ప్రైవేటు లిమిటెడ్ ద్వారా ఏపీలో లాజిస్టిక్స్ రంగంలో పెట్టుబడులు పెడుతామని ఆయన పేర్కొన్నారు. షిప్ బిల్డింగ్ రంగంలో ప్రముఖ సంస్థ అయి న ట్రాన్స్‌వరల్డ్ గ్రూప్ ఛైర్మన్ రమేష్ ఎస్ రామకృష?న్.. దుగరాజపట్నం పోర్టులో షిప్ బిల్డింగ్ యూనిట్ నిర్మాణానికి సంసిద్ధత వ్యక్తం చేసింది. వైద్య ఆరోగ్య రంగంలో అనుభవం కలిగిన బుర్జిల్ హెల్త్‌కేర్ హోల్డింగ్స్.. తిరుపతిలో స్పెషల్ క్యాన్సర్ సెంటర్ నిర్మాణం చేపట్టేందుకు ముందుకొచ్చింది.

**యంగెస్ట్ స్టేట్..హయ్యెస్ట్ ఇన్వెస్ట్‌మెంట్స్..** చంద్రబాబు పర్యటన ఆసాంతం 'యం గెస్ట్ స్టేట్.. హయ్యెస్ట్ ఇన్వెస్ట్‌మెంట్స్' నినాదంతో సాగింది. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించడంతోపాటు ఎక్కువ మంది పారిశ్రామికవేత్తలను విశాఖలో జరిగే సీఐఐ పెట్టుబడుల భాగస్వామ్య సదస్సుకు రప్పించడమే లక్ష్యంగా చంద్రబాబు బృందం నిర్వహించిన సన్నాహక రోడ్‌షో ఒక ముఖ్యఘట్టంగా నిలుస్తుంది.

**గ్రీన్ ఎనర్జీలో పెట్టుబడులకు ఆసక్తి** రాష్ట్రప్రభుత్వం గ్రీన్ ఎనర్జీపై ఎక్కువగా దృష్టి సారిస్తున్న నేపథ్యంలో ఆ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రముఖ సంస్థలు ఆసక్తి చూపాయి. ఎనర్జీ రంగంలో దిగ్గజ సంస్థ అయిన అపెక్స్ ఇన్వెస్ట్‌మెంట్స్.. పునరుత్పాదక ఇంధన రంగంలో పెట్టుబడులకు ఆసక్తి చూపింది. మరో ఇంధన సంస్థ మస్దార్ కూడా సౌర, పవన, గ్రీన్‌హైడ్రోజన్, బ్యాటరీ స్టోరేజ్ ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపింది.

ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో దిగ్గజ సంస్థ అగ్తియా గ్రూప్.. ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్, హెల్త్ టెక్ రంగాల్లో నూతన ఆవిష్కరణలపై పనిచేస్తున్న జీ 42 సంస్థ, లులూగ్రూప్, అబుధాబీ నేషనల్ ఆయిల్ కంపెనీ, తదితర సంస్థల అధిపతులతోనూ సీఎం సమావేశమయ్యారు. ఏఐలో కొత్త ఆవిష్కరణలు, స్టార్టప్‌లను ప్రోత్సహించేలా ఏపీలోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్-దుబాయ్ సిలికాన్ ఒయాసిస(డీఎస్‌వో) మధ్య కొత్త భాగస్వామ్యాలకు యూఏఈ ప్రభుత్వం అంగీకారం తెలిపింది.

**తెలుగు జాతిని ఉత్తేజపరిచేలా..** చంద్రబాబు తన పర్యటన చివరి రోజు యూఏఈలోని ప్రవాస తెలుగు ప్రజలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందరరేగా చేసిన ఉత్తేజభరిత ప్రసంగం తెలుగువారిని ఆకట్టుకుంది.

**అధికారులను కాదని తానే!**

పెట్టుబడులు రాబట్టే విషయంలో చంద్రబాబు ఎంత శ్రద్ధ తీసుకుంటారో దుబాయ్‌లోని భారత కాన్సుల్ జనరల్ సతీశ్ కుమార్ శివన్ వివరించారు.

'కియా మోటార్స్ సంస్థను పెట్టుబడులు కోరడానికి చంద్రబాబు దక్షిణ కొరియాలో పర్యటించినప్పుడు నేను అక్కడే విధులు నిర్వహిస్తున్నాను. రాష్ట్రాభివృద్ధి కోసం సీఎంగా ఆయన పడే తపనను దగ్గరుండి చూశాను. అధికారులు కాకుండా స్వయంగా తానే పవర్ పాయింట్ ప్రజంటేషన్లు ఇచ్చారు' అని ఆయన కొనియాడారు.

## ఫేక్ పోస్టులపై డిప్యూటీ స్పీకర్ ఫిర్యాదు

అంబోజి వినయ్ కుమార్‌పై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. రాజకీయ పార్టీల మధ్య ద్వేషం, అధికార కూటమిలో చిచ్చు రేపేందుకు ప్రయత్నిస్తున్న వ్యక్తుల్ని వదిలి పెట్టొద్దంటూ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాకు లేఖ రాశారు. డీజీపీకి రాసిన లేఖతో పాటు వినయ్ కుమార్(జగన్ అన్న అభిమాని) అంటూ జగన్‌తో పాటు తన ఫొటో పెట్టుకున్న వినయ్ కుమార్ అనే వ్యక్తి సోషల్ మీడియా ఖాతా వివరాల స్క్రీన్ షాట్లు జతచేశారు. రాష్ట్రంలో అస్థిరత సృష్టించడమే లక్ష్యంగా ఫేక్ పోస్టుల కుట్ర జరిగిందని.. బీఎన్ఎస్‌లోని 196(వర్గాల మధ్య విద్వేష ప్రేరణ), 353(శాంతి భద్రతలకు భంగం కలిగించే ప్రకటన), 356(వ్యక్తుల పరువుకు భంగం కలిగించడం) సెక్షన్ల కింద చర్యలు తీసుకోవాలని కోరారు.

## మోదీ సంపూర్ణ సహకారంతో డబుల్ స్పీడ్

రాష్ట్రాభివృద్ధికి ప్రధాని మోదీ నుంచి సంపూర? సహకారం లభిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఏపీలో టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే అమలు చేయగలిగిందని చెప్పారు. రాష్ట్రంలో ఉన్న డబుల్ ఇంజన్ పాలనే దీనికి కారణమన్నారు. తాజాగా ఓ ఆంగ్ల వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు అంశాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. ఆర్సెలార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ విషయంలో మోదీ చొరవతో అవసరమైన అన్ని అనుమతులనూ శరవేగంగా సాధించగలిగామని, కేవలం రెండు నెలల్లో ఈ ప్రాజెక్టును తీసుకురాగలిగామని అన్నారు. 7.3 మిలియన్ టన్నుల ప్రారంభ సామర్థ్యంతో ఏర్పాటయ్యే ఈ స్టీల్ ప్లాంట్‌కు వచ్చే నెలలో శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. మోదీ రాజకీయ ప్రస్థానాన్ని ఆయన కొనియాడారు. 'దేశంలో చాలా ఆసక్తికరమైన పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. మోదీ 2000 నుంచి రాజకీయాల్లో ఉన్నారు. పోటీ చేసిన ప్రతి ఎన్నికల్లో విజయం సాధించారు. గతంలో గుజరాత్ సీఎంగా పనిచేశారు. 2014 నుంచి 11 ఏళ్లుగా ప్రధానిగా ఉన్నారు. మరో నాలుగేళ్లు కొనసాగుతారు. ఈ దశాబ్దం ఆయనదేననడంలో సందేహం లేదు.' అని పేర్కొన్నారు.

**16 నెలల్లో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు** 16నెలల్లో రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్లు విలువైన పెట్టుబడులు సాధించగలిగామని.. మరో 5 లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయని చంద్రబాబు తెలిపారు. ఏపీలో పెట్టుబడులకు అపార అవకాశాలు ఉన్నాయన్నారు. గ్రీన్ ఎనర్జీ, వ్యవసాయం, హార్టికల్చర్, లాజిస్టిక్స్, రాజధానిలో పెట్టుబడులకు పుష్కలమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు. నవంబరులో జరగనున్న బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయేనే విజయం సాధిస్తుందని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. ఎన్డీయే నాయకులు ఎప్పుడు కోరినా బిహార్ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు.

**తెలుగు ప్రవాసులతో నెట్‌వర్క్** వివిధ దేశాల్లో ఉన్న తెలుగు వారందరినీ ఒక్కతాటిపైకి తెచ్చేందుకు కృషిచేస్తున్నామని చంద్రబాబు చెప్పారు. ఇందులో భాగంగా ప్రవాస తెలుగు సమూహాలతో ఓ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. దీనిద్వారా తెలుగువారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. 'తెలుగు సమాజం భవిష్యత్‌లో ఒకనాటికి ప్రపంచంలో అత్యంత ప్రభావవంతమైన, శక్తివంతమైన సమాజంగా నిలుస్తుంది' అని స్పష్టం చేశారు.

## డీసీసీల భర్తీలో సామాజిక న్యాయం!

రాష్ట్రంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుల భర్తీలో సామాజిక న్యాయం పాటించాలని, అన్నివర్గాలకు తగిన అవకాశం ఇవ్వాలని ఆ పార్టీ నాయకత్వం నిర?యించింది. శనివారం ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో డీసీసీ అధ్యక్షుల ఎంపికపై కీలక సమావేశం జరిగింది. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) కేసీ వేణుగోపాల్, పార్టీ తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌తో సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ వేర్వేరుగా భేటీ అయ్యారు. ఈ సందరరేగా కేసీ వేణుగోపాల్ రాష్ట్ర నేతల నుంచి డీసీసీ అధ్యక్షుల ఎంపికపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. రాష్ట్రంలో కాంగ్రెసను మరింత బలోపేతం చేయడం, సంఘటన్ సృజన్ అభియాన్ పురోగతి, జిల్లాస్థాయి నాయకత్వ మార్పులపై చర్చించారు.

**నివేదికలను ముందుపెట్టుకుని..** ఈసారి డీసీసీ అధ్యక్షుల నియామకానికి సంబంధించి ఏఐసీసీ ప్రత్యేకంగా అబ్జర్వర్లను నియమించిన సంగతి తెలిసిందే. 22 మంది ఏఐసీసీ అబ్జర్వర్లు రాష్ట్రంలో పర్యటించి, ఒక్కో జిల్లా నుంచి ముగ్గురు, నలుగురు పేర్లతో కూడిన నివేదికలను అధిషా'నానికి అందజేశారు. శనివారం భేటీలో కేసీ వేణుగోపాల్ ఆ నివేదికలను ముందు పెట్టుకుని రేవంత్, భట్టి, మహేశ్‌గౌడ్‌లతో మాట్లాడారు. జిల్లా ల్లో ఓసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, మహిళల కేటగిరీల్లో బలమైన నేతలు ఎవరెవరు ఉన్నారు? పార్టీలో ఎంతకాలం నుంచి పనిచేస్తున్నారు? గతంలో ఏయే పదవుల్లో ఉన్నారు? ప్రస్తుతం ఏం చేస్తున్నారు? అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంలో వారి పాత్ర ఏమిటనే అంశాలపై చర్చించారు. సామాజిక న్యాయం కాంగ్రెస్ లక్ష్యమని రాహుల్ గాంధీ స్పష్టంగా ప్రకటించిన నేపథ్యంలో.. డీసీసీల్లోనూ సామాజిక న్యాయం ఉండాలని వేణుగోపాల్ సూచించారు. ప్రస్తుతం బీసీ రిజర్వేషన్ల అంశం కీలకంగా మారినందున.. డీసీసీల భర్తీలోనూ ఆ దిశగా ఎంపిక ఉండాలనే అభిప్రాయం వ్యక్తం చేశారు. జిల్లా అధ్యక్ష పదవి కోసం పోటీ పడుతున్న వారిని సమన్వయం చేయడం, దక్కని వారికి భవిష్యత్తులో వేరే పదవులు ఇవ్వడంపైనా ఈ భేటీలో నేతలు చర్చించినట్టు తెలిసింది. పెద్దగా వివాదాలు లేని సుమారు పది జిల్లాల అధ్యక్షుల నియామకంపై ఏకాభిప్రాయం కుదిరినట్టు సమాచారం. రెండు మూడు వారాల్లో జాబితా ప్రకటించాలని నిర?యించినట్టు తెలిసింది. ఈ క్రమంలో రాష్ట్ర నేతలను మరోసారి ఢిల్లీకి పిలిచే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి. తెలంగాణలో రాజకీయ పరిణామాలు, మంత్రుల మధ్య విభేదాలు, పార్టీ అంతర్గత అంశాలు, మంత్రివర్గ విస్తరణ, జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికలపైనా భేటీలో చర్చ జరిగినట్టు పేర్కొన్నాయి.

**సమర్థులకే జిల్లా అధ్యక్ష పదవులు: మహేశ్‌గౌడ్** కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులుగా సమర్థులకే అవకాశం కల్పిస్తామని, ఎంపికలో సామాజిక న్యాయం ఉంటుందని టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ చెప్పారు. పార్టీలోనే కనీసం ఐదేళ్లు పనిచేసిన వారికి పదవులు వస్తాయన్నారు. కేసీ వేణుగోపాల్‌తో భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. జిల్లా అధ్యక్ష పదవి కోసం పెద్ద ఎత్తున దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఇతర పదవుల్లో ఉన్నవారికి డీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వకూడదనే నిబంధన పెట్టామని వెల్లడించారు. ఇక డీసీసీ అధ్యక్షుల ఎంపికపై తమ అభిప్రాయాలను పార్టీ అధిషా'నానికి తెలియజేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.

# దావోస్ తరహాలోనే..

హామీ ఇచ్చారు. చంద్రబాబు పాలనానుభవం.. పాలనాదక్షతలను బాగా మార్కెటింగ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడిన 16 నెలల్లోనే రూ.పది లక్షల కోట్ల పెట్టుబడులను రాబట్టామని వివరించారు. ప్రపంచ స్థాయి దిగ్గజ సంస్థ గూగుల్‌ను రాష్ట్రంలోని విశాఖ తీరప్రాంతంలో రూ.1.36 లక్షల కోట్ల పెట్టుబడితో ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుకు ఒప్పించడానికి తాము పడిన కష్టాన్ని వివరించారు. అనకాపల్లి జిల్లాలో నక్కపల్లి వద్ద ఆర్సెలార్ మిట్టల్ రూ.87 కోట్లతో దేశంలోనే అదిపెద్ద స్టీల్ ప్లాంట్‌ను స్థాపించనుండడం.. టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు విశాఖలో తమ కార్యకలాపాలను పెద్దఎత్తున ప్రారంభించేందుకు సిద్ధమవుతుండడాన్ని ప్రధానంగా ప్రస్తావించారు. ప్రాంతాల వారీగా, క్లస్టర్‌ల వారీగా పరిశ్రమల స్థాపనపై రూపొందించిన ప్రత్యేక కార్యాచరణను ఆయా సంస్థల దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రంలో గత పాలకుల విధ్వంసక చర్యలపై పెట్టుబడిదారుల్లో నెలకొన్న భయాలను తొలగించడంపైనా లోకేశ్ ప్రత్యేక దృష్టి పెట్టారు. 2014-19 నడుమ, 2024లో కూటమి అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో నెలకొన్న పారిశ్రామిక సానుకూల వాతావరణాన్ని వివరించారు. ముఖ్యంగా రాష్ట్రానికి ప్రధాని మోదీ వెన్నుదన్నుగా నిలవడాన్ని సోదాహరణంగా వివరించడంలో లోకేశ్ సఫలమయ్యారు. ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు అనుమతులు, ముడిఇనుప ఖనిజం కేటాయింపుపై ఆయన స్పందించిన విధానాన్ని తెలియజేశారు. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు సందరరేగా దేశీయ చట్టాలతో ఎదురయ్యే ఇబ్బందులను తొలగించేలా ప్రధాని చొరవతో కేంద్రం చేపట్టిన సవరణలనూ వివరించారు. ఆస్ట్రేలియాలోని ప్రముఖ యూనివర్సిటీల వీసీలు, ప్రొఫెసర్లతో చర్చలు జరిపారు. విద్యతోపాటు క్రీడల రంగంలోనూ సహకారం అర్థించారు. రాష్ట్రంలో క్రికెట్ అకాడమీలు, ఉమ్మడి శిక్షణ శిబిరాలు, ఫ్రెండ్లీ మ్యాచ్‌ల నిర్వహణపై దృష్టి సారించాలని కోరారు.

**కొత్త భాగస్వామ్యాలపై నమ్మకం**

ఏడురోజుల ఆస్ట్రేలియా పర్యటన కొత్త భాగస్వామ్యాలపై నమ్మకం కలిగించిందని మంత్రి లోకేశ్ చెప్పారు. పర్యటన ముగించుకుని స్వదేశానికి వచ్చిన ఆయన శనివారం 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. 'వారం రోజులపాటు ఆస్ట్రేలియాలోని నాలుగు ప్రధాన నగరాల్లో పర్యటించాను. పారిశ్రామికవేత్తలతో భేటీలు జరిగాయని చెప్పారు. స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లను పరిశీలించాను. క్రీడలను శక్తిమంతమైన రంగంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్రంలో అవకాశాలు చాలా ఉన్నాయని గుర్తించాను. భారత దేశం 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థవైపు దూసుకుపోతున్న ఈ సమయంలో పరిశోధనలు, నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ శక్తి బలోపేతం వంటి వాటిపై ఆలోచనలు పంచుకున్నాం' అని వివరించారు. తన పర్యటన ఫలాలు విశాఖ పారిశ్రామిక సదస్సులో ప్రతిబింబిస్తాయన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

## జగన్‌లో ఏదో తేడా కనిపిస్తోంది

వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డిలో ఏదో తేడా కనిపిస్తుందని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విమర్శించారు. శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 'ఒకప్పుడు నందమూరి బాలకృష? అభిమానిగా ఆయన బ్యానర్లు, ఫ్లెక్సీలు మోసినోడు... ఇప్పుడు తాడేపల్లి ప్యాలెసలో కూర్చుని విచిత్రంగా మాట్లాడుతున్నాడు. తల్లికి, చెల్లికి దూరంగా ఉన్నాడు. కనీసం భారతమ్మ అయినా జగన్‌ను ఆసుపత్రికి తీసుకెళ్లి బ్రెయిన్ పరీక్ష చేయించాలి. నాకైతే జగన్‌లో ఏదో తేడా స్పష్టంగా కనిపిస్తుంది. ఆయనకు వైద్యుల సమక్షంలో చికిత్స అవసరం' అని సోమిరెడ్డి అన్నారు.

## కలెక్టరేట్‌లో మొంథా తుపాను కంట్రోల్ రూమ్

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ఎన్టీఆర్ జిల్లా చీఫ్ బ్యూరో అక్టోబర్ 25 నంది పత్రిక** మొంథా తుపాను హెచ్చరికల నేపథ్యంలో జిల్లా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, కలెక్టరేట్‌లో 91549 70454 నంబరుతో కమాండ్ కంట్రోల్ రూమ్ (సీసీసీ)తో పాటు క్షేత్రస్థాయిలో ప్రత్యేక బృందాలను క్రియాశీలం చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. కలెక్టర్ లక్ష్మీశ.. శనివారం ఆర్‌డీవోలు, మునిసిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, నియోజకవర్గాల ప్రత్యేక అధికారులతో మొంథా తుపానుపై టెలీ కానారేన్స్ నిర్వహించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్దేశం చేశారు. కలెక్టరేట్‌తో పాటు డివిజన్ల వారీగా కూడా కంట్రోల్ రూమ్‌లు సేవలందించాలని సూచించారు. రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, వైద్య ఆరోగ్యం, అగ్నిమాపక, పౌర సరఫరాలు, మునిసిపల్, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలోనే అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టిసారించి.. అవసరం మేరకు పునరావాస శిబిరాలను ఏర్పాటుచేయాలన్నారు. చెరువులను కూడా పరిశీలించాలని.. గండ్లు పడే ప్రమాదమున్నట్లయితే అక్కడ పటిష్ట రక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్ శాఖ అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని.. ఎక్కడైనా విద్యుత్ సరఫరాకు అవాంతరాలు ఎదురైనా, స్తంభాలు పడిపోయినా యుద్ధప్రాతిపదికన పరిస్థితిని చక్కదిద్దేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. క్యాచ్‌మెంట్ ఏరియాలో కురిసే వర్షాలతో కృషా?నదితోపాటు వాగులు, వంకలకు వరద నీరు పోటెత్తే అవకాశమున్నందున నదికి వెళ్లే మార్గాలు.. వాగులు, వంకల వద్ద వరద హెచ్చరిక బోర్డులను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని వాటిని ఎవరూ తొలగించకుండా చూడాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.



# పత్తిరైతులు జిన్నింగుమిల్లు నందు గిట్టుబాటు ధరకు పత్తిని అమ్ముకోవాలి

**శ్రీ మురారి పవన్ ఆగ్రో టెక్ జిన్నింగు మిల్లు నందు పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు**

**జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్**

**నంద్యాల, నంది పత్రిక బ్యూరో, అక్టోబర్ 25:** జిల్లాలోని రైతులందరూ తాము పండించిన పత్తిని నంద్యాల పట్టణంలో ఏర్పాటుచేసిన జిన్నింగుమిల్లు నందు గిట్టుబాటు ధరకు అమ్ముకోవచ్చునని జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ తెలిపారు. శనివారం కలెక్టరేట్లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు జెసి కొల్లా బత్తుల కార్తీక్ జిల్లాస్థాయి పత్తి కొనుగోలు కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ మాట్లాడుతూ... రాష్ట్రప్రభుత్వం పత్తి రైతుల సంక్షేమాన్ని ద ృష్టిలో ఉంచుకొని వారి సంక్షేమానికి క ృషి చేయడం జరుగుతుందన్నారు. పత్తి రైతులు తాము పండించిన పత్తిని గిట్టుబాటు ధరకు అమ్ముకునేందుకు పట్టణంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతము మార్కెట్ లో పత్తి కనీసమద్దతు ధర రూ.7710/-(పొట్టి పింజ రకం) మరియు రూ.8110/-(పొడవు పింజరకం) కంటే తక్కువ ఉన్నందున నంద్యాల పట్టణంలో శ్రీ మురారి పవన్ ఆగ్రో టెక్ జిన్నింగు మిల్లు నందు కాటన్ కార్పోరేషన్ వారు పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. పత్తి రైతులు వారు పండించిన పత్తిని జిన్నింగుమిల్లునకు తీసుకువచ్చి గిట్టుబాటు ధరకు అమ్ముకోవచ్చునన్నారు. రైతులు జిన్నింగు మిల్లుకు తీసుకొచ్చే



పత్తిని ముందుగా రైతుసేవ కేంద్రం నందు ఈ క్రాప్ రిజిస్ట్రేషన్ మరియు కపాస్ కిసాన్ అప్ లో స్లాట్ బుకింగ్ చేయించుకొని జిన్నుంగు మిల్లునకు తీసుకురావలసిందిగా తెలియచేయడమైనది. పత్తికి కనీస నాణ్యత ప్రమాణాలు పాటించవలసినదిగా తెలియచేయడమైనది. మరియు ఈ-క్రాపు రిజిస్ట్రేషన్ మరియు కపాస్ కిసాన్ అప్ లో స్లాట్ బుకింగ్ నందు నమోదు చేసుకొన్న పత్తిని మాత్రమె కొనుగోలు చేయబడును. సదరు అవకాశాన్ని నంద్యాల జిల్లా పత్తి రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ అధికారి అబ్దుల్ రెహ్మాన్, జిల్లా వ్యవసాయ అధికారి, ఫైర్ అధికారి ట్రాన్స్పోర్ట్ అధికారి, జిల్లా అడిషనల్ ఎస్పీ మురారి జిన్నింగ్ మిల్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే ఒకే ఒక్క జిల్లాగా బ్రాకిష్ (ఉప్పునీరు) ఆక్వా సాగుకు గుర్తించి పశ్చిమగోదావరి జిల్లాను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది..



**ఉప్పునీటి (బ్రాకిష్) ఆక్వా సాగుదారులు తప్పనిసరిగా కోస్టల్ ఆక్వా కల్చర్ అథారిటీ (సిఎఐ) కింద రిజిస్టర్ కావాలి**

**బ్రాకిష్ ఆక్వా సాగులో సిఎఐ నిబంధనలు తూచా తప్పక పాటించాలి**

**బ్రాకిష్ ఆక్వా సాగుదారులు కేంద్ర ప్రభుత్వం ప్రయోజనాలు పొందడానికి సిఎఐ రిజిస్ట్రేషన్ తప్పనిసరి**

**రైతులు ఎగుమతులకు ఆటంకం లేని యాంటీబయటిక్ ఫ్రీ ఆక్వా ఉత్పత్తుల సాగుకు కృషి చేయాలి**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**భీమవరంచీఫ్ బ్యూరో: అక్టోబర్ 25, నంది పత్రిక** ఉప్పునీటి ఆక్వా సాగు చెరువులు తప్పనిసరిగా సిఎఐ కింద రిజిస్టర్ కావాలి, రిజిస్టర్ కాని చెరువులకు చట్టబద్ధత ఉండని కారణంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. శనివారం భీమవరం కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన కోస్టల్ ఆక్వాకల్చర్ అథారిటీ (సిఎఐ) రిజిస్ట్రేషన్ కు చేపట్టవలసిన చర్యలపై జిల్లా స్థాయి సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ సిఎఐ మార్గదర్శకాలను అనుసరించి మాత్రమే బ్రాకిష్ ఆక్వాసాగు నిర్వహించాలని, నిబంధనలను పాటించిన వారి సాగుకు గుర్తింపు నమోదు చేయకపోవడంతో పాటు చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సిఎఐ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం 2005లో అమల్లోకి తీసుకొచ్చిందన్నారు. జిల్లాలోని నరసాపురం, మొగల్తూరు, యలమంచిలి, భీమవరం రూరల్ మండలాల్లో 17 వేల 100 ఎకరాలలో బ్రాకిష్ ఆక్వా సాగు జరుగుచున్నదని, 2005 నుండి 1,880 మంది మాత్రమే సిఎఐ రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగిందన్నారు. రిజిస్ట్రేషన్ కాల పరిమితి ఐదు సంవత్సరాలు ఉంటుందని, ఆ తర్వాత ఎవరూ రెన్యువల్ చేయించుకోకపోవడంతో ప్రస్తుతం సుమారు 100 మంది మాత్రమే యాక్టివ్ గా ఉన్నారని తెలిపారు. సిఎఐ రిజిస్ట్రేషన్ లను ఆన్లైన్లో పరిశీలించిన అమెరికా చాలా తక్కువ రిజిస్ట్రేషన్ లు ఉండటంతో అనాథరైజ్డ్ సాగుగా గుర్తించి ఎగుమతులకు అంగీకరించడం లేదని తెలిపారు. బ్రాకిష్ ఆక్వా సాగు సముద్రం హై టైడ్ నుండి 200 మీటర్లు పరిధిలో నిషేధమన్నారు. వ్యవసాయ భూములకు 50 నుండి 100 మీటర్ల పరిధిలో, తాగునీటి ఓనర్లకు 100 మీటర్ల పరిధిలో, 500 జనాభా కలిగిన ప్రాంతానికి వంద మీటర్ల పరిధిలో, 500 పైబడి జనాభా కలిగిన ప్రాంతాల్లో 300 మీటర్లు పరిధిలో బ్రాకిష్ ఆక్వా సాగు నిషేధం అన్నారు. అమెరికా నిబంధనలకు అనుగుణంగా 2026 జూన్ నాటికి అన్ని ఫార్మ్స్ సిఎఐ పరిధిలో నమోదు కావాలని, అప్పటికీ నమోదు కాని వాటిపై



చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సిఎఐ రిజిస్ట్రేషన్ లు చేయించుకోవడానికి రైతులకు సౌలభ్యంగా ఉండేందుకు మొగల్తూరు, నరసాపురం మండలాల్లోని 40 మంది నిరుద్యోగ యువతను ఎంపిక చేసే శిక్షణ కూడా ఇప్పించడం జరిగిందని, మీరు రైతుల వద్ద సంబంధిత పత్రాలను సేకరించి సిఎఐ రిజిస్ట్రేషన్ లను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. సిఎఐ రిజిస్ట్రేషన్ ల ప్రక్రియను మత్స్య శాఖ అధికారులు పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి కావలసిన దరఖాస్తులు, డాక్యుమెంట్లు గురించి వివరించారు. మెంబర్స్ చెక్ లిస్ట్ తప్పనిసరి ఇవ్వాలన్నారు. రిజిస్ట్రేషన్లు చేసుకోవడంలో రైతులకు అవగాహన ఉండదు కాబట్టి సంబంధిత శాఖ అధికారులు వారికి సహకరించాలని సూచించారు. వీఆర్వోలు ఎన్ ఓ సి ను జతచేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మత్స్య శాఖ అధికారి పి.సురేష్, భీమవరం ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, నరసాపురం ఆర్ డి ఓ దాసిరాజు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, గ్రామ వార్డు సచివాలయం అధికారి వై.దోసి రెడ్డి, ఫిషరీస్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎల్ ఎన్ రాజు, ఎం ప్రసాద్, అగ్రికల్చర్ ఏ డి ఏ లు శ్రీనివాస్, ప్రసాద్, ఇరిగేషన్ సబ్ డివిజన్ డీఈ లు సి హెచ్. వెంకటనారాయణ, పి ఎన్ వి వి ఎస్ మూర్తి, భీమవరం, నరసాపురం, మొగల్తూరు, యలమంచిలి మండలాల తహసిల్దారులు, ఎంపి డి వో లు, ఎఫ్ డి వో లు, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలలో దృష్టిదోషాలను చిన్నతనంలోనే గుర్తిస్తే నివారించొచ్చు




**నేటి బాలలే రేపటి పౌరులు.. దేశ భవిషత్తు యువత చేతిలో ఉంది**

**కూటమి ప్రభుత్వం దృష్టిలో రాష్ట్ర భవిషత్తు అంటే మన పిల్లలు ఉజ్వల భవిషత్తే**

**సానా సతీష్ బాబు ఫౌండేషన్ - ఏలూరు టీమ్ ఆధ్వర్యంలో "చిన్నారి నేత్రాలు - సంరక్షణ" సేవా కార్యక్రమాలు సూర్తిదాయకం-రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి.**

**ఏలూరు, చీఫ్ బ్యూరో అక్టోబరు 25:నంది పత్రిక** స్థానిక ఆర్ఆర్ పేట ఈదర సుబ్బమ్మాదేవి నగర పాలక ఉన్నత పాఠశాల ప్రాంగణంలో శనివారం సానా సతీష్ బాబు ఫౌండేషన్ - ఏలూరు టీమ్ ఆధ్వర్యంలో "చిన్నారి నేత్రాలు - సంరక్షణ" సేవాకార్యక్రమంలో భాగంగా రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్యే బడేటి రాధాక ృష?య్య (చంటి) ముఖ్యఅతిథులుగా పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించి, విద్యార్థిని, విద్యార్థులకు కంటి పరీక్షలను స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ పిల్లల్లో ద ృష్టి దోషాలను చిన్నతనంలోనే గుర్తిస్తే వెంటనే నివారించవచ్చని అన్నారు. ప్రస్తుత రోజుల్లో ప్రతీ ఇంటిలోనూ స్మార్ట్ ఫోన్ల వాడకం ఎక్కువైందని, ఇంట్లో చిన్నపిల్లలకు వారి తల్లితండ్రులు స్మార్ట్ ఫోన్లు అందుబాటులో ఉంచడంతో వాటితో పిల్లలు ఎక్కువసేపు గడుపుతున్నారని, దీనివల్ల వారిలో ద ృష్టి దోషాలు వచ్చే అవకాశం ఉందన్నారు. నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని, వారి ఆరోగ్య పరిరక్షణ తల్లితండ్రులు బాధ్యతన్నారు. తల్లితండ్రులు తమ పిల్లల్లోని అనారోగ్య లక్షణాలను చిన్నతనంలోనే గుర్తించి, చికిత్స అందిస్తే వాటిని నివారించి వారికి ఉజ్వల భవిష్యత్తు కల్పించిన వారవుతారన్నారు. కూటమి ప్రభుత్వంలో విద్యకు అత్యంత ప్రాధాన్యనతను ఇస్తున్నదని , ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండా ఇటీవల మెగా డీఎస్సీ నిర్వహించి 16,347 మందికి పైగా ఉపాధ్యాయులను నియమించిందన్నారు. విద్యార్థులు విద్యా ప్రమాణాలను మరింత పెంచేందుకు మెగా పేరెంట్స్ మీట్ నిర్వహించి, విద్యార్థులు ఏ సబ్జెక్టులలో వెనుకబడి ఉన్నారో తెలుసుకుని ఆయా సబ్జెక్టులపై అవగాహన పెంచుతున్నామన్నారు. వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్యపరిస్థితి, వారి అవసరాలు, తదితరాలను తెలుసుకుని వాటిని కల్పించడం జరిగిందన్నారు. పాఠశాలలో విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు, గార్డెనింగ్, పరిసరాలు పరిశుభ్రత, వంటి పాఠ్యేతర కార్యకలాపాలు పట్ల ఆసక్తి కలిగించాలన్నారు. ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారధ్యంలో విద్యావ్యవస్థలో అనేక మార్పులు తీసుకువచ్చారని అన్నారు. ఆయన సూర్తితో రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ఫౌండేషన్ ద్వారా ఏలూరు జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులు కంటి వైద్య పరీక్షలు, కళ్ళజోళ్ళు పంపిణీ కార్యక్రమం ఎంతో సూర్తిదాయకమని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇటువంటి మహత్తర మెగా ఉచిత వైద్యశిబిరాన్ని మొదటగా ఏలూరు జిల్లాలో ఏర్పాటు చేయడం, ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగిందన్నారు. ఇదే సూర్తితో మిగతా జిల్లాలకు ఇటువంటి సదస్సులు నిర్వహించడానికి సానా సతీష్ బాబు ఫౌండేషన్ నిర?యం తీసుకోవడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు, సేవా సంస్థలు కార్యక్రమాలు జతకలిస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాక ృష?య్య (చంటి) మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్ర భవిష్యత్తు అంటే, మన పిల్లల భవిషత్తే నని అన్నారు. రాష్ట్ర ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యారంగంలో సమూల మార్పులు చేపట్టారని అన్నారు. అభివ ృద్ధికి విద్య ఒక్కటే రాజమార్గమని విద్య వైద్యానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ద ృష్టి పెట్టిందని, ప్రతి యువత ఉన్నత చదువులు వైపు అడుగులు వేసి, దేశ, రాష్ట్ర భవిష్యత్తుపై ద ృష్టి పెట్టాలని అన్నారు. సానా సతీష్ బాబు ఫౌండేషన్ ద్వారా ఏలూరు జిల్లా ఏలూరు నియోజకవర్గంలో విద్యార్థులకు కంటి పరీక్షలు, అవసరమైన వారికి కళ్ళజోళ్ళ పంపిణీ కార్యక్రమం చెయ్యడం నాకు ఎంతో సంతోషాన్ని కలిగిందని అన్నారు. కూటమి ప్రభుత్వం హయాంలో ప్రజా సంక్షేమానికి, అభివ ృద్ధికి అహర్నిశలు క ృషి చేస్తున్నామని అన్నారు. ముందుగా పాఠశాల ప్రాంగణంలో జాతిపిత గాంధీజీ, మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలామ్, పొట్టి శ్రీరాములు, ఈదర సుబ్బమ్మ దేవి విగ్రహాలకు పూలమాలలు వేసి, మంత్రి కొలుసు పార్థసారథి, పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్యే బడేటి రాధాక ృష?య్య (చంటి) జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి యం. వెంకటలక్ష్మమ్మ, నగరపాలక కో- ఆప్షన్ సభ్యులు యస్.యం.ఆర్. పెదబాబు, ఏలూరు ఉడా చైర్మన్ పెద్దిబోయిన వాణి శివ ప్రసాదు, ఏపి యాదవ కార్పొరేషన్ డైరెక్టరు పెనుబోయిన మహేష్ కుమార్, ప్రముఖ కంటి వైద్య నిపుణులు డా.ఏ.యస్.రామ్, సానా సతీష్ బాబు ఫౌండేషన్ - ఏలూరు టీమ్ సభ్యులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పట్టణ ప్రముఖులు, కూటమి నాయకులు, విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు. ...




# బస్సు ప్రమాదంపై పోలీసుల దర్యాప్తు.

**కర్నూలు/నంద్యాల నంది పత్రిక అక్టోబర్ 25:** పలు కోణాల్లో విచారిస్తున్న పోలీసులు.. పోలీసుల విచారణలో విస్తుపోయే నిజాలు. బైక్‌పై శంకర్‌తో పాటు ఉన్న మరో యువకుడు ఎర్రిస్వామి.. ఎర్రిస్వామిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్న పోలీసులు.. బైక్‌ను వి కావేరీ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టలేదని వెల్లడి.. వర్షంలో బైక్‌పై వెళుతున్న శంకర్, ఎర్రిస్వామి మద్యం మత్తులో ఉన్నట్లు సమాచారం. చిన్నటేకూరు దగ్గర బైక్ స్కిడ్ అయ్యి కిందపడ్డ యువకులు.. రోడ్డు మధ్యలో పడిపోయిన బైక్.. రోడ్డు మీద చెరో వైపు పడిపోయిన శంకర్, ఎర్రిస్వామి. డివైడర్‌ను ఢీకొట్టడంతో శంకర్ తలకు బలమైన గాయాలు.. స్పాట్‌లో మ ృతి చెందిన శంకర్.. స్వల్ప గాయాలతో బయటపడ్డ ఎర్రిస్వామి. కొద్దిసేపటి తర్వాత వేగంగా బైక్‌పై నుంచి వెళ్లిన వీ కావేరి ట్రావెల్స్ బస్సు.. సుమారు 300 మీటర్ల వరకూ బైక్‌ను ఈడ్చుకెళ్లిన బస్సు. బస్సు ప్రమాదంతో భయపడి పారిపోయిన ఎర్రిస్వామి.. సీపీ ఫుటేజ్, సెల్‌ఫోన్ నంబర్ల ఆధారంగా ఎర్రిస్వామిని పట్టుకున్న పోలీసులు.

# సాఫీగా సాగిన సర్వ సభ్య సమావేశం.

**ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశం.**







**బేతంచెర్ల అక్టోబర్ 25 ( నందిపత్రిక )** బేతంచెర్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు శనివారం బేతంచెర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బుగ్గన నాగ భూషణం రెడ్డి అధ్యక్షతన ఎంపీడీఓ ఎం ఫజల్ రహిమాన్ ఆధ్వర్యంలో బేతంచెర్ల మండల 19 వ సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశనికి జడ్పిటిసి సభ్యురాలు శివలక్ష్మి,మండల డిప్యూటి తహసీల్దార్ మారుతీతో పాటు మండల వ్యవసాయ శాఖ అధికారి విజయ కుమార్ రెడ్డి, ఎంఈఓ సోమశేఖర్, పంచాయితీ రాజ్ ఎఈ.మహేష్, హౌసింగ్ ఎఈ మధు, ఆర్డబ్ల్యూఎస్ఎఈ. రాజ శేఖర్ రెడ్డి,ఎపిఓ మరియు మండల స్థాయి అధికారులు హాజరై గత మూడు నెలల వ్యవధిలో వారి వారి శాఖలలో జరిగిన అభివ ృద్ధి గురించి సమావేశమునకు హాజరైన ఎంపీటీసిలకు, సర్పంచులకు చదివి వినిపించడం జరిగింది. మండలంలో వర్షాలు ఎక్కువగా పడ్డాయి. గ్రామాలకు వెళ్లే రహదారుల ప్రక్కన పెరిగినకంప చెట్ల వల్ల, వాహన దారులకు ఇబ్బందిగా మారాయని, వెంటనే కంపెచెట్లను యుద్ధ ప్రాతి పదికన తొలగించాలని పలువురు సర్పంచులు అధికారుల ద ృష్టికితీసుకు వచ్చారు. వీటిని గ్రామ సర్పంచులు జోక్యం చేసుకొని గ్రామ పంచాయితీ నిధులనుండి తొలగించాలని ఎంపీడీఓ తెలిపారు. మొక్క జొన్న దాన్యాన్ని రైతులు రోడ్ల ప్రక్కన ఆరబోశారు. ఈ అకాల వర్షాల వల్ల మొక్కజొన్నదాన్యం తడిసిపోతున్నది. దాన్యం తడిసిపోకుండా నాణ్యమైన టార్ పాలిన్స్ ను, రైతులకు వెంటనే పభుత్వం ఉచితంగా అందించాలని అంబాపురం ఎంపీటీసీ సభ్యుడు రామ చంద్రారెడ్డి అధికారుల ద ృష్టికి తెచ్చారు. ఉన్నతాధికారులకు తెలియజేసి రైతులకు అందిస్తామని అగ్రికల్చర్ ఎఓ. విజయ కుమార్ రెడ్డి తెలిపారు. మొత్తం మీద సమావేశం సాఫీగా జరిగింది.

# ఆర్ ఎస్ కే లలో రైతులు మొక్కజొన్న అమ్మేందుకు పేర్లు నమోదు చేసుకోవాలి

**జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్**



**నంద్యాల, నంది పత్రిక బ్యూరో, అక్టోబర్ 25:-** జిల్లాలోని రైతులు మొక్కజొన్నలు అమ్ముటకు రైతుసేవాకేంద్రాలలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్లోని తమ ఛాంబర్ నందుమొక్కజొన్న కొనుగోలు కేంద్రాలపై జిల్లా వ్యవసాయ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ మాట్లాడుతూ...జిల్లాలో ఖరీఫ్-2025 లో దాదాపు 2 లక్షల ఎకరాలలో మొక్కజొన్న సాగు చేయడం జరిగిందని దీంతో 50,000 టన్నుల మొక్కజొన్న ఉత్పత్తులు వస్తాయన్నారు. ప్రభుత్వం నుండి మొక్కజొన్నలు కొనుగోలు ఉత్తర్వులు రాగానే రైతు సేవా కేంద్రాలలో రైతులు మొక్కజొన్న అమ్ముటకు తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. రైతు సేవ కేంద్రాల వద్దనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని జెసి అధికారులకు సూచించారు. తుపాను ప్రభావం వలన రానున్న 4 రోజులు జిల్లాకు వర్షసూచన ఉందన్నారు. కావున మొక్కజొన్న కోతలు కొంత ఆలస్యం చేసుకునేటట్లు రైతులకు తెలియజేయాలని వ్యవసాయ అధికారులకు జెసి సూచించారు. మొక్క జొన్న కొనుగోలుకు సంబంధించి సంచులు మరియు 25000 టన్నుల గోదాములు అందుబాటులో ఉన్నాయని మార్కెఫెడ్ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార శాఖఅధికారి రామాంజనేయులు,జిల్లా మార్కెటింగ్ అధికారి అబ్దుల్ రహిమాన్ జిల్లా మార్కెఫెడ్ అధికారి హరినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అధిక వర్షాలకు పంట రక్షణపై సూచనలు..



**వెలుగోడు అక్టోబర్ 25 (నంది పత్రిక):**వెలుగోడు మండలంలో అధిక వర్షాల సూచనల నేపథ్యంలో వ్యవసాయ అధికారి స్వాతి మాట్లాడుతూ రైతులు తమ పంటలకు తక్షణ చర్యలు తీసుకోవాలి. రైతులు ఈ క్రింది జాగ్రత్తలు పాటించాలి:మొక్కజొన్న పంట కోతలను వాయిదా వేసుకోవాలి, వర్షం తగ్గిన తర్వాత కోత చేపట్టాలి.వరి పొలాల్లో నిల్వ ఉన్న నీటిని చిన్న కాలువల ద్వారా బయటకు పంపాలి.కిందపడిన పంట నేలపై పడిన వరి పంటను కట్టలు కట్టి గింజ గట్టిపడిన వరి పంటపై 2% ఉప్పు ద్రవణం స్ప్రే చేయాలి. తెగుళ్ల నివారణ వాతావరణ పరిస్థితుల వల్ల మచ్చ తెగుళ్లు వచ్చే అవకాశం ఉంది.ప్రతి ఎకరాకు1 కేజీ సుడోమోనాస్ 500 గ్రాములు ట్రైకోడెర్మ విరిడీ ఈ రెండింటిని కలిపి పిచికారి చేయడం ద్వారా తెగులు తగ్గే అవకాశం ఉంది. సుడోమోనాస్ మరియు ట్రైకోడెర్మ విరిడీ రైతు సేవా కేంద్రాల్లో ఉన్నాయి .ఈ సూచనలను పాటించడం వల్ల పంట నష్టాన్ని తగ్గించుకోవచ్చు తెలిపారు.

# మద్దతు ధరల చట్టం ప్రకారం క్వింటా 2400 రూపాయలకు మొక్కజొన్నలు ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.

**అన్ని మండలాల్లో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి.**

**అధిక వర్షం వల్ల నష్టపోయిన రైతుకు ఎకరాకు 40 వేలు నష్టపరిహారం ఇవ్వాలి.**

**పంటల బీమా వర్తింప చేయాలి.**

**ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం.**

సిరివెళ్ల (నంది పత్రిక) సిరివల్ల మండలం గుండంపాడు, మహదేవపురం గ్రామాల్లో మొక్కజొన్న రైతుల వద్దకు వెళ్లి, వారి నష్టపోయిన పంటలను పరిశీలించి న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి టి .రామచంద్రుడు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఒక లక్ష యాభై ఏడు వేల ఎకరాల్లో మొక్కజొన్న పంటను సాగు చేసి ఎకరాకు 30 వేల రూపాయలు పెట్టుబడి పెట్టగా, 30 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని ఆశించారు. కానీ గత రెండు నెలల నుండి వరుసగా కురుస్తున్న వర్షాల వల్ల కనీసం 15 కింటాలు కూడా దిగుబడి రాకపోవడం మరియు కోసినటువంటి పంట దారి వెంట ఆరో బెట్టు సమయాల్లో అధిక వర్షంతో తడిసి ముద్దయి రంగు మారి మొలకలు రావటం మూలంగా అమ్ముకోవడానికి వ్యాపారులు ముందుకు రానటువంటి పరిస్థితి ఏర్పడింది. మరోవైపు మద్దతు ధరల చట్టాన్ని ఏర్పాటు చేసిన కేంద్రప్రభుత్వం వాటి అమలులో నిర్లక్ష్యం అశ్రద్ధ మూలంగా జిల్లాలో ఏ ఒక్కచోట ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు పెట్టకపోవడం, మద్దతు ధరలు అమలు జరగకపోవడం మూలంగా మధ్య దళారుల కేవలం క్వింటా 1500 నుండి 1700 రూపాయల లోపు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని, రేటు మరియు తుకాల విషయంలో కూడా మోసం చేస్తున్నారన్నారు. కావున రైతులందరం సమిష్టిగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపైన ప్రత్యేకించి మనం ఓట్లేసి గెలిపించిన ప్రజాప్రతినిధులు అందరిపైన తీవ్రమైన ఒత్తిడీసుక రావాలని తద్వారా అన్ని మండల కేంద్రాల్లో కొనుగోలు ఏర్పాటు చేసుకొనే వరకు మనం ఐక్యంగా ఉండి పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లాలి అన్నారు. అలాగే జిల్లాలోని వ్యవసాయ అధికారులు తక్షణమే అన్ని గ్రామాల్లోని నష్టపోయిన పంటలను పరిశీలించి, నష్టపోయిన వారి వివరాలను ప్రభుత్వం సేకరించి అర్హులైన వారందరికీ నష్టపరిహారం ఇవ్వాలని, ఈ క్రాప్ నమోదు తో ముడి పెట్టకుండా, సొంత రైతులకు మరియు కౌలు రైతులందరికీ నష్టపరిహారం వచ్చేలాగా మరియు పంటల బీమా దక్కేలాగా కృషి చేయాలని కోరారు. అంతేకాకుండా రైతుల వద్ద పంట ఉన్నప్పుడు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకుండా రైతుల నుండి వ్యాపారుల చేతికి వెళ్లిన తర్వాత కొనుగోలు కేంద్రాలు పెట్టిన కూడా రైతులకు ఏమాత్రం ఉపయోగపడదు. కేవలం మధ్య దళారులకు మాత్రమే మేలు చేసిన ప్రభుత్వం అవుతుంది. కానీ రైతులకు మేలు చేసే ప్రభుత్వంగా ఉండదు. కావున నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వం వెంటనే స్పందించాలని కష్టాల్లో నష్టాల్లో ఉన్న రైతులందరినీ ఆదుకోవాలని ప్రభుత్వాన్ని మీడియా ద్వారా మనంకోరారు. ఈ కార్యక్రమంలో మున్నంపాడు గ్రామ మొక్కజొన్న రైతులు మాధవరెడ్డి, భోగేశ్వర్ రెడ్డి, రామిరెడ్డి గార్లు రైతాంగం ఎదుర్కొనే ఇబ్బందులను వివరించి ప్రభుత్వాలు తక్షణం స్పందించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి, రామాంజనేయ రెడ్డి, హుస్సేన్, థామస్, తదితర రైతులు పాల్గొన్నారు. వర్షంలో తడిసి రంగు మారిన, మొలకెత్తిన, గింజలను కూడా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని వారు.



# పాపంపేటలో ఒక్క ఇటుకను కూడా ఎవరూ కదలించలేరు

**వదంతులు ఎవరూ నమ్మవద్దు..**

**మీ ఇంటి జోలికి ఎవరూ రాలేరు**

**మీడియాతో ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్**

అనంతపురం,చీఫ్ బ్యూరో అక్టోబర్ 25 నంది పత్రిక పాపంపేటలో ఎవ్వరూ ఒక్క ఇటుక కూడా కదిలించలేరని.. ఇది ఎమ్మెల్యే పరిటాల సునీత వైపు నుంచి ఇస్తున్న మాట అంటూ ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. గత కొన్ని రోజులుగా పాపంపేటలో భూ వివాదంపై వస్తున్న ఆరోపణల మీద ఆయన తీవ్రంగా స్పందించారు. కళ్యాణదుర్గం రోడ్డు లోని పాపంపేటలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. పాపంపేట భూ వివాదంపై ఆయన కూలంకశంగా వివరించారు. అసలు ఇక్కడ భూసమస్య గురించి తన వద్ద కూడా సరైన సమాచారం లేదని.. అధికారులతో రెండు రోజుల పాటు మాట్లాడి పూర్తి వివరాలు తెలుసుకున్నానన్నారు. వాస్తవంగా ఇక్కడ 930 ఎకరాల్లో భూ సమస్య అంటూ ప్రజల్ని భయాందోళనకు గురి చేశారన్నారు. కానీ వాస్తవంగా ఇక్కడ సమస్య ఉన్నది కేవలం 20ఎకరాల్లో మాత్రమేనన్నారు. అది కూడా కోర్టులో ఉందన్నారు. భూమి మాది అంటున్న వారు, బాధితులు ఇరు పక్షాల వారు కోర్టులో వాదనలు వినిపించారన్నారు. అయితే ఎన్నికల్లో ఓటమి తర్వాత రాజకీయ నిరుద్యోగిగా మారిన ప్రకాష్ రెడ్డి, అతని లాంటి మరికొందరు వైసీపీ నాయకులు ఈ వివాదాన్ని సృష్టించారన్నారు. ఇటీవల ప్రకాష్ రెడ్డిని ఇన్ ఛార్జిగా కూడా తొలగిస్తారన్న ప్రచారం జరుగుతోందని.. అందుకే లేని వివాదాన్ని సృష్టించి.. జగన్ రెడ్డి దృష్టిలో పడాలని చూస్తున్నారన్నారు. మొదట ఇది 930ఎకరాల కబ్జా అన్నారని.. 10వేలు ఇళ్లు కూలుస్తున్నారని.. 10వేల కోట్లు స్కాం అంటూ ప్రచారం చేశారన్నారు. ఆ తర్వాత 300ఎకరాలన్నారు.. మొన్న 160ఎకరాలంటూ ప్రచారం చేశారన్నారు. ఇప్పుడు కేవలం 20ఎకరాల కోసమే ఇదంతా జరుగుతోందని అసలు వ్యక్తులు చెప్పారన్నారు. తన అస్తిత్వాన్ని కాపాడుకునేందుకు ప్రకాష్ రెడ్డి ఇక్కడ భయాందోళనలు సృష్టించారన్నారు. పాపంపేటలో ఒక్క ఇంటి మీద చేయి పడినా.. అది మా ఇంటి మీద పడినట్టేనని.. వదంతులు ఎవరూ నమ్మవద్దని శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు. మీ ఇంటి జోలికి ఎవరూ రాలేరని.. మీ మీద చెయి పడాలంటే.. అది మమ్మల్ని దాటి పోవాలన్నారు.



**అసలు కారకుడు ప్రకాష్ రెడ్డే** మట్టి అంటించి పక్కన వారి పై వేయడంలో వైసీపీ వాళ్ళు దిట్ట అని.. అందులో భాగంగానే ప్రకాష్ రెడ్డి ఈ వివాదాన్ని తీసుకొచ్చారని శ్రీరామ్ అన్నారు. గతంలో విద్యారణ్యనగర్ లో జరిగిన వివాదం గురించి శ్రీరామ్ క్లారిటీ ఇచ్చారు. విద్యారణ్య నగర్ లో భూ సమస్య వచ్చిందని.. బాధితులంతా తన వద్దకు వస్తే.. 2కోట్లకు 4.20ఎకరాలు వచ్చేలా చూశామన్నారు. అయితే ఆరోజు కూడా ప్రకాష్ రెడ్డి ఇలానే అడ్డం పడ్డారన్నారు. పైగా తాను ఇందులో డబ్బు తీసుకున్నట్టు ప్రచారం చేశారన్నారు. ప్రకాష్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యాక కొత్త వివాదాన్ని సృష్టించారన్నారు.

**పులి కడుపున పులే పుడుతుంది ప్రకాష్ రెడ్డి**

అసలు ఈ వివాదం గురించి తమ కుటుంబానికి ఎలాంటి సంబంధం లేదని శ్రీరామ్ అన్నారు. ఇందులో తన పేరు లాగితే.. నేను ఇలా బయటకొొచ్చి మాట్లాడుతానని.. అందుకే తన సోదరుడు సిద్ధార్థ మీద నిందలు వేశారన్నారు. సిద్ధార్థ స్థానికంగా ఉండరని.. ఎప్పుడైనా వచ్చినప్పుడు స్థానికులతో మాట్లాడి వెళ్తుంటారన్నారు. సిద్ధార్థపై నిందలు వేస్తే మాట్లాడరని ప్రకాష్ రెడ్డి ఇలాంటి ఆరోపణలు చేశారన్నారు

**జగన్ కి ఎంత వాటాలు ఇచ్చావ్** పాపంపేట భూ వివాదంలో మంత్రి నారా లోకేష్ కు కూడా వాటాలు వెళ్లాయంటూ ప్రకాష్ రెడ్డి చెప్పడం హాస్యాస్పదంగా ఉందని శ్రీరామ్ అన్నారు. అందరూ నీలా మీ పార్టీలో లాగా ఉండరని శ్రీరామ్ చురకలంటించారు. మీ పార్టీలో జరిగినట్టు మా పార్టీలో జరుగుతుందనుకోవడం అవివేకమన్నారు. మా పార్టీలో తప్పు చేయరు.. చేయనివ్వరన్నారు. అమ్మడైరీలో వచ్చిన డబ్బులు, ఆలమూరులో భూ కబ్జా డబ్బులు జగన్ కు ఎంత షేర్ పంపావని నిలదీశారు. నిన్ను నువ్వు హీరోగా ఊహించుకుంటున్నావని.. బ్రహ్మానందం మంచి నటుడని.. ఆయనకు బాహుబలి బీజీఎంలు వేస్తే.. ప్రభాస్ కాలేడు కదా అంటూ ఎద్దేవా చేశారు. నువ్వు ఇళ్ల నిర్మాణాల్లో చేసిన అక్రమాలు త్వరలోనే బయటకొస్తాయని అందులో నిందితుడిగా ఉంటావన్నారు. దాన్ని కప్పిపుచ్చుకునేందుకు పాపంపేట వివాదాన్ని తీసుకొచ్చారన్నారు. ఈ వివాదంలో సుభాష్ రెడ్డి, శ్రీరాములు వైసీపీ వారేనని.. కనగానపల్లిలో ప్రకాష్ రెడ్డి అనుచరుడి సొంత బావమరిది శ్రీరాములు అన్నారు. జర్నలిజం అనే ఇంకులోకి రాజకీయాలు చేరితే కలుషితం అవుతుందని కొందరికి శ్రీరామ్ చురకలంటించారు. అనంతపురం జిల్లాలో చాలా మంది జర్నలిస్టులు నిజాయతీగా నిబద్ధతగా పని చేస్తున్నారన్నారు. అయితే పాపంపేట సమస్యను పెద్దది చేయడానికి కొందరు జర్నలిస్టులు ప్రకాష్ రెడ్డితో మాట్లాడారన్నారు. ఆఫీసుల్లో పంచాయతీలు పెట్టి.. మా పేర్లు చెప్పాలని ప్రోత్సహించారన్నారు. నిజమో, అబద్ధమో తెలియకుండా మాపై బురద వేయాలని చూస్తున్నారన్నారు. మేము వేసుకున్న తెల్ల చొక్కాల వెనుక ఎన్నో కష్టాలు, ఆటుపోట్లు ఉన్నాయన్నారు. ఊరకనే మరక వేసి మాపై నిందలు వేయాలని చూడవద్దన్నారు. పరిటాల శ్రీరామ్ అనే వ్యక్తి చివరకు క్యాన్సర్ కు మందు కనిపెట్టినా.. మురుకి నీరు తెచ్చారని ప్రచారం చేస్తారన్నారు....

**వచ్చే బుధవారం అంతా రండి.. సమస్య పరిష్కరిద్దాం**


పాపంపేటలో కొందరు సృష్టించిన వివాదాన్ని చూసి ఎవరూ ఆందోళన చెందవద్దని శ్రీరామ్ అన్నారు. బుధవారం రోజు నన్ను రమ్మన్నా సరే.. మీరే మా ఇంటికి వచ్చినా సరే.. అందరం కలిసి సమస్య పరిష్కారం కోసం కృషి చేద్దామన్నారు.

ఇందులో రాజకీయాలకు అతీతంగా బాధితులు, పాపంపేట పెద్దలంతా కలిసి ఒక నిర?యానికి రావాలన్నారు. కానీ రాజకీయాలు చేసే వారు మాత్రం రావద్దన్నారు. సమస్య కోర్టు పరిధిలో ఉంది కాబట్టి... దీనిపై ఎలా ముందుకు వెళ్లాలి.. అధికారులతో మరింత సమాచారం తీసుకుందామన్నారు. పాపంపేటలో ఏ ఒక్కరికీ అన్యాయం జరగనివ్వమని..

కూటమి ప్రభుత్వంలో ఎలాంటి అక్రమాలకు తావులేదని శ్రీరామ్ స్పష్టం చేశారు.

# బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణలో ఖచ్చితమైన నిబంధనలు పాటించాలి

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



నంద్యాల, నంది పత్రిక బ్యూరో, అక్టోబర్ 25:- ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు, ల్యాబ్‌లు, క్లినిక్‌లు మరియు డయాగ్నస్టిక్ సెంటర్లు బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ( ఏ పి పి సి బి)జారీ చేసిన నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ చాంబర్ లో కాలుష్య నియంత్రణ చర్యలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఆసుపత్రులు బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణలో చట్టపరమైన నిబంధనలను కచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రోగులు, సిబ్బంది మరియు ప్రజల ఆరోగ్య భద్రత దృష్ట్యా వైద్య వ్యర్థాలను సక్రమంగా వేరు చేసి, శాస్త్రీయ పద్ధతిలో నిర్వర్తించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఆసుపత్రులలో కాలం చెల్లిన మందులను సక్రమంగా ధ్వంసం చేయడం (డిస్ట్రాయ్) తప్పనిసరి అని స్పష్టం చేశారు. అటువంటి మందులను సాధారణ చెత్తతో కలిపి పారబోసినట్లయితే పర్యావరణానికి, ప్రజారోగ్యానికి తీవ్రమైన ముప్పు కలుగుతుందని హెచ్చరించారు. అలాగే ఆసుపత్రుల చెత్తను సరైన విధంగా వేరు చేయడం (సిగ్రిగేషన్) అత్యవసరమని పేర్కొన్నారు. రెడ్, యెల్లో, బ్లూ, వైట్ రంగుల బయో కోడింగ్ బ్యాగులు ఉపయోగించి ఇంజెక్షన్ సూదులు, పత్తి, గ్లౌవ్స్, శరీర వ్యర్థాలు వంటి బయోమెడికల్ వ్యర్థాలను వేర్వేరు సంచుల్లో వేరు చేయాలని సూచించారు. ఇది వ్యర్థాల శాస్త్రీయ నిర్వాహణకు కీలకమని ఆమె అన్నారు. అదేవిధంగా, ప్రతి ఆసుపత్రి, క్లినిక్, ల్యాబ్ తమ వద్ద ఉత్పత్తి అయ్యే బయోమెడికల్ వ్యర్థాల వివరాలను "బయోమెడికల్ వేస్ట్ మానేజ్మెంట్ యాప్ " లో ప్రతిరోజూ డేటా ఎంట్రీ చేయడం తప్పనిసరి అని కలెక్టర్ తెలిపారు. డేటా ఎంట్రీ చేయని సంస్థలపై కాలుష్య నియంత్రణ మండలి చర్యలు తీసుకోవాలని ఆమె సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీక్ష అనంతరం కలెక్టర్ "చెత్తను వేరు చేసే ముందు ఆలోచించండి" అనే గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఈఈ కిషోర్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ, డిసిహెచ్ఎస్ డాక్టర్ లలిత, పంచాయతీ రాజ్, మున్సిపల్ మరియు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శుభ్రమైన పరిసరాలే ఆరోగ్యానికి మూలం

**యుపిహెచ్‌సి మెడికల్ అధికారి డాక్టర్ సౌమ్య**



బద్వేల్, అక్టోబర్ 25 (నంది పత్రిక ): పరిసరాలను శుభ్రతగా ఉంచుకొని సంపూర? ఆరోగ్యంగా ఉండాలని యు పి హెచ్ సి కోటవీధి మెడికల్ అధికారి డాక్టర్ సౌమ్య అన్నారు. పట్టణంలోని షిర్డీ సాయిరాం హైస్కూల్ నందు దోమల నివారణ సమావేశంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు మాట్లాడుతూ ఎక్కువగా దోమల వల్ల వచ్చే వ్యాధుల్లో డెంగు వ్యాధి ఎడిస్ ఈజిప్టై అనే ఆడదోమ కుట్టడం వల్ల వస్తుందని తెలిపారు. ఈ వ్యాధి లక్షణాలు విపరీతమైన జ్వరము, ఒళ్ళు నొప్పులు, కంటి వెనక భాగాన నొప్పి, వాంతులు, ఒళ్ళుపైన చన్నటి ఎర్రటి మచ్చలు ఉంటే అవి డెంగు లక్షణాలుగా గుర్తించాలని సూచించారు. వాతావరణం పూర్తిగా మారిందని, వర్షాలు ఎక్కువగా పడుతున్న నేపథ్యంలో నీరు కాచి వడగట్టి తాగాలని, రెండు మూడు రోజులకు మించి నీటి నిల్వలు లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. దోమలు విపరీతంగా పెరుగుతున్నాయని, వీటి వల్ల డెంగు, మలేరియా, చికెన్ గునియా, బోధకాలు, మెదడువాపు జ్వరాలు వచ్చే అవకాశం ఉందన్నారు. లార్వా వల్ల వచ్చే నష్టాలు విద్యార్థులకు వివరించారు. హ్యాండ్ వాష్ గురించి అవగాహన కల్పించారు. దోమల నివారణకు మస్కిటిల్, ఆల్ ఔట్ వంటి పదార్థాలు ఆరోగ్యానికి హానికరమని, రాత్రిపూట వేపాకు పొగ దోమలు అంతరించడమే కాకుండా ఆరోగ్యానికి మేలని చెప్పారు. దోమలు పుట్టకుండా, కొట్టకుండా ముందుగానే నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతిరోజు సిబ్బంది చేత జరపబడుతున్న సర్వే ద్వారా ప్రజలను వ్యాధుల బారిన పడకుండా చైతన్య పరుస్తున్నామని, ప్రస్తుతం జ్వరాలు పూర్తిగా అదుపులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి హెడ్మాస్టర్ కృషా?రెడ్డి, ఉపాధ్యాయ బృందము, హెల్త్ అసిస్టెంట్ ఎస్. శ్రీరామయ్య, ఏఎన్ఎం చైతన్య, ఆశ పద్మ పాల్గొన్నారు.

# విద్యార్థుల భద్రతే ప్రాధాన్యం – కస్తూర్బా స్కూల్ పరిశీలనలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, యువనేత దేవసాని ఆదిత్య రెడ్డి



పోరుమామిళ్ల, అక్టోబర్ 25 ( నంది పత్రిక): కాకినాడ జిల్లా తునిలో గురుకుల పాఠశాలలో చదువుతున్న ఒక బాలికపై నాలుగు రోజుల క్రితం జరిగిన అత్యాచార యత్నం ఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈ ఘటన తర్వాత విద్యార్థుల భద్రతపై ప్రభుత్వం దృష్టి సారించడంతో, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ విద్యాసంస్థలను సందర్శిస్తూ భద్రతా పరిస్థితులను సమీక్షిస్తున్నారు. ఈ క్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి , బద్వేలు నియోజకవర్గ యువ నాయకుడు మరియు రాష్ట్ర విద్యార్థి విభాగ ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి పోరుమామిళ్ల మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం మరియు జూనియర్ కళాశాలను సందర్శించారు. వారు విద్యాలయ ప్రాంగణాన్ని పరిశీలించి, సిబ్బందితో సమావేశమయ్యారు. విద్యార్థుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా ఘటనలు గమనించిన వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. విద్యార్థులను బయటకు పంపే సమయంలో అన్ని భద్రతా నియమాలను కట్టుదిట్టంగా పాటించాలని, సీసీ కెమెరాలు, సెక్యూరిటీ సిబ్బంది, గార్డుల పర్యవేక్షణ సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తదుపరి వారు పాఠశాల వంటశాలను పరిశీలించారు. ఆహార పదార్థాల నిల్వ విధానం, బియ్యం, కూరగాయలు మరియు తినే భోజనం నాణ్యతను పరిశీలించి విద్యార్థుల ఆరోగ్య రక్షణకు మరింత శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ సందరరేగా ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి మాట్లాడుతూ "విద్యార్థుల భద్రత అత్యంత ముఖ్యమైన అంశం. ప్రతి స్థాయి సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలి. ఏవైనా అనుమానాస్పద సంఘటనలు ఎదురైతే వెంటనే అధికారులకు తెలియజేయాలి. విద్యార్థుల సురక్షిత వాతావరణం కోసం ప్రభుత్వం, విద్యాసంస్థలు, తల్లిదండ్రులు మరియు పౌరుల మధ్య సమన్వయం తప్పనిసరి," అని తెలిపారు. అలాగే, విద్యార్థుల మనోభావాలు దెబ్బతినకుండా, భయంలేని వాతావరణం కల్పించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా భావించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీ సీఎం భాష, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, జిల్లా ఆర్గనైజర్ సెక్రటరీ రాళ్లపల్లి నరసింహులు, జిల్లా మేధావులు విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబర్ గాజులపల్లె రవిచంద్ర రెడ్డి, రంగసముద్రం ఉప సర్పంచ్ రుద్రవరం ప్రసాద్, పార్టీ నాయకులు రుద్రవరం రాము, నారాయణరెడ్డి, విష?వర్ధన్ రెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడు సాయి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కర్నూల్ బస్సు ప్రమాదం దుర్ఘటన చాలా బాధాకరం...

**ఏపీ జాయింట్ సెక్రెటరీ. ముత్యాల ప్రసాద్ రావు,**

**కడప జిల్లా కన్వీనర్ . డాక్టర్ బి సుజిత్ కుమార్**




పోరుమామిళ్ల, అక్టోబర్ 25 (నంది పత్రిక): కర్నూల్ జిల్లా కల్లూరు మండలం చిన్నటేకూరు వద్ద శుక్రవారం తెల్లవారుజామున హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్తున్న కావేరి ట్రావెల్స్ ప్రైవేట్ బస్సు ఘోర రోడ్డు ప్రమాదానికి గురై దాదాపు 19 మంది ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విచారకరం అని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందరరేగా ఏపీ జాయింట్ సెక్రెటరీ ముత్యాల ప్రసాద్ రావు, కడప జిల్లా కన్వీనర్ డాక్టర్ బి. సుజిత్ కుమార్ తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ప్రమాదంలో గాయపడిన వారికి తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని, మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం మరియు బస్సు యజమాన్యం నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ప్రైవేట్ స్లీపర్ బస్సుల్లో ఎలక్ట్రికల్ లైటింగ్ కోసం అధికంగా వైర్లు అమర్చడం, సిల్క్ బట్టల అలంకరణ వలన మంటలు వేగంగా వ్యాపించే అవకాశం ఉందని తెలిపారు. అలాగే డ్రైవర్లు చెవిలో ఇయర్‌ఫోన్లు, బ్లూటూత్ వాడటం వలన ప్రమాదాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసు మరియు ఆర్టీవో అధికారులు ఈ అంశాలను గమనించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం స్లీపర్ బస్సులను పూర్తిగా రద్దు చేసి, ఆర్టీసీ బస్సులను మెరుగైన సౌకర్యాలతో నడపాలని వారు డిమాండ్ చేశారు. ప్రతి బస్సులో మూడు వైపులా అత్యవసర ద్వారాలు ఏర్పాటు చేయాలని సూచించారు. మరణించిన కుటుంబాలకు ప్రతి కుటుంబానికి ?1 కోటి రూపాయల నష్టపరిహారం, గాయపడిన వారికి ?20 లక్షల పరిహారం ప్రకటించాలని ముత్యాల ప్రసాద్ రావు, డాక్టర్ బి. సుజిత్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎస్సీ సెల్ పార్లమెంట్ ఉపాధ్యక్షులు బండి ఓబులేసు, హ్యూమన్ రైట్స్ సభ్యులు గంప శ్రీనివాసులు పాల్గొన్నారు.

# జిల్లాలో గంజాయి వినియోగం అనే మాట ఎక్కడ వినిపించకూడదు





**యువత, విద్యార్థులు గంజాయి ఆకర్షణకులోను కాకుండా చూసే బాధ్యత ఎక్సైజ్ అధికారులదే**

**ఎక్సైజ్ అధికారులు గంజాయిపై తనిఖీలు ముమ్మరం చేయాలి..**

**కళాశాలల, పాఠశాలల ప్రధానోపాధ్యాయులను తరచూ కలిసి మాట్లాడాలి...**

**మద్యం వినియోగదారులు సురక్ష యాప్ ను సద్వినియోగం చేసుకోవాలి**

**మద్యం షాపులు, బార్లు వద్ద నూరు శాతం ప్లాస్టిక్ నిషేధం అమలు జరిగాలి**

**జిల్లాలో జనవరి 2025 నుండి 24 అక్టోబర్, 2025 వరకు 442 అక్రమ మద్యం కేసులు, ఒక గంజాయి కేసు నమోదు**

**భీమవరంచీఫ్ బ్యూరో: అక్టోబర్ 25, నంది పత్రిక**యువత, విద్యార్థులు గంజాయి వంటి మత్తు పదార్థాలకు లోబడకుండా చూసే ప్రధాన బాధ్యతను ఎక్సైజ్ అధికారులు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. శనివారం భీమవరం కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరం నందు జిల్లా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సురక్ష యాప్ వినియోగం, ప్లాస్టిక్ నిషేధం, గంజాయి ఇతర మత్తు పదార్థాల తనిఖీలు, ఎక్సైజ్ శాఖ ప్రగతి తదితర అంశాలపై ఎక్సైజ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాజు మాట్లాడుతూ కల్తీ అక్రమ మద్యాన్ని పూర్తిగా నిరోధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వినియోగదారులకు సురక్ష యాప్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, వినియోగదారులు సురక్ష యాప్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వినియోగదారుడు సురక్ష యాప్ ద్వారా బాటిల్ పై ఉన్న క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేస్తే నోటిలకు సంబంధించిన తయారీ, బ్యాచ్ నెంబర్, తదితర వివరాలన్నీ తెలుసుకోవచ్చు అన్న. కలెక్టర్ స్వయంగా బాటిల్ పై క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి బాటిల్ మీద వివరాలను, స్కానింగ్ వివరాలను సరిపోల్చి పరిశీలించారు. జిల్లాలో గంజాయి వినియోగం అనే మాటే వినిపించకూడదని, ఉక్కు పాదం మోపాలని ఎక్సైజ్ అధికారులను గట్టిగా హెచ్చరించారు. జిల్లాలో గంజాయి, తదితర మత్తు పదార్థాలపై విస్త ృత స్థాయిలో తనిఖీలు నిర్వహించాలని, కళాశాలలో ప్రిన్సిపాల్స్ ను, పాఠశాలలో ప్రధానోపాధ్యాయులను తరచూ కలిసి వివరాలను తెలుసుకోవాలన్నారు. ఎవరైనా విద్యార్థి డల్ గా ఉంటున్నాడా, తరచూ తరగతులకు గైరు హాజరు అవుతున్నారా, ప్రవర్తనలో ఏమైనా తేడాలు ఉన్నాయా, వారు ద ృష్టికి ఏమైనా మత్తు పదార్థాలు వినియోగం సమాచారం వచ్చిందా తదితర విషయాలను కూలంకషంగా తెలుసుకోవాలన్నారు. మద్యం షాపు, బార్లు వద్ద మూడు శాతం ప్లాస్టిక్ నిషేధం అమలు జరిగేలా పర్యవేక్షించాలి అన్నారు. జిల్లాలో 2025 జనవరి నుండి అక్టోబర్ 24, 2025 వరకు 442 అక్రమ మద్యం కేసులను నమోదు చేసి 442 మందిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. వీరి వద్ద 616.39 లీటర్ల మద్యాన్ని, 13 లీటర్ల బీరును స్వాధీనం చేసుకొని సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. సుంకం చెల్లించని మద్యం పైన కూడా ద ృష్టి సారించాలన్నారు. ఏలూరు జిల్లా ఆబ్కారీ సహాయ కమిషనర్ మరియు ఇన్చార్జి జిల్లా మద్య నిషేధం మరియు ఆబ్కారీ అధికారి కెవిఎన్ ప్రభు కుమార్ మాట్లాడుతూ ఈ నెల అక్టోబర్ 12న తణుకు మూడో వార్డు పాలంగి రోడ్ లో ద్విచక్ర వాహనంపై గంజాయితో ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులను గుర్తించడం జరిగిందని, ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేయగా, ఒక వ్యక్తి ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ ను తోచివేసి పారిపోవడం జరిగిందని, హెడ్ కానిస్టేబుల్ కు ప్యాక్చర్ కూడా అయిందని తెలిపారు. వీరి వద్ద ఉన్న ఐదు కేజీల గంజాయిని, స్కూటీని సీజ్ చేయడం జరిగిందని, త్వరలో పారిపోయిన వ్యక్తిని కూడా పట్టుకుని అరెస్టు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఏలూరు జిల్లా ఆబ్కారీ సహాయ కమిషనర్ మరియు ఇన్చార్జి జిల్లా మద్య నిషేధం మరియు ఆబ్కారీ అధికారి కెవిఎన్ ప్రభు కుమార్, సహాయ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్.వి ప్రసాద్ రెడ్డి, ఎన్ఫోర్స్మెంట్ సిఐ కళ్యాణ్ చక్రవర్తి, ఎస్.హెచ్.ఓలు కె.బలరామరాజు, ఎం.శ్రీనివాసరావు, స్వరాజ్యలక్ష్మి, ఎస్.రాంబాబు, మణికంఠ రెడ్డి, ఎం.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. .



## కుటుంబ సమేతంగా మద్దిలేటి నరసింహా స్వామి ఆలయాన్ని దర్శించుకున్న ఎంపీ బస్తిపాటి నాగరాజు



**కర్నూలు నంది పత్రిక....** నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం ఆర్.ఎస్ రంగాపురం లోని శ్రీ మద్దిలేటి నరసింహ స్వామి ఆలయాన్ని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు... దర్శనార్థం ఆలయానికి చేరుకున్న ఎంపీ కి ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు... ఆలయంలో మద్దిలేటి నరసింహ స్వామి, మహాలక్ష్మి అమ్మవార్లకు వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు...దర్శనం అనంతరం ఎంపీ నాగరాజు తో పాటు ఆయన కుటుంబ సభ్యులకు అర్చకులు వేదాశీర్వచనం చేసి, స్వామి అమ్మవారి ప్రసాదాలను అందజేశారు..ఈ కార్యక్రమంలో ఎంపీ తో పాటు ఆయన తండ్రి భూషణ?, సతీమణి జయ సుధ, కుమారుడు కార్తీక్, కుమార్తె రిషిత పాల్గొన్నారు...

## మహిళా ఐక్య వేదిక కార్యవర్గ సమావేశం

**మహిళా ఐక్య వేదిక నుండి ఈడిగ భారతమ్మ ను తొలగించడం జరిగింది.**



**కర్నూలు నంది పత్రిక......** కర్నూలు నందలి స్థానిక బి క్యాంపులో గల ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక ప్రధాన కార్యాలయంలో ఉమ్మడి జిల్లాల కార్యవర్గ సమావేశాన్ని మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి పాల్గొన్నారు. ఈ సందరరేగా పట్నం రాజేశ్వరి మాట్లాడుతూ మహిళా ఐక్య వేదిక లో రాయలసీమ డివిజన్ అధ్యక్షురాలుగా ఉన్న ఈడిగ భారతమ్మ ను మహిళా ఐక్య వేదిక నుండి తొలగించారని ఆమె అన్నారు. మహిళ ఐక్య వేదిక ప్రతిష్టను దిగజార్చే విధంగా ఎవరు ప్రవర్తించిన అలాంటి వారిని మహిళా ఐక్య వేదిక ఉపేక్షించే ప్రసక్తే లేదని ఆమె అన్నారు. మహిళా ఐక్య వేదిక విధి విధానాలు ఉల్లంఘించి బాధిత మహిళలకు అండగా నిలబడకుండా స్వార్ధ ప్రయోజనాల కోసం మహిళలను ఇబ్బందులకు గురి చేస్తే మహిళా ఐక్య వేదిక చూస్తూ ఊరుకోదని ఆమె అన్నారు. మహిళా ఐక్య వేదిక సభ్యులు అందరూ కూడా క్రమశిక్షణతో సంఘం యొక్క విధివిధానాలతో పనిచేయాలని ఆమె అన్నారు. అలా కాకుండా సంఘానికి ద్రోహం చేయాలనే వారిపై కఠినమైన చర్యలు ఉంటాయని ఈ సందరరేగా ఆమె తెలిపారు. అలాగే ప్రతి సంవత్సరం జరిగే బహుజన వన భోజనాల కార్యక్రమం నవంబర్ 9 వ తేదీన ఉంటుందని దానికి మహిళా ఐక్య వేదిక సభ్యులందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆమె పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈరమ్మ , ఎలీశమ్మ , హుస్సేన్ బీ, ఆకుతోట పద్మావతి, దస్తగిరమ్మ, ఖాసింబీ, షేకున్ బీ , రేవతి, కొమ్ము పెద్దక్క , రంగమ్మ , మరియమ్మ , లక్ష్మేశ్వరి, కన్యాకుమారి, ఖాజాబీ, అమీనాబీ, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధ మహిళలకు చీరలు పంపిణీ





**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 25 . (నంది పత్రిక ):**భాను రూరల్ అండ్ అర్బన్ రీసెర్చ్ డెవలప్ మెంట్ సొసైటీ వ్యవస్థాపకుడు లయన్ దనాల రవికాంత్ బాబు ఆధ్వర్యం డాక్టర్ పి. గురు రాజా యం.డి జన్మదినం సందరరే గా పేద వ ృద్ధ మహిళలకు, వితంతు మహిళలకు, చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీ టాన్స్కో ఎస్,ఇ జి. సుధాకర్ విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది .భాను సంస్థ అధ్యక్షులు దనాల రవికాంత్ బాబు మాట్లాడుతూ డాక్టర్ గురు రాజా పేదల పెన్నిధి ఆపదలో ఉన్న వారికి ఆపదారేదవుడు జన్మదినం సందరరేగా పేదలకు చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం చాల సంతోషం గా ఉంది అన్నారు.గురు రాజా కి భగవంతుడు మంచి ఆరోగ్యం ఇవ్వాలని ఎల్లపుడు సంతోషం గా ఉండాలని కోరుకుంటున్నాను.ఈ కార్యక్రమం లో పాల్గొన్న సభ్యులు దనాల సుమ, దూదేకుల హుస్సేన్ బీ, వరప్రసాద్, పుల్లయ్య, సునీత, కమలమ్మ తదితరులు పాల్గొన్నరు.

## ఆధ్యాత్మికతతోనే ప్రశాంతత

**-డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే**





**నందికొట్కూరు. అక్టోబర్ 25 . (నంది పత్రిక ):**ఆధ్యాత్మిక చింతన ప్రతి మానవుడికి అవసరమని, ఆధ్యాత్మిక చింతనతోనే ప్రతి మానవుడికి శాంతి సుస్థిరతలు చేకూరుతాయని సమాజం శాంతి సౌభాగ్యాలతో విరజిల్లుతుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీ నుండి 5వ తేదీ వరకు నందికొట్కూరు పట్టణం, కోటవీధిలోని శ్రీ వీరభద్ర భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం నందు జరుగనున్న ధార్మిక సప్తాహానికి సంబంధించిన కరపత్రాలను వారు స్థానిక ధార్మిక సంస్థల ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఇటువంటి కార్యక్రమాలు సమాజం ఎంత ఉపయోగించుకుంటే అంత ప్రయోజనకరమని అన్నారు. ధార్మిక సప్తాహంలో భాగంగా 30వ తేదీ డి. జగదీశ్, ఇస్కాన్ ధర్మ ప్రచారకులు కీర్తి రాజదాస్, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ తొగట సురేశ్ బాబు, విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు జి వేంకట రమణయ్య తదితరులతో కార్తిక మాస విశిష్టతపై ధార్మిక ప్రవచనాలు, ప్రతిరోజు శివస్తోత్ర, నామ పారాయణం, నవంబర్ 2వ తేదీ ఆదివారం సాయంత్రం జ్వాలాతోరణం, 5వ తేదీ సాయంత్రం సహస్ర కార్తిక దీపోత్సవం ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వీరభద్ర, భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ ఆధ్యక్షులు సాపూరు శంకరప్ప, స్కాలర్స్ పాఠశాల కరస్పాండెంట్ కాళ్ళూరి శివప్రసాద్, సాయిరాం విద్యాసంస్థల అధినేత పల్లా సుధాకర్ రెడ్డి, ఉమ్మడి కర్నూలు జిల్లా విశ్రాంత వైద్యాధికారి మోక్షేశ్వరుడు, ఆలయ అర్చకులు చంద్రశేఖరయ్య, ధర్మప్రచారమండలి సభ్యులు అల్లె శివశంకర్ రెడ్డి పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ సీపీ ప్రజా ఉద్యమం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**-జడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డి**



**కొత్తపల్లి - నంది పత్రిక :** ఈనెల 28వ తేదీన నందికొట్కూరు పట్టణంలో జరిగే వైఎస్ఆర్ సీపీ ప్రజా ఉద్యమం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జడ్పిటిసి సోమల సుధాకర్ రెడ్డి, వైఎస్ఆర్ సీపీ మండల కన్వీనర్ కె. సుధాకర్ రెడ్డి లు పిలుపునిచ్చారు. శనివారం కేంద్రంలో వైయస్సార్సీపీ శ్రేణులతో కలిసి వైఎస్ ఆర్ సి పి ప్రజా ఉద్యమం క్రమం పోస్టర్లను, పాంప్లేట్లను విడుదల చేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రైవేటీకరణకు పూనుకోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. కళాశాలల ప్రైవేటీకరణతో వైద్య విద్య చేయాలనుకునే పేద విద్యార్థుల భవిష్యత్తు భంగమై, వైద్య విద్యకు దూరమవుతారన్నారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఈనెల 28వ తేదీన నందికొట్కూరు పట్టణంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశానుసారం వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ధారా సుధీర్ ల ఆధ్వర్యంలో నిర్వహించే వైఎస్ఆర్సిపి ప్రజా ఉద్యమం కార్యక్రమాన్ని అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచులు మారెన్న, బాల ఎల్లయ్య, ఎంపీటీసీ బాలరాజు, నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ప్రచార కమిటీ అధ్యక్షుడు రహంతుల్లా, క్రిస్టియన్, మైనారిటీ మండల అధ్యక్షుడు పరశురాముడు, మాజీ వైస్ ఎంపీపీ మహబూబ్ బాషా, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు నారాయణరెడ్డి, బాబు రెడ్డి, ఉస్మాన్ భాష, రవీంద్రారెడ్డి, సి. శ్రీనివాసులు యాదవ్, రామలింగారెడ్డి, నాగార్జున రెడ్డి, జయన్న, సోమల రవీంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పి యమ్ విశ్వకర్మ పథకాల పంపిణి వేల్పులగోపాల్



**కర్నూలు నంది పత్రిక......** కర్నూలు జిల్లా వేల్పులగోపాల్ మాట్లాడుతూ కోడుమూరు అసెంబ్లీ రూరల్ మండలం బిజెపి కార్యాలయం నందు భారత ప్రధాని నరేంద్రమోడీ యన్ డి ఏ కూటమి చంద్రబాబునాయుడు పవన్ కళ్యాణ్ ప్రభుత్వం అందించే పతకాలలో భాగంగా 38 ,39 ,40 వార్డులకు సంబందించిన పి యమ్ విశ్వకర్మ యోజన పథకం యొక్క లబ్ధిదారులకు యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు సునిల్ రాష్ట్ర నాయకులు చంద్రమోలి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు కనుక కూటమి ప్రభుత్వం అందించే ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని కుటుంబాలు అభివ ృద్ధి పదంలోపయనించాలని అన్నారు బిజెపి కోడుమూరు అసెంబ్లీ రూరల్ మండల అధ్యక్షులు బెస్తఈరన్న ,మంజునాథ్ ,తిరుమలేష్ ,అదినారాయణ, శివ, వెంకటేష్ ,తదితర లబ్ధిదారులకు పంపిణి చేశారు.

## భవాని మాల దుస్తులు పంపిణీ

**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 25 . (నంది పత్రిక ):**చింతలపల్లె వాసు ఆధ్వర్యంలో కోటపాడు గ్రామానికి చెందిన పెద్దన్న,సుబ్బరాయుడు. వెంకటేశ్వర్లు,నరసింహ,శ్రీనివాసులు. లక్ష్మీ నరసింహ,నాగేంద్ర. పుల్లన్న భవాని మాల దుస్తులు ఇవ్వడం జరిగినది .ఇచ్చిన దాతలు డా. కే భార్గవ్ వర్ధన్ రెడ్డి ఎంబీబీఎస్, యురొలొజి ( 5 గురికి )మరియు ప్రసాద్ ( బంగారు పని 3 గురికి ) ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో డాక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దేశభక్తి దైవభక్తి కలిగి ఉండాలని తెలిపారు. గోరంత సాయం కొండంత ధైర్యం అన్నారు.



## వైసీపీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ ప్రక్రియ



**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 25 . (నంది పత్రిక ):**నంద్యాలలో వైసీపీ లీగల్ సెల్ న్యాయవాదుల ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందరరేగా జిల్లా అధ్యక్షులు రామసుబ్బయ్య, పట్టణ అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ కు 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను తీసుకొస్తే,టిడిపి నాయకులు ఎలాంటి మెడికల్ కాలేజీలను నిర్మించలేదని చెప్పడం హాస్యాస్పదమన్నారు. టిడిపి నాయకులు పిపిపి పద్ధతి ద్వారా మెడికల్ కాలేజీలను నిర్మిస్తామని అబద్ధపు ప్రచారాలను చేసుకుంటున్నారన్నారు. మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తే ఒక్కో మెడికల్ సీటు కోట్లల్లో పెట్టి కొనాల్సి వస్తుందని, పేద విద్యార్థుల భవిష్యత్తు నాశనమవుతుందని తెలిపారు. ప్రజలు ఉద్యమించి మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ఆపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైసిపి లీగల్ సెల్ జనరల్ సెక్రటరీ శ్రీనివాసులు, పట్టణ ఉపాధ్యక్షులు అశోక్ రెడ్డి, వివేకానంద రెడ్డి, రామాంజనేయులు, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ యూనివర్సిటీ ని ప్రక్షాళన చేయాలి.

**అభివృద్ధికి ఆమడ దూరంలో యూనివర్సిటీ**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. శరత్ కుమార్**

కర్నూలు నంది పత్రిక...... రాయలసీమ యూనివర్సిటీ ని ప్రక్షాళన చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.శరత్ కుమార్ అన్నారు. శనివారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ విజయభాస్కర్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమ యూనివర్సిటీ అభివ ృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని అన్నారు. యూనివర్సిటీకి సకాలంలో నిధులు అందక వెనుకబాటుతనానికి గురైందని అన్నారు.యూనివర్సిటీ ఏర్పడి సంవత్సరాలు గడిచిన నేటికి అభివ ృద్ధికి నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. యూనివర్సిటీలో రోజురోజుకు అవినీతి,అక్రమాలు పెరిగిపోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. యూనివర్సిటీలో ఏమాత్రం పని లేకున్నా, వర్క్ లోడ్ పేరుతో అనేక అక్రమ నియామకాలు జరిగాయని అన్నారు. అంతేకాకుండా వందల ఎకరాలు యూనివర్సిటీ భూములు ఉంటే, వాటిని ఇతర ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమించుకొని, అక్రమ కట్టడాలు కొనసాగించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా గతంలో యూనివర్సిటీలో అనేక అవినీతి అక్రమాలు జరిగాయని వాటిని అధికారులు యూనివర్సిటీ అధికారులు ఘోరంగా విఫలమయ్యారని అన్నారు. నిబంధనల ప్రకారం ఈసీ మీటింగ్ జరిగిన అంశాలను చేసిన తీర్మానాలను బహిర్గతం చేయాలనే నిబంధన ఉన్నప్పటికీ కూడా ప్రస్తుతం యూనివర్సిటీ అధికారులు ఏ మాత్రం కూడా వాటిని బహిర్గతం చేయకుండా, రహస్యాలను బయటికి తెలుపకుండా రహస్యంగా దాచడం వెనుక ఉన్న అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. గతంలో పలుమార్లు యూనివర్సిటీ సమస్యలపై వర్సిటీ అధికారులకు ఫిర్యాదులు చేసిన, విన్నపించిన, ఏమాత్రం కూడా చలనం లేదని విమర్శించారు. కావున తక్షణమే రాష్ట్ర ఉన్నత విద్యా మండలి అధికారులు స్పందించి యూనివర్సిటీ అభివ ృద్ధికి అధిక నిధులు కేటాయించాలని, యూనివర్సిటీలో జరిగిన అవినీతి అక్రమాల పై సమగ్ర విచారణ జరిపించి,



అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని, యూనివర్సిటీలో జరిగిన అక్రమ నియామకాలను రద్దు చేయాలని లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనలు కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. ఈ నది పత్రాన్ని సమర్పించిన వారిలో ఏఐఎస్ఎఫ్ యూనివర్సిటీ నాయకులు ఈశ్వర్,ప్రశాంత్, రమేష్, తదితరులు ఉన్నారు.

## కర్నూలు చిన్న టేకూరు వద్ద జరిగిన బస్సు ప్రమాదం పై పోలీసుల దర్యాప్తు ...



కర్నూలు నంది పత్రిక.....శుక్రవారం జరిగిన బస్సు ప్రమాద ఘటన దర్యాప్తులో భాగంగా బైక్ నడుపుతూ చనిపోయినటువంటి శివశంకర్ తో పాటు ఉన్న వెనుకాల కూర్చున్న వ్యక్తి ఎర్రి స్వామిఏ నాని గా గుర్తించాము. అతన్ని మేము పలు కోణాల్లో విచారించాము. ఎర్రిస్వామి మరియు బైక్ నడుపుతున్న శివశంకర్ ఇద్దరు కలిసి లక్ష్మీపురం గ్రామం నుండి అర్ధరాత్రి దాటిన తర్వాత సుమారు 2 గంటల కు బయలు దేరారు. ఎర్రిస్వామి ని వదలడానికి తుగ్గలికి బయలు దేరాడు. ఎర్రిస్వామిని వదలడానికి వెళ్ళిన పల్సర్ బైక్ మార్గం మధ్యంలో కియా షోరూం దగ్గర గల హెచ్పి పెట్రోల్ బంక్ వద్ద సుమారు అర్ధరాత్రి దాటిన తర్వాత 2.24 గంటలకు రూ. 300 పెట్రోల్ పట్టించుకుని బయలు దేరాడు.బయలు దేరిన కొద్ది సేపటికి చిన్నటేకూరు సమీపంలో శివశంకర్ బైక్ నడుపుతూ స్కిడ్ అయి రోడ్డు కు కుడి ప్రక్కన ఉన్న డివైడర్ ను ఢీ కొట్టాడు .బైక్ నడుపుతున్న శివశంకర్ అక్కడికక్కడే మ ృతి చెందాడు. వెనుకాల ఉన్న ఎర్రిస్వామి ఏ నాని చిన్న గాయాలతో బయట పడ్డాడు. ప్రమాద ఘటన స్థలం దగ్గర రోడ్డు మధ్యలో నుండి శివశంకర్ ను ఎర్రిస్వామి బయటికి లాగి శ్వాస చూడగా చనిపోయాడని అతను నిర్ధార్ధించుకునే లోపే రోడ్డు పై పడి ఉన్న బైక్ ను తీద్దామనుకునే సమయంలో అంతలోనే బైక్ ను బస్సు వచ్చి ఢీ కొట్టి కొద్ది దూరం ఈడ్చుకెళ్ళింది.బస్సు క్రింద మంటలు రావడంతో అక్కడి నుండి ఎర్రిస్వామి ఏ నాని బయపడి తన స్వంత ఊరైనా తుగ్గలి కి బయలు దేరి వెళ్ళిపోయాడు. ఈ ప్రమాద విషయం పై ఉలిందకొండ పోలీసులు కేసు నమోదు చేస్తున్నారు . తదుపరి విచారణ దర్యాప్తును కొనసాగిస్తున్నామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ వెల్లడించారు.

## సమస్యలు పరిష్కరించాలని మునిసిపల్ కార్మికుల బైకు ర్యాలీ



కర్నూలు నంది పత్రిక..... మునిసిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఏ. ఐ. టి. యు. సి. అనుబంధ ఏ. పి. మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా కర్నూలు నగరపాలక సంస్థ పారిశుద్ధ్య కార్మికులు ఏ. ఐ. టి. యు. సి. కార్మిక సంఘం ఆధ్వర్యంలో బైకు ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని ఏ. ఐ. టి. యు. సి. జిల్లా కార్యదర్శి ఎస్. మునెప్ప ఏ. ఐ. టి. యు. సి. జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ స్థానిక ఏ. ఐ. టి. యు. సి. కార్యాలయం ధర్మపేట నుండి మొదలుకొని వై. యస్. రాజశేఖరరెడ్డి సర్కిల్, పాత కంట్రోల్ రూం, కొండారెడ్డి బురుజు, పెద్దపార్కు, రాజవిహార్ సెంటర్, మౌర్య హోటల్ మీదుగా ఏ. ఐ. టి. యు. సి. జిల్లా కార్యాలయం వరకు సాగింది. ఈ సందర్భంగా బైకు ర్యాలీని ఉద్దేశించి ఎస్. మునెప్ప మాట్లాడుతూ 2023సంవత్సరంలో సమ్మె సందర్భంగా మునిసిపల్ ఉద్యోగులు, కార్మికులకు రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం మునిసిపల్ కార్మికులకు, ఇంజనీరింగ్ ఉద్యోగులకు కనీసవేతనం 26 వేల రూపాయలు చెల్లించాలన్నారు. 11.వ. పి. ఆర్. సి.బకాయిలను వెంటనే చెల్లించాలని, 12.వ. పి. ఆర్. ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. మధ్యంతరభ ృతిని 30శాతం చెల్లించాలని కోరారు. కార్మికుల, ఉద్యోగుల పిల్లలకు కారుణ్య నియామకాలను అమలు చేయాలని అన్నారు. కూటమి ప్రభుత్వం మున్సిపాలిటీల నందు పనులను ప్రైవేటుగా అప్పగించడాన్ని నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ. ఐ. టి. యు. సి. నగర ఉపప్రధాన కార్యదర్శి టి. రామాంజనేయులు, ఏ. పి. మునిసిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పులగం మద్దిలేటి, మునిసిపల్ నాయకులు యం. బాబూలాల్, నాగశేషులు, వి. స్వాములు, సాయీ, కార్మికులు యన్. భాస్కర్, కె. చిన్ననాగశేషులు, ఎస్. తిమ్మప్ప, ఏ. నాగన్న, శివయ్య, జయరామిరెడ్డి, యం. వెంకటేశ్వర్లు, రవి తదితరులు పాల్గొన్నారు.

# "మంతా తుఫాన్" ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సన్నద్ధంగా ఉండాలి





**రానున్న మూడు రోజులు జిల్లాలో భారీ వర్షాలు.**
**తీరం దాటే సమయంలో గంటకు 90 - 100 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది**
**జిల్లాలో ఎక్కడ కూడా ఏ ఒక్క ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి.**
**తుఫాన్ తీరం దాటే వరకు అత్యవసర పరిస్థితులలో మాత్రమే ప్రయాణాలు చేయాలి**
**జిల్లా అధికారులకు, సిబ్బంది సెలవులు రద్దు, 24/7 అధికారులు అందుబాటులో ఉండాలి.**
**జిల్లా కలెక్టరేట్, రెవిన్యూ డివిజనల్ కార్యాలయాలలో కంట్రోల్ రూములు ఏర్పాటు.**
**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

బీమవరం చీఫ్ బ్యూరో పత్రిక అక్టోబర్ 25 నంది పత్రిక కలెక్టరేట్ వీడియో కానారేన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి "మంతా తుఫాన్ " ప్రభావాన్ని జిల్లా యంత్రాంగం సమర్థవంతం ఎదురుకునేందుకు ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ముందస్తు సన్నాహక చర్యలపై రెవిన్యూ డివిజనల్ అధికారులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ "మంతా తుఫాన్ " కారణంగా ఈనెల 26 నుండి 29 వరకు జిల్లాలో భారీగా వర్షాలు కురియనున్న ద ృష్ట్యా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. 28వ తేదీ సాయంత్రం కాకినాడ సమీపంలో తీరం దాటి అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలియజేసింది అన్నారు. దీని ప్రభావంతో తీరం దాటే సమయంలో సుమారు గంటకు 90 నుండి 100 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎక్కడ ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ యంత్రాంగం యావత్తు మంతా తుఫాన్ తీరం దాటే వరకు అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాల కారణంగా జలమయమయ్యే లోతట్టు ప్రాంతాలలోని ప్రజలను అవసరం మేరకు ముందుగానే పునరావాస కేంద్రాలకు తరలించేందుకు ఏర్పాటు చేయాలన్నారు. తుఫాను ద ృష్ట్యా ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు సెలవులో ఉన్న డాక్టర్లు సెలవులు రద్దు చేసుకొని రేపటి నుండి విధులకు హాజరు కావాలన్నారు. నెలలు నిండిన గర్భిణీ స్త్రీలను, వ ృద్ధులను గుర్తించి ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశించారు. పునరావాస కేంద్రాల వద్ద అత్యవసరమైన మందులు, సిబ్బందిని ఉంచాలన్నారు. తుఫాను ప్రభావిత ప్రాంతాలలో రాబోయే వారం రోజులకు సరిపడా నిత్యవసర వస్తువులను ఆయా ప్రాంతాలలో సిద్ధం చేసి ఉంచాలన్నారు. తుపాను కారణంగా మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లకుండా వారికి అవగాహన కలిగించాలని మత్స్య శాఖ అధికారులు ఆదేశించారు. ఇప్పటికే వేటకు వెళ్లిన మత్స్యకారులను తిరిగి ఒడ్డుకు వచ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా జిల్లాలో ఉప విద్యుత్ కేంద్రాల వద్ద ముందస్తుగా జనరేటర్లు, డీజిల్ సిద్ధంగా ఉంచుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. శిథిలావస్థలో ఉన్న భవనాల నుండి ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి వారికి అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులు ముందస్తుగా బలహీనంగా ఉన్న కాలువ గట్లు, నదీ పరివాహక ప్రాంతం గట్లను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. అవసరమైన ఇసుక బస్తాలు, సరుగుడు బాదులు సిద్ధంగా ఉంచాలన్నారు. ఈదురు గాలులు మూలంగా రోడ్లపై చెట్లు పడిపోతే సత్వరమే వాటిని తొలగించి రవాణాకు ఇబ్బంది లేకుండా చూసేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలు పారిశుద్ధ్య నిర్వహణ పక్కగా నిర్వహించాలని, త్రాగునీటి పైప్ లైన్ లు లీకేజ్ కారణంగా కలుషితం కాకుండా మర్మత్తులు చేపట్టాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. అగ్నిమాపక శాఖ బోట్లు, లైఫ్ జాకెట్లు, నిల్వ ఉన్న నీటిని తోడేందుకు మోటార్ ఇంజన్లను, ట్రీ కటింగ్ మిషన్స్ ను, సిద్ధంగా ఉంచాలన్నారు. అధిక వర్షాల కారణంగా పంట నష్టం జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులు అవగాహన పరచాలని వ్యవసాయ శాఖ అధికారులు ఆదేశించారు. అధిక వర్షాల కారణంగా లంక గ్రామాలలో పశువుల దానాకు ఇబ్బంది లేకుండా రైతులు పశుగ్రాసాన్ని నిల్వ చేసుకునేలా వారికి తెలియజేయాలని పశుసంవర్ధక శాఖ అధికారులకు సూచించారు. భారీ వర్షాల వల్ల నీరు సాఫీగా ప్రవహించేందుకు వీలుగా డ్రైనేజీలను శుభ్రపరిచేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. అత్యవసరమైన సమయంలో ప్రజలను సురక్షిత ప్రాంతాల తరలించేందుకు ఆర్టీసీ బస్సులను సిద్ధంగా ఉంచాలని ఆర్టీసీ అధికారులు ఆదేశించారు. అధిక వర్షాలు, ఈదురుగాల వల్ల విద్యుత్తు తీగలు తెగిపోవడం జరుగుతుందని విధుల నిర్వహణలో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. తుఫాను కారణంగా వాతావరణ శాఖ రానున్న మూడు రోజులలో భారీ వర్షాల హెచ్చరికల చేసిన నేపథ్యంలో ప్రజలు, అధికార యంత్రాంగం అప్రమత్తతతో పూర్తి సన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. తొలుత వివిధ శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ తుఫాను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి తీసుకోవలసిన చర్యలపై అధికారులతో సమీక్షించారు. ఈ గూగుల్ మీట్లో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు, డిసిహెచ్ఎస్ డాక్టర్ పి.సూర్యనారాయణ, డిఎంహెచ్వో డాక్టర్ జి గీతా బాయ్, ఆర్డబ్ల్యూఎస్ అధికారి శ్రీనివాసరావు, డిపిఓ ఎం.రామ్నాథ్ రెడ్డి, జిల్లా ఆర్ అండ్ బి అధికారి శ్రీనివాసరావు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి బి.శ్రీనివాసరావు,జిల్లాలోని రెవెన్యూ డివిజన్ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి-వైసిపి




పాములపాడు అక్టోబర్ 25 (నంది పత్రిక)-: వైద్య కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఈనెల 28వ తేదీన నందికొట్కూరు పట్టణంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశానుసారం వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ధారా సుధీర్ ల ఆధ్వర్యంలో నిర్వహించే వైఎస్ఆర్ పార్టీ ప్రజా ఉద్యమం లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు శనివారం మండల కేంద్రమైన పాములపాడులో వైఎస్ఆర్ పార్టీ ప్రజా ఉద్యమం పోస్టర్లను విడుదల చేశారుఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు నాగరాజు శివ మూర్తి జావలి తదితర వైసిపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి ప్రజా ఉద్యమం

జూపాడు బంగ్లాఅక్టోబర్ 25( నంది పత్రిక ) వైయస్సార్సీపి పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, వైసీపీ నియోజవర్గ సమన్వయకర్త డాక్టర్ సుధీర్ దారా ఆదేశాల మేరకు ఈనెల 28న ప్రభుత్వం మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ధర్నా కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని వైస్ ఎంపీపీ క ృషా?రెడ్డి తెలిపారు. శనివారం జూపాడుబంగ్లా మండలంలోని సంత మార్కెట్లో వైఎస్ఆర్ విగ్రహం వద్ద ప్రజా ఆరోగ్య హక్కులను కాపాడేందుకు వైఎస్ఆర్సిపి ఈ పోరాటాన్ని జూపాడుబంగ్లా మండలంలో ఈనెల 28 తేదీన నిర్వహిస్తున్న ప్రజా ర్యాలీకి సంబంధించి పోస్టర్లను వైఎస్ఆర్సిపి నాయకులు ఆవిష్కరించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో విద్యను పేద మధ్యతరగతి విద్యార్థులకు దూరం చేయడానికి చేసే కుటిలా ప్రయత్నమే ప్రైవేటీకరణ అని ఈ నిర?యాని కూటమి ప్రభుత్వం నిర్మించుకోవాలని జడ్పిటిసి పోచజగదీశ్వర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. అదేవిధంగా నందికొట్కూరు పట్టణంలో 28న చేపట్టే ధర్నా కార్యక్రమానికి కార్యకర్తలు విద్యార్థులు పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుమలేశ్వర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి పి.లింగాపురం గ్రామ సర్పంచ్ కేశవరెడ్డి నాగార్జున రెడ్డి, జిల్లా ప్రచార కమిటీ విభాగం కోకిల రమణారెడ్డి, నాని రెడ్డి, నందికొట్కూర్ బీసీ సెల్ అధ్యక్షుడు విజయ్ కుమార్, మాజీ సర్పంచ్ పోతలపాడు వేణుగోపాల్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు చిన్న మల్లయ్య, మండల సోషల్ మీడియా కన్వీనర్ మాధవరం కళ్యాణ్, దినేష్, రామక ృష్ణ మజీద్, ఖాన్, సురేష్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# రుద్రవరంలో భారీ వర్షాలకు పంట నష్టం

### ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి - గంధం రాఘవరెడ్డి డిమాండ్

రుద్రవరం ప్రతినిధి అక్టోబర్ 25 (నంది పత్రిక): మండలంలో కురుస్తున్న భారీ వర్షాలకు పంటలు నష్టపోయి, గిట్టుబాటు ధర లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ కమిటీ మాజీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన రుద్రవరం సమీపంలో రైతులు రోడ్లపై ఆరబెట్టిన మొక్కజొన్న పంటలను పరిశీలించి మాట్లాడారు. పెట్టుబడులు కూడా రాక మండలంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రైతులు పండించిన మొక్కజొన్న, వరి పంటలు తీవ్రంగా నష్టపోతున్నాయన్నారు. రైతులు ఎకరానికి రూ. 25 వేల నుంచి రూ. 30 వేల వరకు పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేశారని, కానీ ప్రస్తుతం కురిసిన వర్షాల వల్ల పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మొక్కజొన్న పంటలను ప్రైవేటు వ్యాపారులు క్వింటాలుకు కేవలం రూ. 1600 మాత్రమే అడుగుతున్నారని, దీంతో పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగి రాక రైతులు భారీగా నష్టపోతున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా మొక్కజొన్న పంటకు రూ. 2400 మద్దతు ధరను ప్రకటించిందని రాఘవరెడ్డి గుర్తు చేశారు. అయితే, ఇప్పటివరకు ఇచ్చిన హామీ ప్రకారం మద్దతు ధరతో మొక్కజొన్న పంటను కొనుగోలు చేయలేదని విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, ప్రకటించిన మద్దతు ధరతో మొక్కజొన్న పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే, ప్రస్తుతం కురిసిన వర్షాల కారణంగా కోతదశలో ఉన్న వరి పంట కూడా నేలకు ఒరిగిందని, ఆ వరి పంటను కూడా ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేయాలని కోరారు. దెబ్బతిన్న పంటలకు తక్షణమే నష్టపరిహారం ప్రకటించి రైతులను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



# "అనస్థీషియాలో అల్ట్రాసౌండ్ ఆధునిక స్కిల్స్ పై అప్ డేషన్"...






**"కె.యం.సి అనస్థీషియా విభాగం ఆధ్వర్యంలో పోకస్ ప్లస్ 2025 హాండ్స్ ఆన్ ట్రైనింగ్"...**

**"వైద్యులు తమ నైపుణ్యాలను నిరంతరం ఆధునికరించుకోవాలి"... అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కర్నూల్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కె. చిట్టి నరసమ్మ.**

కర్నూలు నంది పత్రిక.....వైద్యులు ఆధునిక ఆవిష్కరణలను అందిపుచ్చుకొని తమ నైపుణ్యాలను ఎప్పటికప్పుడుమెరుగుపరుచుకోవాలని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కర్నూల్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కె చిట్టి నరసమ్మ అన్నారు. శనివారం కర్నూల్ మెడికల్ కాలేజ్ యందలి మోర్టాన్ స్కిల్ ల్యాబ్ యందు అనస్థీషియాలజి, కర్నూల్ సొసైటీ ఆఫ్ అనస్థీషియాలజి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల హాండ్స్ ఆన్ ట్రైనింగ్ "పోకస్ ప్లస్ 2025 ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి వైద్యుడు నిత్య విద్యార్థి అని వైద్యరంగంలో జరుగుతున్న నూతన ఆవిష్కరణ ఎప్పటికప్పుడు అందిపుచ్చుకోవడం ద్వారా మరింత మెరుగుగా కచ్చితత్వంతో రోగులకు వైద్య సేవలు అందించవచ్చునని ఆమె అన్నారు. అడిషనల్ డి.యం.ఈ %౦% సర్జజన వైద్యశాల సూపరిటెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వైద్య రంగంలో అనస్థీషియా విభాగపు ప్రాధాన్యత వెలకట్టలేనిది అని ప్రతి సర్జరీ అనస్థీషియా వైద్యుల సహకారం తోనే జరుగుతుంది అని అన్నారు. అల్ట్రా సౌండ్ సహకారంతో ఖచ్చితమైన ప్రదేశంలో రోగికి మొత్తు అందించడం ద్వారా సురక్షితమైన సర్జరీకి మార్గం ఏర్పడుతుంది అని అన్నారు. ఈ రెండు రోజుల హాండ్స్ ఆన్ శిక్షణలో లంగ్ %౦% ఎయిర్ వే యు.ఎస్.జి , ఫ్లూయిడ్ రెస్పాన్సివ్నెస్,అప్పర్ లోయర్ లింబ్స్, ట్రన్కాల్ బ్లాక్స్, టి.టి.ఇ మొదలగు అంశాలపై రెండు తెలుగు రాష్ట్రాల నుండి వచ్చిన అనస్థీషియా వైదులకి నిపుణులు శిక్షణ ఇచ్చి వారిచే చేయించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో అనస్థీషి యా విభాగపు అధిపతి,చైర్మన్ డా. విశాల, వైస్ చైర్మన్ డాక్టర్ రామ్ శివ నాయక్, సెక్రటరీ జయదేవ్ రాథోడ్, ఏపీ.యం.సి అబ్జర్వర్ ఫార్మకాలజి విభాగాధిపతి డాక్టర్ రాజేష్, కర్నూల్ సొసైటీ ఆఫ్ అనస్థీషియా ప్రెసిడెంట్ డా.సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## లోకక్షేమం కోసం నవ చండి సహిత రుద్రయాగం

### - కొలనుభారతీదేవిని దర్శించుకున్న అరుణాచల అన్నపూర్ణ ఆశ్రమ పీఠాధిపతి శిష్యుడు



కొత్తపల్లి - నంది పత్రిక : లోకక్షేమం కోసం కొలను భారతి క్షేత్రంలో నవ చండీ సహిత రుద్ర యాగం చేయ తల పెట్టినట్లు అరుణాచల అన్నపూర్ణ ఆశ్రమ పీఠాధిపతి శివానందలహరి శిష్యుడు నాగేంద్ర స్వామి అన్నారు. శనివారం కొలను భారతీదేవి ఆలయంలో సరస్వతీ దేవి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లోక క్షేమం కోసం అరుణాచల అన్నపూర్ణ ఆశ్రమం ఆధ్వర్యంలో నవంబర్ నెల 23, 24, 25, 26 తేదీలలో నవ చండీ సహిత రుద్రయాగం చేయనున్నట్లు తెలిపారు. భక్తాదులు ఈ యాగంలో పాల్గొని కొలను భారతీదేవి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## ఈ నెల 27,28 వ తేదీలలో పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ లకు సెలవు జిల్లా ఇంచార్జి కలెక్టర్



వైయస్సార్ కడప జిల్లా చీఫ్ బ్యూరో అక్టోబర్ 25 నంది పత్రిక ""మొందా"తుపాను నేపథ్యంలో ముందస్తు చర్యలలో భాగంగా జిల్లా లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, మరియు అంగన్వాడీ కేంద్రాలకు ఈ నెల 27,28 వ తేదీలలో (సోమవారం %౦%మంగళ వారం)సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు

## రూ 258 కోట్లతో 350 మైనర్ ఇరిగేషన్ చెరువుల పనులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి గ్రీన్ సిగ్నల్ రాగానే యుద్ధ ప్రాతిపదికన పనులకు శ్రీకారం చుట్టాలి.



**జిల్లాలో 1513 చెరువులు పటిష్టతపై క్షేత్రస్థాయిలో పరిశీలించి పూర్తిస్థాయి నివేదిక సమర్పించాలి. ముందస్తుగా అవసరం అనుకున్న చోట ఇసుక బస్తాలు తగ్గినన్ని నిల్వలు పెట్టుకోవాలి.**

**జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...**



ఏలూరు, చీఫ్ బ్యూరో అక్టోబరు 25: నంది పత్రిక జిల్లా కలెక్టరేటు జిల్లా కలెక్టరు ఛాంబర్లో శనివారం జిల్లా నీటిపారుదల శాఖ అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. జిల్లాలో రూ 258 కోట్ల రూపాయలతో 350 మైనర్ ఇరిగేషన్ చెరువులు మరమ్మత్తులు, పునరుద్ధరణ , పునర్నిర్మాణం (%===%) పనులకు సంబంధించి ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వం నుండి అనుమతులు రాగానే యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టటంపై సంబంధిత అధికారులతో సుదీర్ఘంగా జిల్లా కలెక్టరు సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో 350 చెరువులకు మరమ్మత్తులు, పునరుద్ధరణ, పునర్నిర్మాణాలు పనులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించిన ప్రతిపాదనలకు అనుమతులు రాగానే యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టుటకు ముందస్తుగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. కురుస్తున్న అధిక వర్షాలను దృష్టిలో పెట్టుకుని జిల్లాలో 1513 చెరువులు పటిష్టతపై క్షేత్రస్థాయిలో పరిశీలించి పూర్తిస్థాయిలో నివేదికను సమర్పించాలని ఆదేశించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిస్థితిని గమనిస్తూ క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ పరిస్థితిని అధ్యయనం చేసుకోవాలన్నారు. చెరువులపట్టు పరిస్థితిని ఒకటికి నాలుగు సార్లు పరిశీలించి, పటిష్టతకు అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ముందస్తుగా అవసరం అనుకున్న చోట ఇసుక బస్తాలు తగ్గినన్ని నిల్వలు పెట్టుకోవాలని, ఒకవేళ ఏదైనా విషయాల్లో అలసత్వం, నిర్లక్ష్యం వహించకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు జిల్లా కలెక్టరు సూచించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ డిప్యూటీ సూపరింటెండు ధనంజయ, డిఇలు పి.గనిరాజు, ధర్మజ్యోతి, అర్జునరావు, సహాయక ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు. .

## మద్యం త్రాగి గ్రామంలో న్యూసెన్స్ చేసిన ఒకవ్యక్తికి జైలు శిక్ష.



సిరివెళ్ల(నంది పత్రిక) శిరివెళ్ల సబ్ ఇన్స్పెక్టర్ గారు నంద్యాల జిల్లా యస్పీ శ్రీ సునీల్ షెరాన్, గారి ఆదేశాలమేరకు, ఆళ్లగడ్డ డీఎస్పీ శ్రీ ప్రమోద్ గారి సూచనలతో, శిరివెళ్ల సర్కిల్ సీఐ దస్తగిరి బాబు గారి ఆధ్వర్యంలో శిరివెళ్ల చిన్న వీరయ్య గారికి అందిన విశ్వసనీయ సమాచారం మేరకు వెంటనే స్పందించి శిరివెళ్ళ పోలీసు లు . శిరివెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో బోయిలకుంట్ల గ్రామానికి చెందిన నాగేశ్వరరావు అనే వ్యక్తి మద్యం సేవించి పబ్లిక్ ప్రదేశంలో న్యూసెన్స్ సృష్టిస్తూ, ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాడు అని అందిన విశ్వసనీయ సమాచారంపై,సిరివెళ్ల పోలీసులు వెంటనే స్పందించి ఆవ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసి, అరెస్ట్ చేసి గౌరవ న్యాయమూర్తి %జేఎఫ్‌సీ --% ఆళ్లగడ్డ గారికి హాజరుపరచగా, గౌరవ న్యాయమూర్తిగారు 14 రోజులు న్యాయ రిమాండ్ విధించారు. పబ్లిక్ ప్రదేశాలలో మద్యం సేవించడం, న్యూసెన్స్ సృష్టించడం, ఇతరులను ఇబ్బందులకు గురిచేయడం వంటి చర్యలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ప్రజలకు హెచ్చరికలు చేయడమైనది. పోలీస్ స్టేషన్, శిరివెళ్ళ

# మోంతా తుఫాను పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**27, 28, 29 తేదీల్లో నంద్యాల జిల్లాకు భారీ వర్షాల హెచ్చరిక**

**కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబర్: 08514-293903**

**మైనర్ ఇరిగేషన్ ట్యాంక్ బండ్‌లను పటిష్టం చేయండి**

**మట్టి మిద్దెల్లో నివసిస్తున్న వారిపై ప్రత్యేక దృష్టి పెట్టండి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



నంద్యాల, నంది పత్రిక జిల్లా బ్యూరో, అక్టోబర్ 25:- బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా మోంతా తుఫాను ఈ నెల 27, 28, 29 తేదీల్లో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా విపత్తు నిర్వహణపై జిల్లా, మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, అదనపు ఎస్పీ యుగంధర్ బాబు, డిఆర్ఓ రాము నాయక్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ మోంతా తుఫాను చెన్నై తీరం వైపు నుండి విశాఖపట్నం దిశగా గంటకు 90%--%110 కి.మీ వేగంతో ఈదర గాలులతో కదులుతున్న నేపథ్యంలో భారీ వర్షాలు, బలమైన గాలులు వీచే అవకాశం ఉందని... అందువల్ల అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలో సుమారు 330 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు ఉన్నాయని, అందులో 200 ట్యాంకులు పూర్తి స్థాయిలో నిండి ఉన్నాయని, వీటి బండ్‌లను బలపరచాలని సంబంధిత మైనర్ ఇరిగేషన్ అధికారులకు కలెక్టర్ సూచించారు. తహశీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు మరియు అన్ని విభాగాల అధికారులు 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అలాగే కలెక్టర్, ఆర్డీఓ, తహశీల్దార్ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నంబర్ 08514%--%293903 ఫోన్ చేసి సమాచారాన్ని ఇవ్వొచ్చన్నారు. జిల్లాలో 21 వాగులు 54 గ్రామాల గుండా ప్రవహిస్తాయని, వాటి వద్ద ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పటిష్ట పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ అన్నారు. అధిక వర్షాల కారణంగా ఎటువంటి ప్రాణ, పశు నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్ని విభాగాల అధికారులును ఆదేశించారు. త్రాగునీటి వనరులు కలుషితం కాకుండా నిరంతరం నీటి నమూనాలు పరీక్షించి, అవసరమైతే ప్రత్యామ్నాయ వనరులు ఏర్పాటు చేయాలని డిపిఓ, డిప్యూటీ సీఈఓలకు సూచించారు. జిల్లాలో ఉన్న 13 సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు సరిపడా నీటిని సరఫరా చేయగలిగేలా సక్రమ పర్యవేక్షణ చేయాలని సూచించారు. వైద్య శాఖ అధికారులు అవసరమైన మందులు, అత్యవసర సామగ్రి సిద్ధంగా ఉంచుకోవాలని, గర్భిణీ స్త్రీలకు తగిన వైద్య సహాయం అందించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. జిల్లాలో సుమారు 22 వేల కుటుంబాలు మట్టి మిద్దెల్లో నివాసం ఉంటున్నందున, వారికి రెవెన్యూ అధికారులు ముందస్తు నోటీసులు అందజేసి అవసరమైతే పునరావాస కేంద్రాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. అలాగే సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులు సురక్షితంగా ఉండేలా ప్రత్యేక గదులు సిద్ధం చేయాలని కలెక్టర్ సంక్షేమ అధికారులను ఆదేశించారు. కుందూ నది, శ్యామ కాలువ పరివాహక ప్రాంతాలైన శ్యామ్ నగర్, దేవనగర్, బీసీ కాలనీ, గోపాల్ నగర్, సుందరయ్య నగర్, విశ్వనగర్, ఎన్జీవో కాలనీ, నూనెపల్లి, సలీంనగర్ ప్రాంతాల్లో సుమారు 600 కుటుంబాలు నీటి ప్రవాహానికి గురయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఇందుకు అవసరమైన పాఠశాలలు, కమ్యూనిటీ హాల్స్, కళ్యాణ మండపాలను పునరావాస కేంద్రాలుగా సిద్ధం చేయాలని ఆర్డీఓకు సూచించారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయడానికి టామ్‌టామ్ ద్వారా సమాచారాన్ని అందించడమే కాక, పోలీసు విభాగం సహకారం తీసుకోవాలని సూచించారు. కోతకు సిద్ధంగా ఉన్న మొక్కజొన్న పంటను వాయిదా వేయాలని, పంట నష్టాన్ని నివారించేందుకు రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖాధికారులను ఆదేశించారు. అలాగే పశువులకు అవసరమైన మందులు, మేత నిల్వలు సిద్ధంగా ఉంచి నష్టం జరగకుండా చూడాలని పశుసంవర్ధక అధికారులను ఆదేశించారు. ప్రజలు వాగులు, వంతెనలు, కాజ్వేలు దాటకుండా అప్రమత్తం చేయాలన్నారు. ఎవరైనా ప్రమాద పరిస్థితుల్లో చిక్కుకున్నట్లయితే వెంటనే కంట్రోల్ రూమ్ 08514%--%293903 నంబరుకు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రజల భద్రత మన ప్రధాన లక్ష్యమని ప్రతి అధికారి తన విభాగానికి సంబంధించిన బాధ్యతలను పూర్తి స్థాయిలో నిర్వర్తించాలని కలెక్టర్ ఆదేశించారు.

## కడప జిల్లాలో ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్ పై ముమ్మరంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టిన ఎక్సైజ్ శాఖ



కడప చీఫ్ బ్యూరో అక్టోబర్ 25నంది పత్రిక రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్ అవగాహన కార్యక్రమంలో భాగంగా కడప జిల్లాలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి , కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కడప ఎం. జయరాజు , జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ ఎస్. రవి కుమార్ , ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కడప కృష్ణ? కుమార్ పాల్గొన్నారు. అనంతరం కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి రెడ్డి చేతులమీదుగా పోస్టర్లను విడుదల చేశారు.డిప్యూటీ కమిషనర్ జయరాజు అనంతరం కొన్ని %రా%4 షాపులను పరిశీలించి, వినియోగదారులకు ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్ ద్వారా ప్రభుత్వ సరఫరాలోని మద్యం నాణ్యతను ఎలా తనిఖీ చేయాలో వివరించారు.ఈ సందర్భంగా అధికారులు ప్రజలకు అవగాహన కల్పిస్తూ, నాణ్యమైన మద్యం వినియోగం కోసం ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్ ను తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు.డిప్యూటీ కమిషనర్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, కడప అనంతరం కొన్ని %రా%4 షాపులను పరిశీలించి, వినియోగదారులకు ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్ ద్వారా ప్రభుత్వ సరఫరాలోని మద్యం నాణ్యతను ఎలా తనిఖీ చేయాలో వివరించారు. ఈ సందర్భంగా అధికారులు ప్రజలకు అవగాహన కల్పిస్తూ, నాణ్యమైన మద్యం వినియోగం కోసం ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్ ను తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు.



## గుడ్ బై ఆస్ట్రేలియా... రోహిత్ శర్మ ఎమోషనల్ కామెంట్స్

ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న భారత క్రికెట్ జట్టు చివరి వన్డేలో అద్భుత విజయాన్ని అందుకుంది. సిడ్నీ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో రోహిత్ శర్మ (121 నాటౌట్) అజేయ శతకంతో చెలరేగగా, విరాట్ కోహ్లీ (74 నాటౌట్) అద్భుత అర్ధశతకంతో రాణించారు. వీరిద్దరి భాగస్వామ్యంతో జట్టు నిర్దేశించిన 237 పరుగుల లక్ష్యాన్ని భారత్ సునాయాసంగా ఛేదించింది. అయితే, ఈ గెలుపు ఆనందం కంటే మ్యాచ్ అనంతరం రోహిత్ శర్మ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు క్రికెట్ ప్రపంచంలో ప్రధాన చర్చనీయాంశంగా మారాయి. ఈ పర్యటనే బహుశా తమకు ఆస్ట్రేలియాలో చివరిది కావచ్చని రోహిత్ సంకేతాలిచ్చాడు. మ్యాచ్ ముగిశాక మాజీ క్రికెటర్లు ఆడమ్ గిల్‌క్రిస్ట్, రవి శాస్త్రితో మాట్లాడుతూ, "నేను, విరాట్ మళ్లీ ఆస్ట్రేలియా పర్యటనకు వస్తామో లేదో తెలియదు" అంటూ వ్యాఖ్యానించి అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఈ మాటలతో తనతో పాటు విరాట్ కోహ్లీ కెరీర్ ముగింపు దశలో ఉందని పరోక్షంగా సూచించాడు. ఆస్ట్రేలియాలో ఆడటంపై రోహిత్ భావోద్వేగంగా మాట్లాడాడు. "2008లో ఇదే సిడ్నీలో హాఫ్ సెంచరీతో మ్యాచ్ గెలిపించడం నాకు మధురమైన జ్ఞాపకం. ఆస్ట్రేలియాలో ఆడటాన్ని నేను ఎంతో ఆస్వాదించాను. ఇక్కడ మాకు మంచి, చెడు జ్ఞాపకాలు రెండూ ఉన్నాయి.

## పోరుమామిళ్లలో భారీ వర్షాలపై పోలీస్ హెచ్చరిక ప్రజలకు సురక్షిత ఉండమని విజ్ఞప్తి



**పోరుమామిళ్ల, అక్టోబర్ 25 (నంది పత్రిక):** గత కొన్ని రోజులుగా కురుస్తున్న నిరంతర వర్షాల కారణంగా పాత ఇళ్లు, మట్టి మిద్దెలు కూలే ప్రమాదం ఉంది. అందువల్ల, అలాంటి ఇళ్లలో నివసిస్తున్న ప్రజలు తక్షణమే ఖాళీ చేసి, సురక్షిత ప్రదేశాల్లో ఉండాలని పోరుమామిళ్ల పోలీస్ అధికారి ఎస్.ఐ. ఆర్.వి. కొండా రెడ్డి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా, తడి చేతులు లేదా తడి బట్టలతో కరెంటు ఆన్/ఆఫ్ చేయడం, వంకలు, వాగులు దాటేటప్పుడు జాగ్రత్తలు తీసుకోకపోవడం ప్రమాదకరం అని చెప్పారు. ఏవైనా సహాయం కోసం, ప్రజలు ఈ నంబర్ 9121100631 కు ఫోన్ చేయవచ్చని పోలీసులు సూచించారు.

## రోడ్డుపై వెళ్లలేము... మురుగులో నడవలేము ...!





**జూపాడుబంగ్లా అక్టోబర్ 25 ( నంది పత్రిక )**మండల కేంద్రంలోని నీలుపల్లె పేటలో ఎస్సీ కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. కాలనీలో మురుగు బయటకు వెళ్లడానికి మార్గం లేక ఎక్కడిక్కడ రోడ్డు పైకి వస్తోంది. కుదుస్తున్న వర్షాలతో నీళ్లు పల్లె పేట గ్రామంలోని ఎస్సీ కాలనీ లోని సీసీ రోడ్డుపై వర్షం కురిస్తే చాలు కాలనీవాసులు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. రోజుల తరబడి నీరు ఇళ్ళ ముందు నిలిచిపోవడంతో చిన్నారులు వ ృద్దులు రాకపోకలు సాధించేందుకు వీలు కావడం లేదని చెబుతున్నారు. చర్మ సంబంధ సమస్యలు కూడా వస్తున్నాయని తెలిపారు. నీరంతా వీధిలోనే రోడ్లపైనే నిల్వ ఉండిపోతుంది . గ్రామ సర్పంచ్ కు కాలనీవాసులు తమ సమస్యలు తెలిపిన పట్టించుకోవడంలేదని కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## దైవారాధన మాసంలో దీపారాధన చేస్తే విశేషమైన దైవిక శక్తులు.

### దానదర్మ చారిటబుల్ ట్రస్ట్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు ఏ. నాగ మల్లేశ్వరరెడ్డి.



**శిరివెళ్ల(నంది పత్రిక)** దీపం చీకటిని, అజ్ఞానాన్ని తొలగించి, దైవిక శక్తిని ఆహ్వానించి, ప్రశాంతమైన, ఆధ్యాత్మిక వాతావరణాన్ని స ృష్టించడానికి శక్తివంతమైన చిహ్నం. దేవుడికి వెలిగించే దీపారాధన అని నంద్యాల జిల్లా దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు ఏ. నాగమల్లేశ్వర రెడ్డి పేర్కొన్నారు. సిరివెళ్ల, ఆళ్లగడ్డ, రుద్రవరం, దొర్నిపాడు, గోస్పాడు, తదితర మండలాల పరిధిలోని పలు ఆలయాలకు దీపారాధన సామాగ్రిని ఉచితంగా అందజేశారు. ఈ సందరరేగా నాగమల్లేశ్వర రెడ్డి మాట్లాడుతూ దీపం కాంతిని వ్యాప్తి చేయడంలో, సానుకూల శక్తిని ప్రసాదించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని అజ్ఞానాన్ని పారద్రోలే శక్తి దీపానికి ఉందన్నారు భారతీయ సంప్రదాయంలో దీపానికి అపారమైన సాంస్క ృతిక, ఆధ్యాత్మిక, ప్రతీకాత్మక ప్రాముఖ్యత ఉందని కాంతి, జ్ఞానం, సానుకూలతను సూచిస్తుందని దీపం చీకటి, అజ్ఞానాన్ని పారద్రోలుతుంది, విశేషమైన దైవిక శక్తిని ఇస్తుందన్నారు. శతాబ్దాలుగా దీపారాధన చేస్తూ ఉన్నాము. పురాతన నాగరికతల తొలినాళ్ల నుండి ప్రతిరోజూ ఉదయం లేదా సాయంత్రం ఇంట్లోని దేవుని గదిలో దీపం ఉంచడం దీపం వెలిగించినప్పుడు దైవశక్తి లేదా పాజిటివ్ ఎనర్జీ ఉంటుందని ఉదయాన్నే పూజ చేసేటప్పుడు దీపం వెలిగించడం వల్ల భగవంతుని అనుగ్రహం లభిస్తుందని ఏ. నాగమల్లేశ్వర రెడ్డి తెలియజేశారు. ఆధ్యాత్మికత మరియు మోక్షం వైపు తీసుకువెళుతుందని పవిత్ర వాతావరణాన్ని ప్రకాశింపజేసే శక్తి దీపారాధనకు ఉందని అన్నారు.దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కార్తీక మాస దీపారాధన సామాగ్రిని ఆలయాలకు ఉచితంగా అందించడం గొప్ప పుణ్యకార్యంగా భావించి అందజేస్తున్నట్లు నాగమల్లేశ్వర రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ మండల సభ్యులు సుబ్బరాయుడు, శ్రీను శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## 28 ఏళ్ల తర్వాత పోరుమామిళ్ల పెద్ద చెరువులో నీటి ప్రవాహం ప్రజల్లో ఆనందం వెల్లివిరిసింది

### జనసేన మండలం నాయకులు శీలంశెట్టి లక్ష్మయ్య



**పోరుమామిళ్ల, అక్టోబర్ 25 (నంది పత్రిక):** గత కొద్ది రోజులుగా కురుస్తున్న ఎడతెగని వర్షాల కారణంగా కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గంలోని పోరుమామిళ్ల పెద్ద చెరువు 28 సంవత్సరాల తర్వాత నిండిపోయింది. ఎప్పటి నుంచీ ఎండిపోయిన చెరువు ఈసారి నీటితో కళకళలాడుతుండటంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం చెరువులో నీరు పుష్కలంగా ఉండగా, కేవలం ఒక అడుగు మాత్రమే తక్కువగా ఉంది. రాబోయే రోజుల్లో మరికొద్ది వర్షం కురిస్తే చెరువు అలుగు పారే అవకాశం ఉందని శీలంశెట్టి లక్ష్మయ్య తెలియజేశారు. పైప్రాంతాల నుంచి కూడా నీరు పుష్కలంగా వస్తున్నాయని, కొండుగారి పల్లె, తూమ్ నుంచి కూడా ఎక్కువ మొత్తము నీళ్ళు వెళు న్నాయని అన్నారు. ఈ సందరరేగా చెరువును పరిశీలించిన జనసేన నాయకుడు శీలంశెట్టి లక్ష్మయ్య మాట్లాడుతూ, “గత 20%--%28 సంవత్సరాలుగా పోరుమామిళ్ల పెద్ద చెరువు ఇంత స్థాయిలో నిండిన సందరరే లేదు. ఈసారి చెరువు నిండిపోవడం రైతులు, గ్రామస్థులందరికీ ఎంతో ఊరటనిస్తోంది. కంభం చెరువు తర్వాత రెండవదిగా ఈ ప్రాంతంలో పెద్ద నీటి నిల్వ పోరుమామిళ్ల చెరువే” అని, “ఇది కేవలం చెరువు నింపడం కాదు, మా ఊరికి మళ్లీ జీవం పోసినట్టే. భవిష్యత్తులో వ్యవసాయం, భూగరే జలాల పెరుగుదలకు ఇది చాలా ఉపయోగపడుతుంది” అని తెలిపారు.

## బద్వేలు 34వ వార్డు గూడెం గ్రామంలో మున్సిపల్ అనాగరికత ౹ ప్రజల్లో ఆవేదన



**బద్వేలు, అక్టోబర్ 25 (నంది పత్రిక):** మున్సిపాలిటీలోని 34వ వార్డు గూడెం గ్రామంలో పన్ను వసూలు విషయంలో చూపిస్తున్న శ్రద్ధతో పోలిస్తే ప్రసిద్ధి పరిశుభ్రతా స్థితి గణనీయంగా తక్కువగా ఉందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వార్డు వాసులు పేర్కొంటున్నదేమిటంటే, “పన్ను వసూలులో ఉన్నంత శ్రద్ధ మున్సిపల్ అధికారులు పరిశుభ్రత కోసం చూపించడం లేదు. వీటివల్ల గ్రామ పరిసరాలు దుర్గంధానికి గురై ప్రజల ఆరోగ్యంపై ప్రభావం పడుతోంది.” గ్రామస్థుల ఆవేదనలపై ప్రభుత్వ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వాదిస్తున్నారు. స్థానికులు కోరుతున్నారు, ప్రజల ఆరోగ్యం, గ్రామ పరిసరాల పరిశుభ్రత కోసం సకాలంలో పంచాయతీ అధికారులు, మున్సిపల్ డిపార్ట్మెంట్ జాగ్రత్తలు తీసుకోవాలని వార్డు ప్రజలు ఆవేద వ్యక్తం చేస్తున్నారు.

## మొంథా తుఫాన్ నేపథ్యంలో అధికారులు అప్రమత్తత తో, సమన్వయంతో పని చేయాలి





### వసతి గ ృహాలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రైవేట్ పాఠశాలల భవనాలు శిధిలావస్థకు చేరినట్లైతే వెంటనే అద్దె భవనంలోకి వెళ్లాలి

### ప్రతి శాఖ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలి

### దుర్బల వంతెన, రోడ్లు ఉన్నట్లయితే వెంటనే మూసివేయాలి

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు, నంది పత్రిక**.....మొంథా తుఫాన్ నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండి, సమన్వయంతో పని చేయాలన్నారు.. శనివారం కలెక్టరేట్ కానారేన్స్ హాల్ లో మొంథా తుఫాన్ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కలెక్టరేట్ కానారేన్స్ హాల్ లో జిల్లా అధికారులతో, వీడియో కానారేన్స్ ద్వారా మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు..ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ మొంథా తుఫాన్ ప్రభావం వల్ల ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు... కర్నూలు జిల్లాలో 27 వ తేదీన భారీ వర్షం కురిసే అవకాశం ఉందన్నారు..ఆయా శాఖల అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..రిజర్వాయర్లు,చెరువులు, లోతట్టు ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాలు, నదీతీర ప్రాంతాలను పరిశీలించి, ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా, తగిన నివారణ చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేసి అప్రమత్తం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ, పోలీస్, విద్యుత్, వ్యవసాయ, పంచాయతీ రాజ్, రోడ్లు-భవనాలు, నీటిపారుదల, ఆరోగ్య శాఖల అధికారులు సమన్వయం తో పని చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.చెరువులకు గండ్లు పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇరిగేషన్ ఎస్ఈ ని ఆదేశించారు..చెరువు గట్లు ఏమైనా బలహీనంగా ఉన్నాయా అని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇరిగేషన్ ట్యాంక్ లను అన్నిటిని పరిశీలించాలన్నారు.. సుంకేసుల రిజర్వాయరు పరిస్థితి ఔట్ ఫ్లో, ఇన్ ఫ్లో వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ల బండ్స్ ను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు.. తక్షణ స్పందన చర్యలు తీసుకునే విధంగా సిద్ధంగా ఉండాలన్నారు.. జీరో క్యాజువలిటీ జీరో డ్యామేజ్ ఉండాలన్నారు.. ప్రతి యొక్క శాఖ వారు వారి వారి శాఖల పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలకి సంబంధించి కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు..రోడ్లు, భవనాలు, కల్వర్టు, బ్రిడ్జి లు ఏ స్థితిలో ఉన్నాయని పరిశీలించాలని కలెక్టర్ ఆర్ అండ్ బి ఎస్ఈ ని ఆదేశించారు... జేసిబి, కటింగ్ మెషిన్ లను కూడా సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ ఆర్ అండ్ బి ఎస్ఈ ని ఆదేశించారు...వసతి గ ృహాలు, అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల, కళాశాల భవనాలు శిధిలావస్థకు చేరినట్లైతే వెంటనే అద్దె భవనంలోకి వెళ్ళే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. వంతెనలు బాగా లేనట్లయితే వెంటనే మూసివేయాలని కలెక్టర్ ఆర్ డి ఓ లను ఆదేశించారు..జిల్లాలో ఉన్న లోతట్టు ప్రాంతాలను ముందుగా గుర్తించాలన్నారు.. లోతట్టు ప్రాంతాలలో ఉండే జనాభా ఆధారంగా షెల్టర్, భోజనం, స్నాక్స్, ఏర్పాటు చేసే విధంగా సిద్ధంగా ఉండాలన్నారు.పిల్లలకు పాలు, బ్రెడ్ ప్యాకెట్ కూడా ఉండాలన్నారు.. అందుకు సంబంధించి రేషన్ షాప్ లను మ్యాపింగ్ చేసుకోవాలని కలెక్టర్ సివిల్ సప్లైస్ అధికారులను ఆదేశించారు.. షెల్టర్ హెూమ్ లను కూడా గుర్తించి ప్రతి షెల్టర్ లో ఒక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వైద్య బ ృందాలను, అవసరమైన మందులు, చికిత్సా పరికరాలు సిద్ధంగా ఉంచాలన్నారు.. నీటి కాలుష్యం వల్ల వ్యాధులు (డయేరియా, టైఫాయిడ్, మలేరియా) వ్యాపించకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు.. గ్రామీణ ప్రాంతాల్లో క్లోరినేషన్ చర్యలు పర్యవేక్షించి, సురక్షిత తాగునీరు అందేలా చూడాలన్నారు. ఫీల్డ్ హెల్త్ సిబ్బంది (%ూచీవీం, ూూనూం, ఫీుఎఔం%) ద్వారా గ్రామాల్లో ప్రజలకు జాగ్రత్త సూచనలు అందించాలన్నారు. వర్షాల కారణంగా నీరు నిలిచే ప్రదేశాల్లో మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు వ్యాపించకుండా ఫాగింగ్, స్ప్రేలు నిర్వహించాలన్నారు. అంబులెన్స్ సేవలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. గరేతులు ఎవరైనా డెలివరీ టైమ్ దగ్గరగా వచ్చిన వారు ఉంటే వారిని దగ్గరలో ఉండే ఆసుపత్రిలో చేర్పించేందుకు గాను అంబులెన్స్ లను సిద్దంగా ఉంచుకోవాలన్నారు.పంటల స్థితిని పర్యవేక్షించి రైతులకు తగిన సలహాలు అందించాలన్నారు...పత్తి, ఉల్లి పంటల హార్వెస్టింగ్ కు సంబంధించి రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు.అగ్నిమాపక శాఖకు సంబంధించి అవసరమైన రెస్క్యూ సిబ్బంది ని, లైఫ్ జాకెట్, లైఫ్ బాయ్ లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు.. విద్యుత్ శాఖ కు సంబంధించి అని సబ్ స్టేషన్ ల వద్ద జనరేటర్ లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.. సబ్ స్టేషన్ లు అన్నిటిని ఒకసారి వెరిఫై చేయాలన్నారు..పశు సంవర్ధక శాఖ కు సంబంధించి ఫస్ట్ ఎయిడ్ కిట్, అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.. హౌసింగ్, గ్రామ వార్డు సచివాలయాల కు సంబంధించి ప్రజల నుండి మంచి ఫీడ్ బ్యాక్ వచ్చే విధంగా పని చేయాలన్నారు. గ్రామ వార్డు సచివాలయాల ద్వారా జరిగే కౌశలం, సిటిజన్ కే వై సీ, స్కూల్ ఇన్స్పెక్షన్లు, పీజీఆర్ ఎస్ ఫీడ్ బ్యాక్ తదితర యాక్టివిటీస్ త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. స్కూల్ ఇన్స్పెక్షన్స్ కు సంబంధించి తనిఖీ చేయని సచివాలయ సిబ్బందికి నోటీసులు జారీచేయాలని కలెక్టర్ జడ్పీ సీఈవో ను ఆదేశించారు.. అలాగే పీజీఆర్ ఎస్ ఫీడ్ బ్యాక్ లో కూడా కొన్ని మండలాలు వెనుకబడి ఉన్నాయని, వీటిపై పురోగతి చూపాలని, లేనిపక్షంలో చర్యలు తప్పవని కలెక్టర్ అధికారులను హెచ్చరించారు.చేపల వేటకు వెళ్లకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.. లైఫ్ జాకెట్, పుట్టిలు, లైఫ్ బాయ్ లను, స్విమ్మర్ వివరాలను అన్నిటిని కూడా అందుబాటులో ఉంచుకోవాలన్నారు..

బిఎస్ఎన్ఎల్, ఎయిర్టెల్, జియో నెట్వర్క్ సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి , ఇరిగేషన్ ఎస్ ఈ బాలచంద్రారెడ్డి , హెచ్ ఎన్ ఎస్ ఎస్ ఎస్ఈ పాండురంగయ్య , డ్వామా పిడి వెంకటరమణయ్య , ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, హౌసింగ్ పీడీ చిరంజీవి, సిపిఓ భారతి, డిపిఓ భాస్కర్ , తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యోగులకు అలర్ట్... ఆధార్ లింక్ చేయకపోతే జీతాలు బంద్!



తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర ఆర్థిక శాఖ కీలకమైన హెచ్చరిక జారీ చేసింది. ఉద్యోగులందరూ తమ ఆధార్ వివరాలను ప్రభుత్వ ఆర్థిక నిర్వహణ పోర్టల్ (ఐఎఫ్ఎంఐఎస్)తో తప్పనిసరిగా అనుసంధానం చేసుకోవాలని స్పష్టం చేసింది. ఈ ప్రక్రియను పూర్తి చేసేందుకు ఈరోజు (అక్టోబర్ 25) అర్ధరాత్రి వరకు గడువు విధించింది. గడువులోగా ఆధార్ వివరాలు నమోదు చేయని ఉద్యోగులకు ఈ నెల జీతాల చెల్లింపు నిలిపివేస్తామని తేల్చి చెప్పింది. మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర?యం మేరకు ఈ ఆదేశాలు జారీ అయ్యాయి. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖల్లో కలిపి సుమారు 10.14 లక్షల మంది శాశ్వత, తాత్కాలిక ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరందరి పేరు, హెూదా, ఆధార్, ఫోన్ నంబర్ వంటి వివరాలను ప్రతి నెలా 10వ తేదీలోగా ఐఎఫ్ఎంఐఎస్ పోర్టల్‌లో అప్‌డేట్ చేయాలని గత నెలలోనే ఆర్థిక శాఖ ఉత్తర్వులు ఇచ్చింది. అయితే, ఈ నెల 16వ తేదీ నాటికి సగం మంది ఉద్యోగులు కూడా తమ వివరాలను నమోదు చేయలేదు. దీంతో ప్రభుత్వం ఈ కఠిన నిర?యం తీసుకుంది. వివరాలు సమర్పించని వారి జీతాల బిల్లులను ప్రాసెస్ చేయవద్దని స్పష్టం చేసింది. ఈ నిర?యం వెనుక ప్రధానంగా ఉద్యోగుల వివరాల్లో పారదర్శకత లేకపోవడం, కొన్నిచోట్ల అక్రమాలు జరుగుతున్నాయనే ఫిర్యాదులు రావడమే కారణంగా తెలుస్తోంది. కొన్ని కార్యాలయాల్లో ఉద్యోగం మానేసినా లేదా అనధికారికంగా దీరెకాలిక సెలవుల్లో ఉన్నా వారి పేర్ల మీద జీతాలు డ్రా చేస్తున్నట్లు ప్రభుత్వ ద ృష్టికి వచ్చింది. ఆధార్, పేరు, మొబైల్ నంబర్ వంటి వివరాలను అనుసంధానించడం ద్వారా అసలైన ఉద్యోగుల సంఖ్యను తేల్చవచ్చని, తద్వారా అక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చని అధికారులు భావిస్తున్నారు. పలుమార్లు సూచించినా కార్యాలయాలు స్పందించకపోవడంతో ఆర్థిక శాఖ ఈసారి గడువు విధించి హెచ్చరికలు జారీ చేసింది

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్ విగ్రహ ప్రతిష్టాపన కు తరలిరండి

### నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆర్ జయకుమార్



**మడకశిర అమరావతి ప్రగతి న్యూస్ అక్టోబర్ 25:** నియోజకవర్గ మడకశిర మున్సిపాలిటీ పరిధిలోని బేగార్లపల్లి లో బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం విజయవంతం చేయాలని మడకశిర నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆర్ జయకుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 27-10-2025 వ తేదీన బేగార్లపల్లి లో మడకశిర శాసనసభ్యులు ఎం స్ రాజు అన్న మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో బాబా సాహెబ్ అంబేద్కర్, మరియు బాబు జగజీవన్ రామ్ గార్ల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి 15 మంది శాసనసభ్యులు మరియు పార్లమెంట్ సభ్యులు హాజరవుతున్న సందరరేగా నియోజకవర్గ వ్యాప్తంగా లో భారీ సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు నాయకులు కార్యకర్తలు ప్రజలు హాజరై విజయవంతం చేయాలని మడకశిర నియోజకవర్గ తెదేపా ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆర్ జయ కుమార్ పిలుపునిచ్చారు.

## జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఈ-ఆఫీస్ ను అమలు చేయాలి

### - అధికారులకు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశం

### ఈ-ఆఫీస్ విధానంపై శనివారం కలెక్టరేట్లో అధికారులు, సిబ్బందికి శిక్షణ



**ఏలూరుచీఫ్ బ్యూరో, అక్టోబర్, 25 నంది పత్రిక:** గుడ్ గవర్నెన్స్ లో భాగంగా జిలాల్లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలోనూ ఈ-ఆఫీస్ విధానాన్ని అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు హాలులో శనివారం ఈ- ఆఫీస్ విధానంపై వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బందితో శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందరరేగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ పారదర్శకమైన పాలనకు ఈ-ఆఫీస్ విధానం ఎంతగానో తోడ్పడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ కార్యాలయాలలో అన్ని రికార్డులను డిజిటలైజేషన్ చేయాలనీ, ప్రభుత్వ లేఖల ఉత్తరప్రత్యుత్తరాలు ఈ-ఆఫీస్ ద్వారా జరగాలని ఆదేశించారన్నారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ఈ-ఆఫీస్ విధానంపై శిక్షణ అందించడం జరుగుతుందని, కావున అధికారులు, సిబ్బందికి ఇకనుండి కార్యాలయాల ఉత్తరప్రత్యుత్తరాలు ఈ-ఆఫీస్ ద్వారానే జరగాలన్నారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో ప్రభుత్వ కార్యాలయాలలో కాగిత రహిత కార్యకలాపాలు ఉండాలని మాన్యువల్ గా ఫైళ్లు నిర్వహణ సక్రమంగా లేకపోతే వర్షం, చెదలు కారణంగా పాడైపోయే ప్రమాదం ఉందని, ఈ- ఆఫీస్ ద్వారా ఫైళ్ల నిర్వహణతో అటువంటి ప్రమాదం ఉండదన్నారు. జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు



# "మొంథా" తుఫాన్ పట్ల అధికారులు అప్రమత్తం గా ఉండాలి..!





**జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్**

**ఈ నెల 27,28 జిల్లాలో భారీ వర్షాలు- రెడ్ ఎలర్ట్ జారీ నేపథ్యంలో అధికారులు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయండి**

**జిల్లా,మండల అధికారులకు సెలవులు మంజూరు చేయబడవు. వారి ప్రధాన కార్యస్థానం లలో అందుబాటులో ఉండాలి.**

**పునరావాస కేంద్రాలను గుర్తించండిలి**

**అత్యవసర సహాయ చర్యల కోసం ఏర్పాటు అయిన కంట్రోల్ రూం ల ఏర్పాటు...**

**జిల్లా కలెక్టరేట్ కార్యాలయం, కడప కంట్రోల్ రూమ్ : 08562 - 246344**

**ఆర్డీవో కార్యాలయం, కడప : 08562 - 295990**

**ఆర్డీవో కార్యాలయం, జమ్మలమడుగు : 95028 36762**

**ఆర్డీవో కార్యాలయం, బద్వేలు : 6301432849**

**ఆర్డీవో కార్యాలయం, పులివెందుల : 8919134718**

వైఎస్సార్ కడప, చీఫ్ బ్యూరో అక్టోబర్ 25 :నంది పత్రిక "మొంథా"తుఫాన్ నేపథ్యంలో జిల్లాలో రానున్న 27,28 తేదీల్లో భారీ వర్షాలు కురువ నున్నాయని ఇందుకు అనుగుణంగా జిల్లా యంత్రాంగం, ప్రజలు కూడా అప్రమత్తం ఉండాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లోని బోర్డు రూమ్ హాలులో "మొంథా"తుఫాన్ వర్షాలను ఎదుర్కొనేందుకు చేపట్టాల్సిన చర్యలపై జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ జిల్లాఅధికారులు, ఆర్డీవోలు,మండలఅధికారులతో వీడియో కానారేన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందరరేగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ మాట్లాడుతూ..."మొంథా" తుఫాన్ ప్రభావం జిల్లాకు కూడా తగిలే ప్రభావం ఉన్నందున.. ఎలాంటి పరిస్థితులనైనా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం అప్రమత్తం ఉండాల్సిన అవసరం ఉందన్నారు.గత అనుభవాలను ద ృష్టిలో ఉంచుకుని.. ఈనెల 27, 28వ తేదీలలో రెడ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో భారీ వర్షాలు నేపథ్యంలో సమర్థవంతంగా విపత్తు నుఎదుర్కొ నేందుకు కార్యాచరణ ప్రణాళికలను రూపొందించు కోవాలన్నారు. ఎక్కడా కూడా ప్రాణ నష్టం, పశు నష్టం, ఆస్తి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆయా మండలాలలో వెర్నబిలిటీ ,లోతట్టు ప్రాంతాలను గుర్తించి ఎఫెక్ట్ అయ్యే ప్రాంతాలలో ముందస్తు చర్యలపై ఆర్డీఓ లకు సూచనలు ఇచ్చారు.పునవాస కేంద్రాలను ముందస్తు గా గుర్తించి మౌలిక వసతులు, త్రాగు నీరు,ఆహార సరఫరా, విద్యుత్,వైద్య సేవలు, కమ్యూనికేషన్ వంటి అంశాలపై ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకుని సిద్ధంగా ఉండాలన్నారు. అలాగే జిల్లాలోని వాగులు, వంకలు పొంగే ప్రాంతాల వైపు వెళ్లొదని ప్రజలకు సూచించారు. అలాగే రెస్క్యూ బ ృందాలు, బోట్లు, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అలాగే ఎఫెక్ట్ ఏరియాలలో ఉన్న ప్రెగ్నెంట్ మహిళలు, హెల్త్ సమస్యలు ఉన్న వ ృద్ధులను ముందస్తు చర్యల్లో భాగంగా సురక్షిత ప్రాంతాలకు చేర్చాలన్నారు. 24 గంటలు పని చేసేలా వైద్య అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాగే జిల్లా అధికారులు మండల అధికారులు అందరూ ప్రధాన కార్యస్థానం ను దాటి వెళ్లకూడదని,సెలవు లో ఉన్న వారు కూడా వారి సెలవులను రద్దు చేసుకొని విధులకు హాజరు కావాలని ఆదేశించారు .సచివాలయాల వారీగా ఆయా పరిధిలోని నీటి వనరులపై ప్రత్యేక ద ృష్టిసారించాలన్నారు. సచివాలయ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులు క్షేత్ర స్థాయిలో ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. వాతావరణ పరిస్థితులను బట్టి.. గ్రామాల్లో ప్రజలను ఎప్పటికప్పుడు రెవెన్యూ సిబ్బంది అలర్ట్ చేయాలని ఆదేశించారు. అన్ని గ్రామాల్లో మంచినీరు, పారిశు ధ్యంపై జిల్లా పంచాయతీ అధికారి, మున్సిపాలిటీల్లో మున్సిపల్ కమీషనర్లు ప్రత్యేక ద ృష్టి సారించాలన్నారు.వాగులు, వంకలు ఒడ్డున ఉన్న గ్రామాల ప్రజలను అప్రమత్తంగా చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా పంటలను కాపాడుకునే చర్యలతో పాటు.. చేతికందిన పంట దాన్యాన్ని గోడౌన్లలో భద్రపరుచుకోవాలన్నారు. పశుసంపదను జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు.అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు ఆయా మండల తహశీల్దార్లు, ఎంపీడీవోలు లతో పాటు.. సంబందిత శాఖల మండల స్థాయి అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బందిని తుఫాను సహాయక చర్యలకు సిద్ధం చేయాలన్నారు. పీఆర్, ఆర్ %బ% బి, గ్రామీణ నీటి పారుదల శాఖ, ట్రాన్స్కో, రెవిన్యూ, వ్యవసాయ సంబందిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అత్యవసర సహాయ చర్యలను అందించేందుకు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంతో పాటు కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవో కార్యాలయాల్లో 24ఐ 7 పని చేసేలా కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయడమైనదన్నారు. ఈ వీడియో కానారేన్స్ లో ఆర్డీవోలు,జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు,మండల స్పెషల్ అధికారులు, తహశీల్దారులు కమిషనర్లు, కలెక్టరేట్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## బనగానపల్లెలో ప్రవేటికరణ పై ప్రజా వ్యతిరేఖత సంతకాలు పూర్తి చేయండి

### బూత్ కమిటీ కన్వీనర్ల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే



బనగానపల్లె అక్టోబరు 25 నంది పత్రిక మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ పార్టీ చేపడుతున్న కోటి సంతకాల కార్యక్రమాన్ని బనగానపల్లె పట్టణంలో బూత్ కమిటీ కన్వీనర్లు పూర్తి చేయాలని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి బూత్ కమిటీ కన్వీనర్లకు సూచించారు. శనివారము బనగానపల్లె వైయస్సార్ పార్టీ కార్యాలయంలో మండల బూత్ కమిటీ కన్వీనర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలోఅవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి బనగానపల్లె మండల వైఎస్సార్ పార్టీ కన్వీనర్ సన్నల జనార్ధన్ రెడ్డి,వైయస్సార్ పార్టీ పట్టణ కన్వీనర్ అబ్దుల్ ఫైజ్,లీగల్ సెల్ కన్వీనర్ అబ్దుల్ ఖైర్,జిల్లా వైయస్సార్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి,నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు అనిల్,వైయస్సార్ పార్టీ బూత్ కమిటీ కన్వీనర్లు,సభ్యులు హాజరయ్యారు ఈ సందరరేగా మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పట్టణంలో పెద్ద ఎత్తున కోటి సంతకాల సేకరణ చేపట్టండి,ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటుపరమైతే ఎలాంటి నష్టం వాటిల్లుతుందో ప్రజలకు వివరించండి పేద విద్యార్థుల వైద్య విద్య కోసం 17 మెడికల్ కాలేజీలను తెచ్చిన ఘనత నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిది.ఇప్పుడు మెడికల్ కాలేజీల నిర్వహణ చేయలేమంటూ చేతులెత్తేసిన నేటి కూటమి ప్రభుత్వంఅన్నారు. ప్రజల పక్షాన నాటి వైఎస్ఆర్ పార్టీ ప్రభుత్వం ఉండగా కార్పొరేట్ల కోసం నేటి కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.ఈనెల 28న నియోజకవర్గం కేంద్రాల్లో నిర్వహించే ప్రజా ఉద్యమం ర్యాలీని విజయవంతం చేయండి.పార్టీలకు అతీతంగా ప్రజా ఉద్యమం ర్యాలీలో పాల్గొనెల ప్రజలను చైతన్యం చేయాలని బూత్ కమిటీ కన్వీనర్లకు సూచించారు.



## మహానంది క్షేత్రంలో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ దంపతులు పూజలు



మహానంది,అక్టోబర్ 25 (నంది పత్రిక):- మహానంది క్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారిని నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షేరాన్ దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.శనివారం సాయంత్రం స్వామివారి దర్శనార్థమై వచ్చిన వారికి ఆలయ ముఖమండపం వద్ద ఆలయ పర్యవేక్షకులు సుబ్బారెడ్డి ,అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.ఎస్పీ దంపతులు మహానందీశ్వర స్వామివారికి అభిషేకం,కామేశ్వరి అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు.దర్శనం అనంతరం ఆలయ అధికారులు స్వామివారి శేషవస్త్రంతో సత్కరించగా,వేదపండితులు వేదమంత్రోచ్చారణ మధ్య స్వామివారి చిత్రపటాన్ని అందించి,స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.అనంతరం నాగులకట్ట వద్ద కార్తీక దీపాలు వెలిగించారు.వారి వెంట ఎస్ ఐ రామ్మోహన్ రెడ్డి,పోలీసులు ఉన్నారు.



## రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పరీక్ష నిర్వహణ.



బేతంచెర్ల అక్టోబర్ 25 ( నందిపత్రిక ) నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవంను పురస్కరించుకొని స్కూల్ లెవెల్ లో సెలెక్ట్ అయిన విద్యార్థులకు శనివారం మండల స్థాయిలో ఎం ఆర్ సి నందు బేతంచెర్ల మండల విద్యా శాఖ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. వివిధ పాఠశాల నుండి ఎన్నిక కాబడిన విద్యార్థులు, నేడు మండల స్థాయిలో ఈ పరీక్షను వ్రాయడం జరిగింది. ఇక్కడ ఈ పరీక్షలో ఎవరైతే సెలెక్ట్ అవుతారో, వారు జిల్లా స్థాయిలో మరియు రాష్ట్రస్థాయిలో పాల్గొనడం జరుగుతుందని ఎంఈఓ %× ఙ% 2 లు తెలియజేయడమైనది.

## భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలి





మహానంది,అక్టోబర్ 25 (నంది పత్రిక):- మహానందీశ్వర స్వామివారి దర్శనార్థం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఈవో ఎన్.శ్రీనివాస్ రెడ్డి ఆలయ అధికారులకు సూచించారు.కార్తీక మాసం సందర్భంగా దేవస్థానం పరిధిలో వివిధ ప్రాంతాలను పరిశీలించి,సిబ్బందికి పలు సూచనలు చేశారు.మరుగుదొడ్లను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు.భక్తుల నుండి డబ్బులు వసూలు చేస్తే చర్యలు తప్పవన్నారు.ఆలయ పరిసరాల్లో ఏర్పాటు చేసిన సూచిక బోర్డులను పరిశీలించి లేని చోట ఏర్పాటు చేయాలని ఆదేశించారు.వాహనాల నిలుపుదల ప్రాంతంలో నీరు నిలిచివుండటంతో ఆ ప్రాంతమంతా మట్టివేయాలని తెలిపారు.ఆయన వెంట ఆలయ పర్యవేక్షకులు సుబ్బారెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న రైతుల సమస్యలను ప్రభుత్వ ద ృష్టికి తీసుకొని వెళ్ళిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

### రైతుల ఆదుకోవాలని సీఎంచంద్రబాబు నాయుడుకు ఫోన్లో తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 25 నంది పత్రిక ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు కారణంగా మొక్కజొన్న రైతులకు తీవ్రంగా నష్టం వాటిల్లిందని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. నియోజకవర్గం లోని మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ద ృష్టికి శనివారం తీసుకెళ్లారు. నియోజకవర్గంలో వర్షం కారణంగా నష్టపోయిన పంటను అంచనా వేయమని అధికారులను కోరామన్నారు. కోసి ఆరబెట్టిన ధాన్యం సుమారు 1,35,355 క్వింటల్స్ పంట మరియు కోత దశలో ఉన్న పంట సుమారు 88,040 క్వింటాళ్ల వరకు ధాన్యం భారీ వర్షాలకు తడిసి నష్టం జరిగిందని అధికారులు అంచనా వేశారన్నారు. అంచనా వేసిన పంట నష్టాన్ని ప్రభుత్వం ద్వారా (మార్కుఫెడ్) కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ఫోన్ ద్వారా ముఖ్యమంత్రి తో ఎమ్మెల్యే మాట్లాడారు. ముఖ్యమంత్రి స్పందించి తడిచిన పంటను ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారన్నారు. జిల్లా కలెక్టర్ మరియు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు ద ృష్టికి సమస్యను తీసుకెళ్లడం జరిగిందన్నారు. నష్టపోయిన ప్రతి రైతులకు న్యాయం జరుగుతుంది కావునా రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతులకు ఎల్లప్పుడూ మేము అండగా ఉంటామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

జూపాడు బంగ్లా అక్టోబర్: 25 :(నంది పత్రిక) ప్రస్తుతం కురుస్తున్న అకాల భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న మొక్క జొన్న రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని వైఎస్ఆర్సీపీ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం తహసిల్దార్ కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించి. అనంతరం సీనియర్ అసిస్టెంట్ సరళకు వినతి పత్రం అందజేశారు. ఈ సందరరేగా వైఎస్ఆర్సిపి జడ్పిటిసి పోచ జగదీశ్వర్ రెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ రమణ, జిల్లా అధికార ప్రతినిధి పి.లింగాపురం గ్రామ సర్పంచ్ కేశవరెడ్డి నాగార్జున రెడ్డి, వైస్ ఎంపీపీ క ృషా?రెడ్డి మాట్లాడుతూ మొక్కజొన్న సాగు చేసిన రైతులు రోడ్లపై ధాన్యాన్ని ఆరబెట్టుకోగా వర్షాలకు తడిసిపోయి మొలకలు రావడం జరిగిందన్నారు. భారీ వర్షాలవల్ల రైతులకు లక్షలాది రూపాయలు నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తడిసిన ధాన్యానికి మద్దతు ధర ప్రకటించి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు. అకాల వర్షం వల్ల పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మొక్కజొన్న కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు మద్దతు దగ్గర చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కమిటీ భాగం కోకిల రమణారెడ్డి, నందికొట్కూరు బీసీ సెల్ అధ్యక్షులు విజయకుమార్, పోతులపాడు మాజీ గ్రామ సర్పంచ్ గోపాల్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు చిన్న మల్లయ్య, సురేష్ కుమార్ రెడ్డి,యువ నాయకులు తరుణ్ కుమార్ రెడ్డి, దినేష్, రామక ృష?, చాకలి క ృషు?డు, మజీద్, కాజా,సురేష్,మండల సోషల్ మీడియా కన్వీనర్ మాధవరం కళ్యాణ్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎగువ అహోబిలంలో ఉధృతంగా ప్రవహిస్తున్న భవనాసి నది



ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 25 నంది పత్రిక ఆళ్లగడ్డ మండలం అహోబిలం నల్లమల అటవీ ప్రాంతంలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు భవనాసి నది ఉద ృతంగా ప్రవహిస్తున్నది. దీనితో నవ నరసింహ క్షేత్రాలలోని ఒకటి అయిన శ్రీ పావన నరసింహస్వామి (పామి లేటయ్య) ఆలయానికి వెళ్లే మార్గంలో నది ఉధ ృతంగా ప్రవహించడంతో శనివారం వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. జీపులు , ట్రాక్టర్లలో వెళ్ళిన భక్తులు నది ప్రవాహం అధికంగా ఉండటంతో వెనకకు తిరిగి వచ్చారు. నీటి ప్రవాహం తగ్గినంతవరకు భక్తులు పావన క్షేత్రానికి వెళ్లరాదని దేవస్థానం అధికారులు సూచించారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్ విగ్రహ ప్రతిష్టాపనకు తరలిరండి

### -ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల పిలుపు





మడకశిర నంది పత్రిక అక్టోబర్ 25: బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం విజయవంతం చేయాలని మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మడకశిర పట్టణం పట్టణం తెలుగుదేశం పార్టీ క్యాంపు కార్యాలయం నందు నందు టిడిపి నాయకులు కార్యకర్తలతో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సమావేశమై ఈనెల 27 తేదీన బాబా సాహెబ్ అంబేద్కర్, మరియు బాబు జగజీవన్ రామ్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి శాసనసభ్యులు మరియు పార్లమెంట్ సభ్యులు హాజరవుతున్న సందరరేగా భారీ సంఖ్యలో నాయకులు హాజరై విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, ఒక్కలిక కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్లు కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జిలు, ప్రధాన కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఎస్.ఐ.ఆర్. జాబితా పకడ్బందిగా తయారు చేయాలి..

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.
### స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై సీఈఓ నిర్వహించిన వీడియో సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.







**ములుగు జిల్లా బ్యూరో, అక్టోబర్ 25( నంది పత్రిక )** ఎస్.ఐ.ఆర్. ఓటర్ జాబితా పకడ్బందిగా తయారు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్ల తో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సి. సుదర్శన్ రెడ్డి వీడియో కానారేన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ వీడియో కానారేన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఈ వీసి లో పాల్గొన్నారు. ఈ సందరరేగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్. నిర్వహణ కోసం చేపట్టిన ప్రిపరేటరీ కార్యాచరణలో పురోగతి ఉండాలని, 2002 లో చేసిన ఎస్.ఐ.ఆర్. తో 2025 స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియను బూత్ స్థాయి అధికారుల సహకారం తీసుకొని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఎస్.ఐ.ఆర్. నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్. డేటాను 2025 ఎస్.ఐ.ఆర్. డేటా తో కంపేర్ చేసుకోవాలని ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్ర స్థాయిలో మరోసారి ధ ృవీకరించాల్సి ఉంటుందని అన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్. మ్యాపింగ్ లో భాగంగా క్యాటగిరి'ఏ' ని బి.ఎల్.ఓ. యాప్ ద్వారాధ ృవీకరిస్తామని, క్యాటగిరి సి, డి లింక్ ప్రక్రియ పూర్తి చేస్తామని అన్నారు. ఈ.ఆర్.ఓ. కార్యాలయంలో ఇద్దరు బూత్ స్థాయి అధికారులను ప్రత్యేకంగా కేటాయించి శనివారం నాటికి మ్యాపింగ్ పూర్తి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి వెంకటేష్, తహసిల్దార్ విజయ భాస్కర్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సలీం, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్, తదితరులు పాల్గొన్నారు.

## నల్లమల ఘాట్ రోడ్డులో ప్రమాదం..డ్రైవర్ మృతి




**మహానంది, అక్టోబర్ 25 (నంది పత్రిక):-** ప్రకాశం జిల్లా దిగుమెట్ట సమీపంలోని నంద్యాల- గిద్దలూరు జాతీయ రహదారి నల్లమల్ల ఘాట్ రోడ్డులోని మలుపు వద్ద పాత రైల్వే బ్రిడ్జి ఇటుకల దిమ్మెలను లారీ ఢీ కొన్న ప్రమాదంలో డ్రైవర్ మ ృతి చెందిన ఘటన శనివారం చోటుచేసుకుంది. ప్రయాణికుల వివరాల మేరకు.. నంద్యాల నుంచి మొక్కజొన్న లోడ్ తో రాజమండ్రి కి వెళ్తున్న లారీ అదుపుతప్పి దిమ్మెలను ఢీకొందన్నారు. ఈ ప్రమాదంలో కానాల గ్రామానికి చెందిన దూదేకుల బాల హుస్సేన్(50) అనే వ్యక్తి అక్కడికక్కడే మ ృతి చెందగా, క్లీనర్ చిన్నయ్యకు స్వల్ప గాయాలయ్యాయి అని తెలిపారు. దీంతో రెండు కిలోమీటర్ల వరకు తీవ్ర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో మహానంది-గిద్దలూరు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ట్రాఫిక్ జామ్ ఏర్పడడంతో, ఈ రహదారిలో బస్సు సౌకర్యాలు లేక ప్రయాణికులు తీవ్ర అవస్థలు ఎదుర్కొన్నారు. చేసేది ఏం లేక ఆటోలో పట్టుకొని ప్రయాణం సాగించారు. సాయంత్రం పోలీసులు బారి క్రేన్ల సహాయంతో లారీని పక్కకు తొలగించడంతో రాకపోకలు కొనసాగాయి.



## మొంథా తుఫాను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అధికార యంత్రంగాన్ని అప్రమత్తం చేశాము జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి

**ఏలూరు,చీఫ్ బ్యూరో అక్టోబర్, 25 నంది పత్రిక :** ఏలూరు జిల్లాలో 'మొంథా తుఫాన్' సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ కు తెలిపారు. మొంథా తుఫాన్ అప్రమత్తతపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ శనివారం జిల్లా కలెక్టర్లతో వీడియో కానారేన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందరరేగా సీఎస్ విజయానంద్ మాట్లాడుతూ 'మొంథా తుఫాన్' కారణంగా తీవ్రమైన గాలులు, భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో అధికార యంత్రాంగం పూర్తి అప్రమత్తతో ఉండాలని, ఎటువంటి ప్రాణ, ఆస్థి నష్టాలు కలగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ మొంథా తుఫాన్ కారణంగా జిల్లాలో ఎటువంటి నష్టం వాటిల్లకుండా అధికారులను అప్రమత్తం చేశామన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నామని, మండల, గ్రామ స్థాయి సిబ్బందిని అప్రమత్తం చేసి, ప్రజలకు అందుబాటులో ఉంచామన్నారు. తీవ్రగాలులకు హోర్డింగ్ వంటి కట్టడాల వల్ల ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకున్నామని, మొబైల్ టవర్లు నిరంతరం పనిచేసేలా జనరేటర్ లు ఏర్పాటుచేయాలని టెలికాం కంపీనీల వారిని ఆదేశించడం జరిగిందన్నారు.

# వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు




**కేసముద్రం, అక్టోబర్ 25(నంది పత్రిక):** నాగులచవితి సందరరేగా శనివారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధి అమీనాపురం గ్రామంలో గల శ్రీమహాలక్ష్మి గోదాసమేత శ్రీ వేంకటేశ్వర స్వామిని మహబూబాబాద్ శాసనసభ్యులు డా. భూక్య మురళీ నాయక్ స్థానిక నాయకులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు అందజేసిన తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, మాజీ సొసైటీ చైర్మన్ బండారి వెంకన్న, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సురేష్, మార్కెట్ డైరెక్టర్లు, జిల్లా, మండల, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మురళీ నాయక్.



**కేసముద్రం, అక్టోబర్ 25(నంది పత్రిక):** కేసముద్రం మండలం లోని కల్వల గ్రామంలో శనివారం సిఆర్ఆర్ నిధుల ద్వారా మంజూరైన రూ.4 కోట్ల నిధులతో చేపట్టే బీటీ రోడ్డు పనులను ముఖ్య అతిథిగా పాల్గొన్న మహబూబాబాద్ శాసనసభ్యులు డా. భూక్య మురళీ నాయక్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని గ్రామాల అభివ ృద్ధిపై ప్రత్యేక ద ృష్టిసారించారని, రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాలను అన్ని విధాలుగా ఆదుకునేందుకు ఇప్పటికే ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. నియోజకవరగంలోని గ్రామాభివ ృద్ధి శాయ శక్తులా క ృషి చేస్తానని, నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు సరిగ్గా లేనట్లయితే తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యలు ద ృష్టిలో పెట్టుకొని సత్వర పరిష్కారంగా ముందుకు వెళుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, మాజీ సొసైటీ చైర్మన్ బండారి వెంకన్న, ప్రాంతీయ రవాణా అథారిటీ సభ్యులు రావుల మురళీ, మాజీ పీసీసీ సభ్యులు దస్రు నాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అజ్మీరా సురేష్ నాయక్, కాంగ్రెస్ గ్రామాధ్యక్షులు గండి శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ లు పెరుమాండ్ల ఎల్లగౌడ్, పెద్దగాని రవి, గ్రామ నాయకులు ఓరుగంటి శ్రీను, గంట రామ్మోహన్ రెడ్డి, బొడ్డు బిక్షం, ఓరుగంటి వెంకన్న, బండారు దయాకర్, భూక్య మల్సూర్, అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రామప్ప శిల్పకళా నైపుణ్యం అద్భుతం:

### త్రిపుర ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ హేమంత్ వర్మ .



**ములుగు జిల్లా బ్యూరో, అక్టోబర్ 25( నంది పత్రిక)** రామప్పలోని ప్రతి ఒక్క శిల్పం ఆనాడు నిర్మించిన కాకతీయుల కళ నైపుణ్యానికి అద్దం పడుతుందని త్రిపుర ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ హేమంత్ వర్మ పేర్కొన్నారు. వరంగల్ లో ఉన్న పర్యాటక క్షేత్రాలను వీక్షించడానికి రెండు రోజుల పర్యటనలో భాగంగా శనివారం త్రిపుర ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ హేమంత్ వర్మ దంపతులు హన్మకొండ, నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్ కు విచ్చేసినారు . ముందుగా వారికి ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ హెచ్ఆర్డి శ్రీ సి. ప్రభాకర్ పుష్ప గుచ్చముతో ఆహ్వానం పలికారు . అనంతరం ములుగు జిల్లాలోని వెంకటపురంలోని పాలంపేట గ్రామములోని రామప్ప దేవాలయాన్ని త్రిపుర ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ సందర్శించారు . ముందుగా శ్రీ రామలింగేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం పూజారులు వారిచే శ్రీ రామలింగేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు . అనంతరం గైడ్ రామప్ప చరిత్రను వివరించారు . చైర్మన్ హేమంత్ వర్మ మాట్లాడుతూ రామప్ప శిల్పాలలో కళాత్మక వైభవం ఉట్టిపడుతున్నట్లు నిర్మించారని అన్నారు . యునెస్కో గౌరవం దక్కిన రామప్ప రాతిపై చెక్కిన ఇక్కడి శిల్పాల్లో జీవకళ ఉట్టిపడుతోందనిపేర్కొన్నారు . చరిత్ర భవిష్యత్ తరాలకు ఎన్నో అంశాలను తెలియజేస్తుందని చెప్పారు. జీవకళ ఉన్న శిల్పకళాక ృతులకు మరో రూపమే రామప్ప అని కితాబు నిచ్చారు. ఎంతో ఘన చరిత్ర గల రామప్పను సందర్శించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం లక్నవరం సస్పెన్షన్ వంతెన పై విహరిస్తూ ప్రక ృతి అందాలను ఆస్వాదించారు. ఈ కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ డి .ఈ ఆపరేషన్ ములుగు పులుసం నాగేశ్వర్ రావు, ఏడిఈ వేణు గోపాల్ , విజిలెన్స్ ఎస్ఐ పురుషోత్తం, ఏ.ఈ రమేష్, కిషోర్ ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు .



## సీఎం సహాయనిది చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య.



**నందికొట్కూరు అక్టోబర్ 25 ( నంది పత్రిక )** సీఎం సహాయనిది పేద బడుగు బలహీనవర్గాలకు చెందిన ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సల కోసం ఒక వరం లా తోడ్పాటును అందిస్తుందని ఎమ్మెల్యే గిత్త జయ సూర్య అన్నారు. శనివారం నందికొట్కూరు పట్టణంలో ప్రభుత్వం నుంచి 9 మంది వారిలో కుమ్మరి రమణమ్మ 45000, పఠాన్ హుషాన్ బి 1,10000, షేక్ హబీబ్ బాషా 96,366, కుమ్మరి తిక్కన్న 30,556, వడగండ్ల వినిత 24000, చిలుకూరి సునీత 81000, బోల్లెద్దుల నీరజ 63006, షేక్ కరీముల్లాబేగ్ 89761, కురువ వరాలమ్మ 1,72147 లకు మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే గిత్త జయసూర్య వారి స్వగ ృహానికి స్వయాన వెళ్లి లబ్ధిదారులకు అందజేశారు. ఏబీయం పాలెం బోల్లెద్దుల నీరజ కు సీఎం సహాయ నిధి కింద మంజూరైన 63006 చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. లో ఈ సందరరేగా ఆయన లబ్ధిదారులతో ఆరోగ్యాన్ని మరింతగా మెరూపరుచుకోవాలని అదే తమ కూటమి ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్స్ చిన్న రాజు, జాకీర్ హుస్సేన్, భాస్కర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ ముర్తుజవాలి, టిడిపి నాయకులు నిమ్మకాయల మోహన్, వేణు, నిమ్మకాయల రాజు, శాంతరాజు, కళాఖర్, బోల్లెద్దుల రాజన్న, ప్రవీణ్ రగడ, మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమ హాస్టల్ వార్డెన్ లతో ఎమ్మెల్యే గిత్త జయ సూర్య సమీక్ష.



**నందికొట్కూరు అక్టోబర్ 25( నంది పత్రిక)** ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల నమోదు సంఖ్యను మరింతగా పెంచాలని, సంక్షేమ హాస్టల్లో అమ్ముతున్న పోషకాహారం మరియు వసతుల పైన అవగాహన కల్పించాలని, విద్యార్థుల ఆరోగ్య సంక్షేమాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత సంక్షేమ హాస్టల్ వార్డెన్స్ దేనని అది విస్మరించిన వారిపై తగిన చర్యలు ఉంటాయని ఎమ్మెల్యే గిత్త జయసూర్య హెచ్చరించారు. శనివారం పట్టణంలో ఎమ్మెల్యే గిత్త జయసూర్య నియోజవర్గ పరిధిలోని ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో వార్డెన్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హాస్టల్లో ఉన్నటువంటి సమస్యలు, విద్యార్థులకు అందుతున్న మౌలిక వసతులు మరియు పోషకాహారం వంటి వాటిపై ఆరా తీశారు. ఏదైనా హాస్టల్లో విద్యార్థులకు అవసరమైన వసతులపై సమస్యలు ఉన్నట్లయితే తమ ద ృష్టికి తీసుకురావాలని, హాస్టల్ వార్డెన్ ల పనితీరుపై త్వరలోనే సంక్షేమ హాస్టల్ ను సందర్శించి తనిఖీ చేస్తానని ఏవైనా లోటుపాట్లు కనపడితే వారికి చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంక్షేమ హాస్టల్ వార్డెన్స్ పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీలలో ప్రథమ స్థానం సాధించిన ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు.



**శిరివెళ్ల :(నంది పత్రిక)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు సిరివెళ్ల ఏపీ మోడల్ స్కూల్ లో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానం సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారి నాగార్జున రెడ్డి తెలిపారు. నవంబర్ 26వ తేదీ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్నటువంటి మండల స్థాయి వ్యాసరచన వక ృత్వ మరియు క్విజ్ పోటీలను స్థానిక ఆదర్శ పాఠశాలలో నిర్వహించినట్లు ఎంఈఓ పేర్కొన్నారు. మండల పరిధిలోని 9 ఉన్నత పాఠశాలల నుండి 27 మంది విద్యార్థులు పాల్గొనగా. సిరివెళ్ల ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థి ఎన్ సత్య ప్రకాష్ మొదటి స్థానం సాధించినట్లు తెలియజేశారు. ద్వితీయ స్థానంలో ఎస్ సోనియా (కేజీబీవీ. శిరివెళ్ల)మరియు త ృతీయ స్థానం సీ సేతు మహికుమాఈ శిరివెళ్ల) కైవసం చేసుకున్నారు. వారు తాలూకా స్థాయిలో జరిగే పోటీలకు ఎంపికయ్యారని అన్నారు ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ ఇష్రత్,ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు మరియు సిఆర్ఎంటిలు పాల్గొన్నారు..

## బస్సు ప్రమాదం పట్ల బనగానపల్లి ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతి.

### మృతులకు కొవ్వొత్తులతో నివాళులు

**బనగానపల్లె అక్టోబరు 25 నందిపత్రిక** కర్నూలు జిల్లా,చిన్నటేకూరు వద్ద శుక్రవారం జరిగిన బస్సు ప్రమాదం పట్ల బనగానపల్లె ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతి ప్రకటించింది. ఈ ప్రమాదంలో మ ృతి చెందిన కుటుంబాలకు తమ ప్రగాఢ సంతాపం తెలిపారు. శనివారం బనగానపల్లె పట్టణంలోని ఆస్థానం నుంచి పాత పెట్రోల్ బంక్ వరకు కొవ్వొత్తుల తో ర్యాలీ నిర్వహించి నివాళులర్పించారు. ఈ సందరరేగా ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ ప్రతినిధి షాషావలి,సాయిరాం మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో ఇలాంటి ఘటన జరగడం బాధాకరం అని ఆవేదన చెందారు. జాతీయ రహదారులపై అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ఇలాంటి ఘటనలకు కారణం అవుతుం దని అన్నారు. మరో వైపు నిబంధనలు పాటించని ప్రైవేట్ ట్రావెల్స్ పై ప్రభుత్వా లు సైతం చూసిచూడనట్లు వ్యవహరించడం కూడా సరికాదని పేర్కొన్నారు. మానవతా ద ృక్పధంతో స్పందించాలని కోరారు. ఇలాంటి ప్రమాదాలపై పూర్తి విచారణ జరిపించాలని,బస్సు యాజమాన్యంపై కఠినచర్యలు తీసుకోవాలని,అదేవిధంగా ప్రమాదంలో మ ృతుల కుటుంబాలకు ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు అండగా నిలవాలని,రూ.20లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని,క్షతగాత్రులకు ఐదు లక్షలు ఇవ్వాలని,మ ృతుల కుటుంబాల్లో ఒక ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ సభ్యులు రామక ృష?,నస్రుద్దీన్,జావీద్, దుర్గ,ల్యాబ్ రహిమాన్, మస్తాన్,మధు,నసీబ్,ఇరానీ,అనిల్ మాస్టార్ బ్యాచ్ తదితరులు పాల్గొన్నారు..



# 'మొంథా' తుఫాన్ వస్తోంది... అప్రమత్తంగా ఉండండి

**ఎక్కడా ఎటువంటి ప్రాణ, ఆస్తినష్టం జరగకూడదు**

**ముందస్తు జాగ్రత్త చర్యలతో తక్షణం సన్నద్ధమవ్వండి**

**అత్యవసర సేవలకు ఆటంకం లేకుండా అధికార యంత్రాంగం పనిచేయాలి**

**జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం**

**వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్‌తో సీఎం చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్**



అమరావతి,చీఫ్ బ్యూరో అక్టోబర్ 25 నంది పత్రిక రాష్ట్రానికి 'మొంథా' తుఫాను పొంచివున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులతో శనివారం టెలికానారేన్స్ నిర్వహించారు. 'మొంథా' తుపాన్ రాష్ట్రంపై ఈనెల 26, 27, 28, 29 తేదీల్లో తీవ్ర ప్రభావం చూపించనుందని వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ జారీ చేయడంతో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సీఎం సూచించారు. ప్రధానంగా ఈ నెల 28న సాయంత్రం కాకినాడ సమీపంలో 'మొంథా' తీవ్ర తుపానుగా మారి తీరం దాటుతుందని, ఆ సమయంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. శ్రీకాకుళం జిల్లా నుంచి తిరుపతి వరకూ దీని ప్రభావం ఉంటుందని... 80 నుంచి 100 మి.మీ. మేర భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, వరదల నుంచి ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లకుండా ఇప్పటి నుంచే సన్నాహక చర్యలు సమగ్రంగా చేపట్టాలని ఆదేశించారు. ప్రతీ జిల్లా కలెక్టర్ తుఫాన్ రక్షణ చర్యలకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకుని... తగిన వనరులతో సన్నద్ధంగా ఉండాలని చెప్పారు. తీరప్రాంత ప్రజలకు తుఫానుపై అవగాహన కల్పించి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. అవసరమైతే విద్యా సంస్థలకు సెలవు ప్రకటించాలని చెప్పారు. అన్ని ప్రధాన, మధ్య తరహా రిజర్వాయర్లలో నీటిమట్టాలను పర్యవేక్షించి నీటి విడుదల శాస్త్రీయంగా జరపాలన్నారు. రియల్ టైమ్‌లో వచ్చే సమాచారాన్ని తక్షణం ప్రభుత్వ యంత్రాంగంలోని కింది స్థాయి వరకు తీసుకువెళ్లాలని చెప్పారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను ముందుగానే సిద్ధం చేయాలని ఆదేశించారు. కాకినాడలో హాస్పిటల్ ఆన్ వీల్స్ సేవలను ప్రారంభించాలని సూచించారు. ఆర్ అండ్ బీ, విద్యుత్, నీటిపారుదల, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖలు అన్నీ అప్రమత్తంగా ఉండాలన్నారు. తాగునీరు, విద్యుత్ సరఫరా, మొబైల్ టవర్స్, సివిల్ సప్లైస్ వంటి అత్యవసర సేవలు నిరంతరం కొనసాగేలా చూడాలని నిర్దేశించారు. తుఫాన్ ప్రభావిత జిల్లాలకు ఇన్‌ఛార్జి అధికారులను నియమించి, తుఫాను నష్ట నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## ప్రవేటీకరణకు వ్యతిరేఖంగ ప్రజల నుండి స్పందన
## పేరుసోములలో రచ్చబండ





బనగానపల్లె అక్టోబరు 25 నందిపత్రిక మెడికల్ కాలేజిల ప్రవేటీకరణకు వ్యతిరేఖంగ వైయస్సార్ పార్టీ చేయదుతున్న ప్రజా ఉద్యమానికి ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తున్నది శనివారం సంజామల మండలం పేరుసోముల గ్రామంలో రచ్చబండ,కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం లో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ,బనగానపల్లె నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు భూమా కిషోర్ కుమార్ రెడ్డిలు పేరుసోముల గ్రామానికి చేరుకోగానే గ్రామస్తులు ప్రజలనుండి అనూహ్య స్పందన లభించింది. ఈ సందర్భంగా వారు మెడికల్ కాలేజలు ప్రవేటీకరిస్తే పేద విద్యార్థులు ఎలా నష్టపోతార నే విషయాలను ప్రజలకు వివరించారు.కార్యక్రమం లో వైయస్సార్ పార్టీ రాష్ట్ర బిసి విభాగం ప్రధాన కార్యదర్శి చిన్నబాబు, సొసైటీ మాజీ చైర్మన్ రణవైద్యం రహమాతుల్లా,సూర్యనారాయణ రెడ్డి,సోమసుందర్ రెడ్డి, పోచా వెంకట్రామిరెడ్డి,ఈశ్వర్ రెడ్డి, వైఎస్సార్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమం లో ప్రజల నుండి సంతకాలు సేకరించారు.

## విద్యార్థుల సమయ వేళలకు బస్సు రాకపోవడంతో గ్రామస్తులు ఆందోళన.

**పగిడ్యాల మరియు లక్ష్మాపురం విద్యార్థుల మధ్య గొడవ సృష్టించిన కండక్టర్ పై చర్యలు తీసుకోవాలి.**

**డిపో మేనేజర్ మరియు పగిడాల కండక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్.**




నందికొట్కూరు అక్టోబర్ 25( నంది పత్రిక) లక్ష్మాపురం గ్రామానికి విద్యార్థుల కళాశాల మరియు పాఠశాలల సమయానికి బస్సులు సరైన సమయానికి రాకపోవడంతో గ్రామస్తులు శనివారం లక్ష్మాపురం అంచే సమీపంలో ఆందోళన దిగారు. ఈ సందర్భంగా లక్ష్మాపురం గ్రామస్తులు సురేష్ రెడ్డి, షమీన్, మా భాష, జంగాల శేఖర్, పగడం రాఘవయ్య లు మాట్లాడుతూ లక్ష్మాపురం గ్రామం నుండి సుమారుగా వందకు మందికి పైన విద్యార్థులు నందికొట్కూరు పట్టణానికి చదువుల నిమిత్తం వెళుతున్నారని పేర్కొన్నారు. అయితే కళాశాల పాఠశాలల సమయానికి ఆర్టీసీ యాజమాన్యం బస్సులను సమయానికి నడపకపోవడంతో విద్యార్థులు కళాశాలలకు పాఠశాలలకు సరైన సమయానికి చేరుకోలేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సమయానికి బస్సులు నడపాలని ఆర్టీసీ వారికి ఎన్నోసార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదంటే వారు మండిపడ్డారు. అంతేకాకుండా ఆర్టీసీ డిపో మేనేజర్, పగిడాల బస్సుకు చెందిన కండక్టర్ లక్ష్మాపురం మరియు పగిడాల విద్యార్థుల మధ్య గొడవలు సృష్టిస్తూ చిచ్చు రేపడంపై వారు మండిపడ్డారు. గత రెండు రోజుల క్రితం లక్ష్మాపురం గ్రామానికి సాయంత్రం వేళ బస్సు సమయానికి లేకపోవడంతో పగిడాల బస్సు లక్ష్మాపురం విద్యార్థులు ఎక్కడతో పగిడాల విద్యార్థులకు మద్దతుగా నిలుస్తూ కండక్టర్ లక్ష్మాపురం విద్యార్థులపై చేసేసుకొని గొడవ ఏంటని వారు ప్రశ్నించారు. రెండు గ్రామాలకు చెందిన విద్యార్థుల మధ్య గొడవ కారణమైన కండక్టర్, మరియు డిపో మేనేజర్ పై ఉన్నతాధికారుల చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇకనైనా ఆర్టీసీ యాజమాన్యం లక్ష్మాపురం గ్రామానికి విద్యార్థుల చదువులను దృష్టిలో ఉంచుకొని సమయానికి బస్సుల నడపాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మాపురం గ్రామ ప్రజలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రూ.8 లక్షల విలువైన నగలతో కూడిన బ్యాగ్ ను ఆటోలో పోగొట్టుకున్న వృద్ధ దంపతులు

**తక్షణమే స్పందించి రంగంలోకి దిగిన కడప డి.ఎస్.పి ఎ.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో చిన్నచౌకు సి.ఐ జి.ఓబులేసు సిబ్బంది**

**సి.సి కెమెరాల సాయంతో కేవలం గంటలోపే ఆటోను గుర్తించి మొత్తం బంగారు, వెండి నగలు అప్పగించిన చిన్నచౌకు పోలీసులు**

**కృతజ్ఞతలు తెలిపిన బాధితులు**



కడప చీఫ్ బ్యూరో అక్టోబర్ 25: నంది పత్రిక ఆటోలో వెళుతూ రూ.8 లక్షల విలువైన బంగారు, వెండి నగలున్న బ్యాగ్ ను అందులోనే మరచిపోయి పోగుట్టుకున్న వృద్ధ దంపతులకు వెతికి కేవలం గంటలోనే అప్పగించి శభాష్..పోలీస్! అంటూ ప్రజల చేత అభినందనలు అందుకున్నారు చిన్నచౌకు పోలీసులు... వివరాల్లోకెళితే... శనివారం 25.10.2025 వ తేదీన మధ్యాహ్నం 1 గంట సమయంలో కడప నగరం, శ్రీనగర్ కాలనీలో నివాసం ఉన్న దాసరి సంటెన్న(65), దాసరి గంగులమ్మ(60 ) దంపతులు వారి మనుమడితో కలిసి నంద్యాల నందు ఉన్న తమ కుమారుడు డాక్టర్ రమేష్ ఇంటికి వెళ్లడానికి ఇంటి వద్ద నుంచి ఆటోలో ఆర్టీసీ బస్టాండుకు బయలుదేరారు. ఆర్టీసీ బస్టాండ్ లోకి వచ్చేసరికి అప్పటికే స్టాండ్ లో నంద్యాల వైపు వెళ్లే బస్సు సిద్ధంగా ఉండడంతో ఆ గాబరాలో బంగారాన్ని ఉంచిన తమ బ్యాగును ఆటో వెనుక భాగంలో వదిలి గబగబా ఆటో దిగి బస్సు ఎక్కి కొంతసేపటికి తమ బ్యాగును ఆటోలో మరిచిపోయిన విషయం గుర్తించిన వృద్ధ దంపతులు వెంటనే ఆర్టీసీ బస్టాండ్ అవుట్ పోస్టులో విధులలో ఉన్న కానిస్టేబుల్ రవిప్రకాష్ రెడ్డిని ఆశ్రయించారు. కానిస్టేబుల్ రవిప్రకాష్ రెడ్డి వెంటనే ఈ విషయాన్ని ఉన్నతాధికారులు అయిన చిన్నచౌక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జి ఓబులేసు తెలియజేయగా సిబ్బందిని అప్రమత్తం చేశారు. అధికారుల సూచనల మేరకు వెంటనే రంగంలోకి దిగిన కానిస్టేబుల్ రవిప్రకాష్ రెడ్డి మరియు బ్లూకోల్డ్ సిబ్బంది తక్షణం స్పందించి చాకచక్యంగా ఆర్టీసీ బస్టాండ్ మరియు పరిసర ప్రాంతాలలో ఉన్న సీసీ ఫుటేజ్ లను పరిశీలించి, సీసీ ఫుటేజ్ ద్వారా వచ్చిన ఆనవాళ్లను బట్టి ఆటోను పాతబైపాస్ రోడ్డులో గుర్తించి, అప్పటికి ఆటో వెనుక భాగంలో బంగారంతో ఉన్న బ్యాగును గుర్తించి, మొత్తం 8 తులాలు బంగారు ఆభరణాలను మరియు 15 తులాల వెండి ఆభరణాలను పోలీస్ స్టేషన్ కు తీసుకుని రాగా వాటిని చిన్నచౌక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జి. ఓబులేసు దాసరి సంటెన్న, దాసరి గంగులమ్మ దంపతులకు అప్పగించి, బ్యాగును జాగ్రత్తగా భద్రపరిచిన సదరు ఆటోడ్రైవరు అయిన కడప సిటీ, పక్కీరుపల్లెకు చెందిన కామిని ఓబన్నను ప్రశంసించి, తక్షణమే స్పందించిన పోలీసు సిబ్బంది కానిస్టేబుల్ రవిప్రకాష్ రెడ్డిని మరియు బ్లూకోల్ట్ సిబ్బంది కానిస్టేబుల్ ప్రసాద్ రెడ్డి, హోమ్ గార్డ్ గురివిరెడ్డిని చిన్నచౌక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జి. ఓబులేసు ప్రశంసించి అభినందించారు. వెంటనే స్పందించి ఆటోను గుర్తించి, సుమారు 80,000వేల - రూపాయలు విలువ చేయు బంగారు మరియు వెండి వస్తువులను బాధితులకు అప్పగించిన చిన్నచౌక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జి. ఓబులేసుని, ఆర్టీసీ బస్టాండ్ ఔట్ పోస్ట్ నందు డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ రవిప్రకాష్ రెడ్డిని మరియు బ్లూకోల్ట్ సిబ్బంది కానిస్టేబుల్ ప్రసాద్ రెడ్డి, హోమ్ గార్డ్ గురివిరెడ్డిని కడప య స్ డిపిఓ గోపి ఏ వెంకటేశ్వర్లు మరియు కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ప్రశంసించారు.

## కస్తూరిబా ఆశ్రమ పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే





కేసముద్రం, అక్టోబర్ 25(నంది పత్రిక):కేసముద్రం మండలం మహమూద్ పట్నం శివారులోని కస్తూరిబా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలను శనివారం మహబూబాబాద్ ఎమ్మెల్యే డా.భూక్య మురళి నాయక్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్య బోధన తీరు, విద్యార్థుల సమస్యలపై ఆరా తీశారు. పలువురు విద్యార్థునీలు భోజనం సరిగా పెట్టడం లేదని, ప్రభుత్వం ఇచ్చిన మెను ప్రకారం భోజనం పెట్టడం లేదని ఎమ్మెల్యే మురళి దృష్టికి తీసుకువచ్చారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే డా. మురళి నాయక్ పాఠశాల నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ఉపాధ్యాయులు, సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాలుగా విద్యా వ్యవస్థ కుంటుపడిందని, రేవంత్ సర్కార్ ఏర్పడ్డాక విద్యతోనే సమాజం అభివృద్ధి జరుగుతుందనే ధృఢ సంకల్పంతో గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి రేవంత్ సర్కార్ పెద్దపీట వేస్తుందన్నారు. గురుకులాలు, ఆశ్రమ పాఠశాలల్లో డైట్ మెనూ ఛార్జీలు పెంపు చేసి, ఉపాధ్యాయుల నియామకం చేపట్టడం జరిగిందన్నారు. మూతపడ్డ పాఠశాలలను తెరిపించడం వంటి ఎన్నో విద్యాభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నా, కొంతమంది ఉపాధ్యాయుల పనితీరు పట్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్నారన్నారు. పాఠశాల నిర్వహణ, ఉపాధ్యాయుల పనితీరు సరిగా లేని ఉపాధ్యాయుల పట్ల చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ని కోరారు.

## ఎరువుల దుకాణ యజమానులకు రూ. 1,03,000 జరిమానా

**- జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ ఉత్తర్వులు**

ఎన్టీఆర్ జిల్లా చీఫ్ బ్యూరో అక్టోబర్ 25 నంది పత్రిక ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ శనివారం పౌర సరఫరాల శాఖకు సంబంధించిన 6ఏ కేసులపై కోర్టు నిర్వహించారు. కేసులు నమోదైన వ్యక్తులను, కేసులు నమోదు చేసిన అధికారులను విచారించి ఎరువుల నిల్వల విషయంలో అవకతవకలకు పాల్పడిన ఎరువుల దుకాణ యజమానులకు రూ. 1,03,000 జరిమానా విధించారు. అదేవిధంగా 35.60 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని ప్రభుత్వం పరం చేసేందుకు ఉత్తర్వులు జారీచేశారు. పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేసేందుకు ఉపయోగించిన వాహన యజమానికి రూ. 25,000 జరిమానా విధించారు.

## ఐటిడిఏ కొత్త భవన నిర్మాణం స్థల పరిశీలన.

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



ములుగు జిల్లా బ్యూరో, అక్టోబర్ 25( నంది పత్రిక ) ఐటిడిఏ కొత్త భవన నిర్మాణం శంకుస్థాపన కొరకు అన్ని ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.శనివారం ఏటూరు నాగారం మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పి.ఓ. చిత్ర మిశ్రా తో కలిసి ఐటిడిఏ కొత్త భవన నిర్మాణం కొరకు స్థల పరిశీలన చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొమురం భీమ్ స్పోర్ట్స్ స్టేడియం వద్ద అనువైన స్థలం ను గుర్తించడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం ఉన్న ఐటిడిఏ భవనం శిథిలావస్థ లో ఉన్నందున నూతన భవనం నిర్మాణం కొరకు గాను రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు. అంతకుముందు ఉచిత కంటి పొర చికిత్స శిబిరాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఏటూరు నాగారం లోని ఐటిడిఏ గిరిజన భవనంలో శంకర నేత్రాలయ ఎం ఈ ఎస్ యు హైదరాబాద్, సంజోష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి పొర చికిత్స శిబిరాన్ని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సందర్శించారు. శిబిరం లో చికిత్స చేయించు కోవడానికి దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారి వివరాలు తెలుసుకున్నారు. కంటి పరీక్ష కేంద్రం వద్ద వైద్యులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో కంటి శస్త్ర చికిత్స శిబిరం ఏర్పాటు చేయడం, ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. తన సొంత ఊరి కోసం హీరో సంజోష్ చేస్తున్న సేవ కార్యక్రమాలను కలెక్టర్ సంజోష్ ను అభినందించారు. ప్రతి ఒక్కరు సంజోష్ చేస్తున్న సేవ కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఇప్పటి వరకు కంటి చూపు పొర చికిత్స పరీక్షల కోసం 590 మంది పరీక్షలు చేయించుకున్నారని, వారిలో 110 మంది శస్త్ర చికిత్సకు అర్హులు అయ్యారని సంజోష్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సినీ నటుడు సంజోష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ వీరభద్రం, తహసిల్దార్ జగదీశ్వర్,నిర్వాహకులు సంజోష్, ఉపేంద్ర రాచుపల్లి, తదితరులు పాల్గొన్నారు.



## 22 ఏ భూముల అభ్యంతరాలను వెంటనే పరిష్కరించాలి

**ప్రభుత్వ భూములలో అక్రమ కట్టడాలకు సంబంధిత వీఆర్ఓ లను బాధ్యులు**

**తహశీల్దార్లతో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సమీక్ష**



ఏలూరుచీఫ్ బ్యూరో, అక్టోబర్, 25నంది పత్రిక : జిల్లాలో 22 ఏ భూములపై అందిన అభ్యంతరాలను నిర్దేశించిన సమయంలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని గోదావరి సమావేశపు హాలులో శనివారం సాయంత్రం ప్రభుత్వ భూముల పరిరక్షణ, 22 ఏ భూములపై అందిన అభ్యంతరాల పరిష్కారం, తదితర అంశాలపై రెవిన్యూ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో 22 ఏ భూములపై 201 అభ్యంతరాలు అందాయని, వాటిలో పెండింగ్ లో ఉన్న 125 దరఖాస్తులను నవంబర్ నెలాఖరులోగా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. నిబంధనల మేరకు ఉన్న దరఖాస్తులను పరిష్కరించాలని, నిబంధనల మేరకు లేని దరఖాస్తులను పరిశీలించి అందుకు తగిన కారణాలను తెలియజేస్తూ తిప్పి పంపాలన్నారు. జిల్లాలో ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిన బాధ్యత రెవిన్యూ అధికారులపై ఉందన్నారు. ఎక్కడైనా ప్రభుత్వ భూములలో అక్రమ కట్టడాలు నిర్మిస్తుంటే అడ్డుకోకుండా నిర్లిప్తత ప్రదర్శించే అధికారులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. భూ సమస్యలకు సంబంధించి అందిన దరఖాస్తులను నిర్దేశించిన సమయంలోగా పరిష్కరించాలన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. జె. అభిషేక్ గౌడ, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, ఆర్డీఓ లు అచ్యుత్ అంబరీష్, రమణ, సర్వే శాఖ ఏ డి అన్సారీ, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఏ . భానుప్రతాప్, డిఎంహెచ్ఓ డా. పి .జె. అమృతం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# అధికారులు పారదర్శకంగా విధులు నిర్వహించాలి.

**విధుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు:**

**ఎమ్మెల్యే డా.మురళి నాయక్.**

**కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే.**

కేసముద్రం, అక్టోబర్ 25(నంది పత్రిక): ప్రజా ప్రభుత్వంలో అధికారులు, ఆయా శాఖల సిబ్బంది పారదర్శకంగా విధులు నిర్వహించాలని, విధుల్లో నిర్లక్ష్యం చేస్తే ఎలాంటి వారికైనా కఠిన చర్యలు తప్పవని, మండల అభివద్ధికి అధికారుల సమన్వయం కీలకమని మహబూబాబాద్ ఎమ్మెల్యే డా.మురళి నాయక్ అన్నారు. శనివారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో రైతు వేదికలో ఎంపీడీవో క్రాంతి కుమారి అధ్యక్షతన పలు శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్లు, విద్యుత్, వ్యవసాయ, పంచాయతీరాజ్, రెవిన్యూ, అటవీ, నీటి పారుదల, రోడ్డు భవనాలు, వైద్యశాఖ, మిషన్ భగీరథ వంటి పలు శాఖలపై సమీక్షించి, పనుల పురోగతిపై అడిగి తెలుసుకున్నారు. మండలంలో పలు గ్రామాలకు చెందిన కళ్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే డా.మురళి నాయక్ అందజేశారు. రైతు వేదిక కార్యాలయంలో సమీక్ష సమావేశం అనంతరం 15 మంది లబ్దిదారులకు రూ.15 లక్షలు, 1,740/- రూపాయల చెక్కులను కళ్యాణ లక్ష్మి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తున్న వారికి చర్యలు తప్పవనే ధోరణి వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని, కొందరు వివిధ శాఖల్లో పని చేసే అధికారులు, సిబ్బంది ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్నారని మండిపడ్డారు. గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల వద్ద కార్యదర్శులు డబ్బులు వసూలు చేస్తున్నారని, అట్లాంటి కార్యదర్శులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఇటీవల ప్రజా ప్రభుత్వం గ్రామాలలో సంక్షేమం కోసం గ్రామ రెవెన్యూ వ్యవస్థను ప్రతిష్ట చేసేందుకు జిపిఓలను నియమించిన విషయాన్ని, కార్యదర్శిలు, జిపిఓలు కలిసి గ్రామాలలో ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కరించాలని, పారదర్శకంగా విధులు నిర్వహించి ప్రభుత్వానికి పేరు తీసుకురావాలని కోరారు. ప్రతి నెలకు ఒకసారి తప్పనిసరిగా అధికారులతో రివ్యూ నిర్వహిస్తానని, పురోగతిపై ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని కోరారు. సమీక్ష సమావేశంలో పలు శాఖలకు సంబంధించిన పూర్తి నివేదికలను సమగ్రంగా అందజేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.




మండలం లోని వివిధ గ్రామాలలో గ్రామ పరిపాలన అధికారులుగా బాధ్యతలు చేపట్టిన వారు మండల కేంద్రానికి సమీక్ష సమావేశంనికి విచ్చేసిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డా.మురళి నాయక్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, ఎమ్మార్వో వివేక్, ఎంపీడీవో క్రాంతి కుమారి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్టీవో నెంబర్ రావుల మురళీ, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, మాజీ జడ్పీటిసి బండారి వెంకన్న, మాజీ పీసీసీ సభ్యులు దస్రు నాయక్, జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నాగుల చవితి సందర్భంగా శివాలయాలు దర్శించుకున్న భక్తులు

**నాగుల చవితి సందర్భంగా పుట్టకలుగుల్లో పాలు పోసి, పూజలు చేసిన మహిళలు. కిటకిటలాడిన దేవాలయాలు.**



ములుగు జిల్లా బ్యూరో, అక్టోబర్ 25 ( నంది పత్రిక ) నాగుల చవితి పర్వదినం సందర్భంగా, ములుగు జిల్లా వెంకటాపురం, వాజేడు మండలాల్లో ఆయా గ్రామాల సమీపంలోని, పుట్ట కలుగుల్లో నాగులమ్మకు ఇష్టపూర్వకమైన ప్రసాదాలనబవు పాలతో పుట్ట కలుగులలో జార విడిచి భక్తితో పూజలు నిర్వహించారు. పుట్ట లపై ముత్యాలముగ్గులు, పసుపు కుంకాలు తో,పుష్పాలతో అందంగా అలంకరించి, నాగ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని, గ్రామాల్లోని దేవాలయాలు, శనివారం వేకువజామునుండే తండోపతండాలుగా భక్తులు తరలివచ్చి పూజలు నిర్వహించారు. వెంకటాపురం మండల కేంద్రంలోని సిల్క్ ఆఫీస్ దగ్గర, సమీపంలోని నాగులమ్మ పుట్ట వద్ద మరియు, వెంకటాపురం శివాలయం వద్ద పుట్టల వద్ద, మరియు గ్రామాల్లో ఉండే పుట్టల వద్ద పెద్ద సంఖ్యలో భక్తులు భక్తులు వేకువజామునుండే, పుట్టకలుగుల్లో, ప్రసాదాలు, కోడిగుడ్లు, ఆవుపాలతో జార విడిచి, నాగుల చవితి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆవుపాలకు కొరత ఏర్పడింది. దూర ప్రాంతాల నుండి స్వఛ్ఛమైన ఆవుపాలను వెంకటాపురంలో భక్తులకు, పలువురు వ్యాపారులు పలువురు వ్యాపారులు విక్రయించారు. కార్తీక మాసం లో నాగులమ్మ తల్లికి, నాగదేవతకు పూజలు చేస్తే పుణ్యం ఫలం దక్కుతుందని పలువురు భక్తులు తెలిపారు.

# ఈనెల 27న మద్యం షాపుల కేటాయింపు లాటరీ ప్రక్రియ ప్రారంభం



ములుగు జిల్లా బ్యూరో, అక్టోబర్ 25, ( నంది పత్రిక) 2025 – 27 సంవత్సరాలకు గాను ఏ 4 మద్యం షాపుల దరఖాస్తు ప్రక్రియ తేదీ 23.10.2025 రోజున ముగిసింది.భూపాల్ పల్లి ఎక్సైజ్ యూనిట్ లోని మొత్తం (59) మద్యం షాపులకు గాను (1863) దరఖాస్తులు రావడం జరిగింది. దరఖాస్తు ఫీజు రూపంలో 55 కోట్ల 89 లక్షల రూపాయల ఆదాయం ఆర్జించడం జరిగింది . భూపాల్ పల్లి ఎక్సైజ్ యూనిట్లో అత్యధికంగా మల్లంపల్లి గ్రామం మరియు మండలం మద్యం షాపుకు (77) దరఖాస్తులు రావడం జరిగింది. ఈనెల 27 సోమవారం రోజున మద్యం షాపుల కేటాయింపుకు సంబంధించిన లాటరీ ప్రక్రియను భూపాల్ పల్లి పట్టణంలోని మంజూరు నగర్ లోని ఇల్లెందు క్లబ్ హౌస్ ఫంక్షన్ హాల్ నందు జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ రాహుల్ శర్మ సమక్షంలో ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమానికి భూపాల్ పల్లి ఎక్సైజ్ యూనిట్ లో మద్యం షాపులకు దరఖాస్తు చేసిన దరఖాస్తుదారులు లేదా ఆథరైజ్ రెప్రెసెంటేటివ్ తేదీ 27.10.2025 సోమవారం రోజున ఉదయం 9 గంటలకల్లా ఇల్లందు క్లబ్ హౌస్ ఫంక్షన్ హాల్ నందు వారికి కేటాయించిన సీట్లలో హాజరు కావాల్సిందిగా ఈ సందర్భంగా కోరుచున్నాము. దరఖాస్తుదారులు లేదా ఆథరైజ్ రెప్రెసెంటేటివ్ ఈ కార్యక్రమానికి హాజరు కావడానికి వారు దరఖాస్తు చేసిన సమయంలో వారికి ఇచ్చినటువంటి రిసిప్ట్ కమ్ ఎంట్రీ పాస్ ల ఒరిజినల్ ను తీసుకొని హాజరు కావాల్సి ఉంటుందని జిల్లా ప్రొహిబిషన్ %ం% ఎక్సైజ్ అధికారి తెలిపారు

# ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షుడితో గాదె స్వరూప్ రెడ్డి సమావేశం

**గాదె స్వరూప్ రెడ్డి శాలువాతో సత్కరించిన ఎన్ హెచ్ ఆర్ సి. రాష్ట్ర అధ్యక్షులు**



హనుమకొండ టౌన్ ప్రతినిధి: అక్టోబర్ 25( నంది పత్రిక ) ప్రముఖ సామాజిక ఉద్యమకారులు, ప్రశ్నించే గొంతుక, జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్యను విద్యాసంస్థల ప్రైవేటు బస్సుల ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గాదె స్వరూప్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా స్వరూప్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బలమైన వేదికను నిర్మించి పెన్ను, పేపర్ ఆయుధం ద్వారా ప్రజల్లో చైతన్యం నింపుతున్న ప్రజా చైతన్య ఉద్యమకారులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్యను ఈ సందర్భంగా అభినందించారు. ఎందరో మేధావులు, విద్యావంతులను భాగస్వాములుగా చేస్తూ భారత రాజ్యాంగ చట్టాలను అనుసరించి వ్యక్తులను శక్తులుగా తయారుచేసే విధానం ఎంతో గొప్పదని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఎన్ హెచ్ ఆర్ సి. లో పనిచేయడానికి సంసిద్ధతను వ్యక్తం చేయగా రాష్ట్ర అధ్యక్షులు వారిని సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య మాట్లాడుతూ పెద్దలు స్వరూప్ రెడ్డి అనుభవాన్ని, సేవలను సంస్థకు ఉపయోగించుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అధ్యక్షులు బండి సదానందం, వరంగల్ జిల్లా అధ్యక్షులు మెరుగు రాంబాబు గ్రేటర్ వరంగల్ అధ్యక్షులు కోమండ్ల శ్రీనివాస్, హనుమకొండ జిల్లా ప్రచార కార్యదర్శి డాక్టర్ సిహెచ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఈనెల 27 2829 తేదీలలో అన్ని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలకు సెలవు దినాలు లి డాక్టర్ జి లక్ష్మీ శ



విజయవాడ చీఫ్ బ్యూరో , అక్టోబర్ 25, నంది పత్రిక ఈ నెల 27, 28, 29 తేదీలలో జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు సెలవు దినాలుగా ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మొంథా తుపాను కారణంగా ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా నివారించే ఉద్దేశంతో జిల్లాలోని అన్ని రకాల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, కళాశాలలు ఇతర విద్యాసంస్థలు అన్నింటికి 3 రోజులపాటు సెలవు దినాలుగా ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని సాంఘిక సంక్షేమ, ఎస్సీ, బీసీ, మైనారిటీ సంక్షేమ వసతి గృహాలలోని విద్యార్థులందరూ ఈనెల 26వ తేదీ ఆదివారం సాయంత్రంలోగా వారి వారి ఇండ్లకు వెళ్లే విధంగా పర్యవేక్షించాలన్నారు. ఈ విషయమై క్షేత్రస్థాయిలో సజావుగా అమలయ్యే విధంగా జిల్లా విద్యాధికారి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

# జాతీయ సమైక్యతకు స్ఫూర్తి సర్దార్ వల్లభాయ్






విజయవాడ చీఫ్ బ్యూరో అక్టోబర్ 25 నంది పత్రిక జాతీయ సమైక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని సర్దార్ ఏ 150 లో భాగంగా దేశవ్యాప్తంగా అతిపెద్ద ప్రచార యాత్ర డిజిటల్ దశను ప్రారంభించటం గర్వంగా ఉందని కేంద్ర క్రీడలు, యువజన సంక్షేమం, భారత్, జిల్లా యువజన అధికారి సుంకర రాము తెలిపారు. నగరంలోని స్థానిక మై భారత్ ఆఫీస్ లక్ష్మీ పతి నగర్ ఆటోనగర్ నందు సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని దేశవ్యాప్తంగా నిర్వహించే ప్రత్యేక ప్రచార కార్యక్రమాల్లో భాగంగా శనివారం జిల్లాలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మై భారత్ భారత్, జిల్లా యువజన అధికారి సుంకర రాము మాట్లాడుతూ భారత చరిత్రలో ఇంతకుముందెన్నడూ లేనివిధంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి రోజైన 31 అక్టోబర్ నుంచి నవంబర్ 25 వరకు అతి పెద్ద ప్రచారయాత్ర నిర్వహించడం జరుగుతుందన్నారు. యువతలో ఐక్యత, దేశభక్తి భావాన్ని పెంపొందించే విధంగా అక్టోబర్ నెలలో దేశవ్యాప్తంగా అన్నిరాష్ట్రాలు, జిల్లాలలో సర్దార్ ఏ150 యూనిటీ మార్చ్ ను నిర్వహించడం జరుగుతుందన్నారు ఎన్టీఆర్ జిల్లాలో మొత్తం రెండు పాదయాత్రలు త్వరలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బి చిన్ని మాట్లాడుతూ ప్రచార కార్యక్రమాల్లో భాగంగా యోగా, ఆరోగ్య శిబిరాలు, అవగాహన కార్యక్రమాలు, మత్తు రహిత భారత ప్రతిజ్ఞలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ప్రచారయాత్రలో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రదర్శన నిర్వహిస్తామని, స్వచ్ఛ డ్రైవ్ లు, మై భారత్ వాలంటీర్లు, ఎన్ఎస్ఎస్ క్యాడెట్స్ , ఎన్ఎస్ఎస్ యువత చురుకుగా పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి డిస్టిక్ జనరల్ సెక్రెటరీ కె గణేష్ బిజెపి సీనియర్ లీడర్ పైలా సురేష్ తదితరులు పాల్గొన్నారు

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం.

**వ్యవసాయంలో రైతును మించిన అనుభవజ్ఞుడు ఎవరు లేరు: ఎమ్మెల్యే.**

**కొనుగోలు కేంద్రాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి.**



కేసముద్రం, అక్టోబర్ 25(నంది పత్రిక): కేసముద్రం పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో ఏర్పాటు చేసిన మార్కెఫెడ్ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే డా.భూక్య మురళి నాయక్ శనివారం ప్రారంభించారు. వ్యాపారస్తులు రైతులను మోసం చేయొద్దని, మార్కెట్ లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు మార్కెట్ కు ధాన్యం తీసుకొచ్చేటప్పుడు శుభ్రం చేసి తీసుకుని వచ్చి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరను పొందాలన్నారు. రైతులు ఎండనక వాననక ఎంతో కష్టపడి పంటలను పండిస్తే ప్రభుత్వం కల్పిస్తున్న కనీస మద్దతు ధరతో అమ్ముకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే డా మురళి నాయక్ తెలిపారు. రైతులు దళారీల చేతుల్లో మోసపోకుండా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభించిందన్నారు.14 శాతం తేమతో రూ.2400 మొక్కజొన్నలకు ప్రభుత్వ మద్దతు ధర ప్రకటించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని, ఎప్పుడు రైతుల మేలు కోరుతుందన్నారు. మొక్కజొన్నలు, పత్తి, వరి, మిర్చి, రైతులు ఏ పంట పెట్టిన ఆ పంటకు ప్రభుత్వం మద్దతు ఇచ్చి రైతులను పంట నష్టపోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుతుంది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్రంలో 22 నెలల కాలంలో చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. బిఆర్ఎస్ నాయకులు ఎన్ని తప్పుడు ఆరోపణలు చేసిన ఈ తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలతో ముందుకు పోతుందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు 24 గంటలు రైతులకు కరెంటు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. ఇప్పటికే 200 యూనిట్ల కరెంటు మాఫీ, రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు, రేషన్ కార్డులు,10 లక్షల ఆరోగ్యశ్రీ, మహిళలకు జీరో వడ్డీకి రుణాలు, సన్న వడ్లకు బోనస్ ఎన్నో పథకాలతో ముందుకు పోతుంది అన్నారు. గత ప్రభుత్వం, ప్రస్తుత వర్షాకాలం పంటలకు ప్రభుత్వం సన్న వడ్లకు బోనస్ ఇవ్వబోతుంది అన్నారు. వ్యవసాయం చేయడంలో రైతును మించిన అనుభవజ్ఞుడు ఎవరు లేరన్నారు. ఏ భూమిలో ఏ పంట పెడితే పండుతుందో రైతు ఆ మట్టిని బట్టి చెప్పుతాడు అన్నారు. త్వరలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కూడా ప్రారంభించి గింజ కటింగ్ లేకుండా వారి ధాన్యం కొనడం జరుగుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు స్వయాన రైతు అయిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రాతినిత్యం రైతుల కోసమే ఆలోచన చేస్తూ వారి సంక్షేమం కోసం ఎన్నో గొప్ప గొప్ప మార్పులు తీసుకొస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, ఎమ్మార్వో వివేక్, ఎంపీడీవో క్రాంతి, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, మాజీ జడ్పిటిసి బండారి వెంకన్న, మాజీ పీసీసీ సభ్యులు రావుల మురళీ, ఇనుగుర్తి మండల అధ్యక్షులు సతీష్, జిల్లా యూత్ అధ్యక్షులు సురేష్, డైరెక్టర్లు, మార్కెట్ అధికారులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సేవలు అందించడమే పాలకవర్గ ముఖ్య లక్ష్యం...

**రైతుల సంక్షేమమే ధ్యేయంగా మేము పని చేస్తాం...**

**ప్రతి క్షణం రైతులకు అందుబాటులో ఉంటాం..**

**ఇప్పటికే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అయ్యాయి...**

**ధాన్యం కొనుగోలు విషయంలో మిల్లర్లు అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదు...**

**రైతులను ఇబ్బందులకు గురి చేసే మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటాం...**

**మిల్లర్ల లైసెన్సులను రద్దు చేస్తాం...**

**రైతు సంక్షేమమే మన ధ్యేయం... రైతన్న లేకపోతే మనం లేము...**

**ములుగు మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి**

ములుగు జిల్లా బ్యూరో, అక్టోబర్ 25 ( నంది పత్రిక) శనివారం ములుగు జిల్లా కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి సోనియా అధ్యర్యంలో ఏర్పాటు చేసిన పాలకవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి విచ్చేసి ములుగు మార్కెటును అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పాలకవర్గం ముందుకు సాగుతుందని ఆమె అన్నారు.ఈ సందర్భముగా కళ్యాణి మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాల నుండి మార్కెట్ కమిటీ పాలకవర్గం లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నవి అని, కానీ ఇప్పుడు మార్కెట్ కమిటీ సమస్యలపై దృష్టి సారించి మార్కెట్ అభివృద్ధికి బాటలు వేస్తామని అన్నారు. అలాగే రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ గతంలో రైతులు ఎదుర్కొన్న సమస్యలకు పరిష్కారం చూపుతామని అన్నారు. అలాగే లైసెన్స్ లేని పత్తి కొనుగోలు దారుల అక్రమాలను నివారించి, రైతుల దగ్గర నుండి ప్రభుత్వమే పత్తిని కొనుగోలు చేసే విధంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తాం అని అన్నారు. అలాగే ఈ ఖరీఫ్ సీజన్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అయ్యాయి అని, రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు అని, రైతుల ఖాతాల్లో ధాన్యం కొనుగోలు డబ్బులు సకాలంలో జమ అయ్యేలా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది అని, రైతులను ఇబ్బందులకు గురి చేసే మిల్లులను, మిల్లర్లను ఉపేక్షించేది లేదని, వెంటనే వారి లైసెన్సులు రద్దు చేయిస్తాం అని ఆమె అన్నారు. రైతన్న లేకుంటే మనం లేమని, రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు వైస్ చైర్మన్ సెద సారంగం, డైరెక్టర్లు రసపుత్ సీతారాంనాయక్, కొమరం బాలయ్య, లక్కీ వెంకన్న, ముక్తి రామస్వామి, చెర్ప పగడయ్య, పాలకుర్తి సమ్మయ్య, అర్రం వెంకన్న, ఆలోత్ దేవ్ సింగ్, పెద్ది రాజ్ కుమార్, పోరిక ప్రమీల తదితరులు పాల్గొన్నారు.



# ఆకాంక్షిత బ్లాకుల అభివృద్ధికి జిల్లా యంత్రాంగం చేపట్టిన చర్యలు భేష్

విజయవాడ చీఫ్ బ్యూరో అక్టోబర్ 25 నంది పత్రిక ఆకాంక్షిత బ్లాకుల కార్యక్రమం (అస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రాం) అమలవుతున్న పెనుగంచిప్రోలు, ఇబ్రహీంపట్నం మండలాల అభివృద్ధికి జిల్లా యంత్రాంగం మంచి చర్యలు చేపట్టిందని కేంద్ర ప్రభారీ అధికారి నేలపట్ల అశోక్ బాబు ప్రశంసించారు. స్థానిక కలెక్టరేట్లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో శ%%ఏపీఎన్ ఆర్టీ సొసైటీ ద్వారా ప్రవాసాంధ్ర ప్రవాస %శీ%ద్ర భరోసా బీమా ప్రారంభించిన:సీఎం చంద్రబాబు నాయుడు విజయవాడ చీఫ్ బ్యూరో అక్టోబర్ 25 నంది పత్రిక ప్రవాసాంధ్రుల సంక్షేమం అభివృద్ధి. భద్రతలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపీఎన్ఆర్టీ సొసైటీ ద్వారా ప్రవాసాంధ్ర భరోసా బీమా పథకాన్ని అందిస్తోంది. ఈ పథకాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దుబాయ్ లో ప్రారంభించారు. ఈ పథకం ద్వారా విదేశాల్లో పనిచేస్తున్న ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఉద్యోగులు, విద్యార్థులు లబ్ధి పొందవచ్చు. ఉద్యోగులు, వలస కార్మికులు మరియు విద్యార్థుల కొరకు ఈ పథకం ప్రవేశపెట్టబడింది. బీమా చేయబడిన వ్యక్తి ప్రమాదం వల్ల మరణించినా లేదా శాశ్వత అంగవైకల్యం కలిగినా 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించబడుతుంది. ఈ పథకాన్ని ఆంధ్రప్రదేశ్ నుంచి విదేశాలకు వెళ్లిన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి ఆకాంక్షిస్తున్నారు. ఈ పథకంలో నమోదు చేసుకోవడానికి వెబ్ సైట్ ను సందర్శించగలరు.




# పాఠశాల విద్యార్థులకు టి షర్టులు బహూకరణ.




కేసముద్రం, అక్టోబర్ 25(నంది పత్రిక): ఎంపిపిఎస్ అమీనాపురం పాఠశాలలో శనివారం విద్యార్థులకు టి షర్టులను అందజేశారు. తాళ్లపూసపల్లి గ్రామ మాజీ ఎఎస్ఎం డోలి హేమలత భర్త డోలి వరదరాజు జ్ఞాపకార్థంగా 32 మంది విద్యార్థులకు 25 టి షర్టులను మండల విద్యాధికారి కాలేరు యాదగిరి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పాతి వీరస్వామి, టి లక్ష్మి, రాజు తదితరులు పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GSTIN 37AMRPM5719R1ZX EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id:nandipatrika@gmail.com